
ఫోస్ఫోమిన్



శక్తిని పెంపొందించును.



ఆకలిని అధికము చేయును.

సహనశక్తిని

హెచ్చించును.



శరీరముయొక్క రోగనిరోధక శక్తిని

ఎక్కువ చేయును.



అప్పను — కుటుంబము
అందరికి ఫోస్ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును.

ఫోస్ఫోమిన్...బి కాంప్లెక్స్ విటమినులు మల్టిపల్
గ్లిసరో ఫాస్ఫేట్లుగల అనుపమ్మైన మంచి రుచిగల టానిక్

స్క్విబ్® TH®

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్కార్పొరేటెడ్ వారి
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం: దీని లైసెన్సు
ఉపయోగదారులు కరంచంద్ ప్రేమచంద్ ప్రయివేట్ లిమిటెడ్

SARABHAI CHEMICALS

Shilpi SC 50 A/67 Tel

బ్రూక్ బాండ్ బ్రూ ఇన్‌స్టెంట్

క్షణంలో తయారు! కప్పులకొలది సంతృప్తి!


బ్రూ చెయ్యడం అతి సులభం! వేడినీళ్ళు, రుచికై పాలు, పంచదార కలపండి అంతే. నిజమైన కాఫీ చికరి సువాసనతో మీకు హాయి కొలిపే బ్రూ క్షణంలో తయారవుతుంది!

జ్ఞాపకం ఉంచుకోండి, హడావిడి గాని, గొడవ గాని, వడపోయటంలో సమయనష్టం గాని బ్రూ తో లేదు.

అదీ గాక మీ రుచికి తగినట్లుగా, కప్పుకి కొంత హెచ్చుగా గాని తక్కువగా గాని కలిపి తగురీతిగా చేసుకోవచ్చును.

బ్రూ కొరకు అడగండి—కాఫీ చికరి ఎలా రుచించాలో తెలిసిన బ్రూక్ బాండ్ నిపుణులచే, జాగ్రత్తగా కలుప బడినది.

ఇది క్షణంలో అయేది!
సమయం మిగిలిస్తుంది!
డబ్బు ఆదా చేస్తుంది!



Bensons/3308/|TEL



జి-11 గల సింథాల్
యిప్పుడు
ఎక్కువ సువాసన
సమృద్ధియైన నురుగును యిస్తుంది
CINTHOL
CINTHOL
మీకు లాభసాటిగా ఉండేలా
రెండు సైజులలో లభిస్తోంది
ఈ క్రొత్త, మధ్య రకపు సింథాల్
మీరు కొనగలిగే ధరలో లభిస్తోంది.
ఈ సబ్బులో ఒక ధర తప్ప
తక్కినవన్నీ ఎక్కువే
ఎక్కువ సువాసన—ఆహ్లాద
కరముగా చాల సేపు నిలిచి
ఉంటుంది
ఎక్కువ నురుగు—మృదువుగా,
సమృద్ధిగా ఉంటుంది
ఒక్క సింథాల్ లోనే గల,
పోటీలేని జి-11 మిమ్మల్ని
రోజంతా హాయిగా
ఉంచుతుంది
CINTHOL
INTERPUB/CS/16A TEL

తొలిమాట

పాఠకులు మన్నించాలి. అనివార్యకారణాల వల్ల "ఆదివిష్ణు" గారి సీరియల్ ప్రారంభించలేక పోయాం. వచ్చే సంచికనుంచి ప్రచురిస్తామని మా మనవి.

★

గోమతీ, గోవిందులయెడ పాఠకలోకం ఎంత ఆదరణ చూపిందో, అసంఖ్యాకంగా వస్తూన్న లేఖలే అందుకు సాక్ష్యం. గోవిందు మనల్ని వదలిదూరంగా వెళ్లాడు. మరి, గోమతి యిక లేదు. నమ్మరూ!

★

పరిచయాల్ని పురస్కరించుకొని, ప్రబలంగా మాట్లాడినందుకే ప్రలోభపడితే, ఫలితం ......

— చూ. పేజీ 18

★


"లెస్ చిల్డ్రెన్ మేక్స్ ఫ్యామిలీ మోర్ హాపీ" మీకూ ఆ అనుభవం కావాలంటే — చూ. పేజీ 39

★

వేదనాభరిత హృదయానికి రవంత సానుభూతి కొండంత బలాన్నిస్తుంది. — చూ. పేజీ 76

★

రోగుల్లోనూ, యోగుల్లోనూ దొంగలుంటారని వింటాం. కానీ; దొంగల్లో "యోగి"లాంటివాడు రోగుడు — చూ. పేజీ 87



హెర్క్యులిస్

మీ కొరకే నిర్మించబడింది

హెర్క్యులిస్ [illegible] దేశాలలో ప్రసిద్ధిగా [illegible]. [illegible] ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్. [illegible] వినియోగించి [illegible]

సైకిల్ మీద [illegible] హెర్క్యులిస్ [illegible] సైకిలు.

హెర్క్యులిస్

—సైకిల్ తంటే జీవితకాలపు నేస్తము

[illegible]

సుచిత్ర మాసపత్రిక

మాచవరం

విజయవాడ-4

విడిప్రతి వెల

1 రూపాయి

ఏడాది చందా

12-00 రూపాయలు

సంపుటి 7

జూన్ 1969

సంచిక 6

మేనేజింగ్ ఎడిటర్

వి. వి. రాఘవయ్య

Edited and Published by V. V. Raghavaiah and Printed by himat Jyothi Printers, Machavaram, Vijayawada-4



సామర్ధ్యమను సినీమక సప్తతి కథలు

పార్వతీ పరమేశ్వరులు భూలోకము నందలి వింతలను చూడ విహారము చేయుచుండగా ఒకచిన్నవాడు ఒంటికాలిమీద నిలబడి ఘోరమైన తపస్సుచేయు దృశ్యము ఒక కీకారణ్యములో కనబడగా పార్వతీదేవి "నాథా ఏమి ఈ వింత" అని అడిగెను. శివుడు "[illegible]"లో నడెను.

అప్పుడు ఆ పార్వతీ పరమేశ్వరులు ఆకాశమార్గమునుండి భూమిపై కవతరించి ఆ చిన్నవానిని సమీపించి "నాయనా నీవుఏమికోరి యిట్లు ఘోర తపస్సు చేయుచున్నావు?" అని ప్రేమగా చక్కగా అడిగిరి.

అంతట ఆ చిన్నవాడు —

"మీరేమైనా నాగేశ్వరరావా - ఎన్టీ రామారావా - జగ్గయ్యా - కాంతారావా - కృష్ణా, శోభనబాబా - రాజబాబా, పద్మనాభమా - ఎస్వీ రంగారావా, గుమ్మడా - జమునా, సావిత్రా, కాంచనా, విజయ నిర్మలా, జయలలితా, విజయలలితా - గీతాంజలా, జ్యోతిలక్ష్మా, గిరిజా, చంద్రకళా, సూర్యకాంతమా, హేమలతా - నాగభూషణమా, ప్రభాకరరెడ్డా - మీరేమైనా ఆర్చేవారా - తీర్చేవారా? మీ దారిన మీరు పొండు" అని పలికెను.

"ఆర్చేవారము మేమే - తీర్చేవారము మేమే" అని పలికి పార్వతీ పరమేశ్వరులు "నీ కేం కావాలో కోరుకో" అని ఆ చిన్నవానిని అడిగిరి.

అప్పుడా చిన్నవాడు "నాకు సినిమాలో ఏదైనా వేషం యిప్పించండి" అని ముకుళిత కరకమలుడై జవాబిచ్చెను.

శివుడు తెల్లబోయి శివానీవంక ఆందోళిత హృదయారవిందుడై చూచెను. పార్వతీదేవికూడా "[illegible]" అనగా నెట్టో ఎరుగక ఆ చిన్న



వానిని సమీపించి - సినిమాలో వేషం యిప్పించుట యిది ఒక్కటి మినహా వేరేదైనా కోరుకొమ్మని" బ్రతిమాలెను.

అంతట ఆ చిన్నవాడు చిరుమందహాసముచేసి "మీరు ఆర్చేవారూ తీర్చేవారూ కారని నేన్చెప్పలేదా ?" అని ఎత్తిపొడిచెను.

అప్పుడు శివుడు చింతాక్రాంతుడై పార్వతి వెంటరాగా తోకముడిచి కైలాసమున కరిగెను.

శ్రీ మహాదేవుండైన ఈశ్వరుండు కైలాసపర్వతమునందు సురసిద్ధసాధ్య గరుడ గంధర్వ ప్రముఖులు, తుంబురులు, నారదాదిమునులు పరివేష్టించియుండగా, నాటిరాత్రి వెన్నెలలుకాయు కొలువు పీఠమునకేగక ఆదిదంపతులు భూలోకమున చిన్నవాడు చేసిన యవమానమునకు చింతిల్లుచు కైలాసమున ఒంటరిగా గ్రుంగుచుండిరి.

అప్పుడు దేవర్షి నారద మహాముని వచ్చి సాష్టాంగ దండప్రణామంబాచరించి ఆదిదంపతులకు కల చింతా కారణమును గూర్చి గ్రుచ్చి గ్రుచ్చి అడిగెను.

అంతట పార్వతీ పరమేశ్వరులు సిగ్గు విడచి చెప్పలేక చెప్పిరి. నారదుడు మందహాస వదనారవిందుడై -

"సంగీత నాట్య చిత్ర వినోదకళా

లక్షలాది ప్రజలచేత
అత్యధికంగా వాడబడు
చున్న అత్యున్నత
మైన తలనూనె

కేశవర్ధిని

30 సంవత్సరాలకు
పైగా ప్రసిద్ధిగాంచినది,



• కేశవర్ధనీ హెయిర్ ఆయిల్
మృదువైన, ఆరోగ్యవంత
మైన మెత్తని జుట్టుకొరకు
• కేశవర్ధనీ రెడీమిక్స్
హాజరుగా వాడటానికి
• కేశవర్ధనీ షాంపూ
మెత్తని, సువాసనైన
జుట్టు కొరకు

కేశవర్ధిని ప్రోడక్ట్స్
మద్రాసు - 14



ప్రబంధము దానినే సినిమా యంత్రము- దానిని తెరపై యాడించుదురు. ఈ జగన్నాటకమును సృష్టికర్త యాడించి నట్లు సినిమాలను థియేటరులో నాడించు చున్నారు. ప్రజలు అన్నపానీయాదులచే గాక సినీమాలను జూచి బ్రతుకు చున్నారు. సినీమాలంజూచుటకు పూర్వ పుణ్యములతో ప్రసక్తిలేదు. కావలసినది యించుకంత పైకము మాత్రము, పైకము చెల్లించి టిక్కెట్టను ప్రవేశ పత్రమును బొందినచో మిమ్ముల నొక గుర్చీయందు కానీ, బెంచీ యను బల్ల యందుకానీ, నేలపై గానీ గూర్చొనబెట్టుదురు. సినీమాలం జూచుటకు విద్య వివేకము సంస్కార ములనంటి వానితో పనిలేదు. రెండు కండ్లున్న ప్రతివారును చలన చిత్ర మును ఈ చిత్ర వినోద కథా ప్రబంధ మును చిత్తగింపవచ్చును.

అనవుడు గిరిజా శంకరులు ససంభ్ర మముగా నిట్లనిరి-

"మునీంద్రా సినిమాయను సంగీత నాట్య చిత్ర వినోద కథా ప్రబంధము నెట్లు సృజింతురు?"

"పుణ్య దంపతులారా! అది యంతయును విశ్వామిత్ర సృష్టియనం దగు. సినీమాలందయాదు చేయు కార్మికవర్గమ్మును టెక్నీషియన్లని యందురు. ధనమూల మిదంజగత్తను నార్యోక్తియుంబోలి ధనమూలంసినిమా జగత్సర్వంబనందగు.

"నావుడు పార్వతీ దేవి తన మనోహరుండగు పరమేశ్వ రుని జూచి ముకుళితకర కమలయై "ఓ పరమేశ్వరా భూలోకంబున నర చిన యత్యాశ్చర్యకరంబులగు కొన్ని సినిమా తీయు కథలను వక్కాణింపు మని దేవమునిని వేడరే" యని యడుగ పరమేశ్వరుండిట్లనియె.

"ఓలలనామణీ! చిత్ర విచిత్రము లగు సినిమా కథలం జెప్పుమని నారదుని వేడుట పాడియే-అతడేమైన మన యజ్ఞానమునకు కోపగించుకొ నడా?" యని అమ్మవారి చెవిలో మెల్లగా సందియమును జారవిడచి మిన్నకుండెను.

పార్వతి చప్పున కోపమున లేచి విసవిసాకొనసియాడ బిరుసులల్ల నాడగా భర్తృ సన్నిధానమును విడచి గృహాంతర్భాగమునకు వేంచేసి చీకటింట కొంగు పరచుకొని కటిక నేలను ఇటుక రాతిపై పవ్వళించెను.

అంతట ఆ కైలాసపతి -

"జూచితివా నారదా-సినిమాయను మాట వినినంతనే నా యర్ధాంగి యలుక .."

"స్వామీ జగదాంబ రెండు మూడు పిక్చర్సును జూచిన మరి కైలాసమును త్యజించునేమో యని నాకు భయము కలుగుచున్నది.

"మరి నా మెకు సినిమాలపై విరక్తి జనించు కథలను జెప్పు నుపాయమే లేదా?"

"లేకేమి దేవా యవధరింపుడు. ఇదిగో జెప్పుచున్నాను."

'జెప్పుడు! జెప్పుడు! ఇదిగో పార్వతీజాయా నారదుడు సినిమాకథ అను దేటతెల్లముగా జెప్పుచున్నాడు. అలుక మానవలదే ఇకనైన నరాళ కుంతలా."

ఆమె మెనువెంటనే యలుకమాని చున్నవలె రివ్వున లేచివచ్చి పతి యంకసీమ నెక్కి కూర్చుండెను.

నారదుడు శంకరీ శంకరులకు జెప్పినట్లు శ్రీ సామర్థ్యమను సినీ శుకసప్తతి కథలను రచయిత పాఠక లోకమునకు జెప్పుచున్నాడు.

సినీలోకాన్సమస్తాన్సుఖినో భవంతు !!! [సశేషం]

నిత్య సత్యాలు

"జీవితం నిర్లక్ష్యం చేయవలసిందిగాని, ఏవగించుకునేదిగానికాదు. ఒక అమృత భాండం. ప్రాణమిచ్చిన దైవానికే తిరిగి ప్రాణం మీద హక్కు ఉందని గ్రహించి, విశ్వాసం సడలకుండా ముందుకుసాగిపోవాలి."

★

"ఏదో ఎక్కడో ఉంది మన కర్మలను నిర్మించి ఆడిస్తోందనుకునేకంటె మనసా నమ్మిన దానిని చిత్తశుద్ధితో ఆచరించి ఆనందించటమే మేలు. ఇదే మనోవికాసానికి దారి తీస్తుంది."

★

"చలిలో వణుకు ఎక్కువగా ఉన్నా ముందున్న అతివేడి నీటికి చల్లని నీరు సరిపడినంతగా చేర్చనిది, ఎలా ఉపయోగించలేమో సుఖాలు ముందు రాసిపోసి ఉన్నా యోగ్యమైనంతవరకే అనుభవించగలం"

★


"మనస్సు బురద సమానం. బురదకొంతవరకైనా పనికివస్తుంది. కాని బురద మనస్సు పనికిరాదు సరికదా కీడుకూడా చేస్తుంది. బురదను ఫిల్టరుచేస్తే సస్యశ్యామలమైన జీవాణువులను వృద్ధిపరచే మట్టి, జీవికి ఆధారమైన నీరు వస్తాయి. బురద మనస్సును ఫిల్టరు చేయాలని ప్రయత్నిస్తే చింది మీద పడుతుంది."

★

"నిజమైన ఆస్తికులు, ఆస్తికత పేరున జరిగే అనాస్తిక వ్యవహారాలను ద్వేషిస్తారు. నిర్జీవ ఆస్తికతకన్నా సజీవ నాస్తికతే మెరుగు."

— చలసాని

అర్థం గాని కథ



భమిడిపాటి రామగోపాలం

నాలుగు మైళ్ళ జొన్న చేలల్లోంచీ కంది కొయ్యల మధ్యనించీ నడిచి రోడ్డెక్కాడు డిప్యూటీ తాశిల్దార్ రమణమూర్తి. అతనోటాటు రివెన్యూ యిన్‌స్పెక్టర్ ఆంజనేయులూ ప్యూను సైదారావూ వున్నారు. అయినా వాళ్ళద్దరికీ అతనికి మండినట్లుగా ఒళ్ళు మండడంలేదు.

ఒక్కమాటు వెనక్కి తిరిగి చూసేడు రమణమూర్తి, అణకువగానే వస్తున్నారు.

"లాస్టు బస్సు వెళ్ళిపోయుంటుందా?"

"లేటయితే వెళ్ళుండదండీ"

లేటవలేదు. అదెప్పుడో వెళ్ళిపోయింది. ఆ చెప్పడం సొగసే అది.

ఎక్కడి పిడుగురాళ్ళ, ఎక్కడి రాజుపాలెం! ఇరవై మైళ్ళయినా వుంటుందేమో, అసలు రాత్రికి రాజుపాలెంలో కూడా ఆగకుండా తిన్నగా గుంటూరికే వెళ్ళిపోయి పొద్దుటే ఫస్టుబస్సులో రాజుపాలెం రాలేనా అనుకుంటున్నాడు రమణమూర్తి. ఆ ఎంక్వైరీలు కొండవీటి చాంతాళ్ళలా పెరిగిపోతూవుంటే గుంటూరు వెళ్ళగలిగే అవకాశాలు వొక్కొక్కటీ సన్నగిల్లిపోయాయి.

"ఇహ ఈ రాత్రి కిక్కడే వుండిపోవాలన్నమాట. నేను అనుకుంటూనే వున్నాను. కొంచెం వేగిరం బయల్దేరవోయి దేముడా అంటే విన్నావుగాదు; నువ్వూ నీ పనికిమాలిన వ్యాపకాలూను!" అని విసుక్కున్నాడు రమణమూర్తి, ఆంజనేయులుమీద.

ఆంజనేయులు మాటాడలేదు.

"నాకు తెలుసు. నువ్వు మాట్లా



త్తను" అనుకున్నాడు రవణమూర్తి. అతనెప్పుడూ అంతే. మొదటి సెట్టు చీవాట్లకి మాట్లాడ్డు. బిక్కమొహం వేసి నుంచుంటాడు. రెండో సెట్టు తగిల్తే అప్పుడు అదికాద్సార్ అంటూ ఏదో సొద ప్రారంభిస్తాడు. ఈ లోపుగా కోపం చల్లారిపోయిందా సరే సరి.

"అసలు నువ్వు నన్నివాళ కిక్కు డుంచేద్దామని మొన్నట్నించి ప్లాను వేసుకున్నావు."

"అబ్బె, లేద్సార్."

"అబ్బె లేద్సార్ మిటి; అంతా నాటకం! నన్నెవడింట్లోనో మకాం పెట్టమంటావు అక్కణ్ణించీ వీడు మునసబుసార్ వీడు సుబ్బారెడ్డండీ వీడు నరశింహయ్య అంటూ ఎవడెవణ్ణో తీసుకొచ్చి నా పీకలమీద సవారీ చేయిస్తావు. వాళ్ళ పితూరీలన్నీ వింటూ కూచోవాలి నేను ......అసలీ దిక్కుమాలిన వూళ్ళో శుభ్రమైన తిండైనా దొరకదు."

"అః అదేంమాటసార్. మొన్న నంటే తమరొచ్చినప్పుడు బంగారమ్మ గారు ఊరెళ్ళిందిగాని. ఆ ఇద హోటల్లో అన్నం బాగుండక పోడ మేమిటిసార్. కలెక్టర్ సుబ్రమణ్యం గారి దగ్గర్నుంచీ ఆవిడచేతి భోజనం కోసం యిక్కడ నైట్‌హాల్టులు వేసే వారు."

"ఊరుకోవోయ్; మంచి చెడ్డా లేకపోతేసరి!. నేను సాయింత్రాని కల్లా గుంటూరు పోతాను. ఎంక్వయిరీలు త్వరగా అఘోరించవయ్యా అవి నిన్నట్నించీ శతవిధాలపోతేను. అంతా మర్చిపోయి. బిప్పులన్నీ దాటించేసి - బంగారమ్మ చేతిభోజనంకోసంఇక్కడ నైట్‌హాల్టు వెయ్యాలిట, నైటు, హాల్టు!"

మర్రెండు నిముషాలు విశ్శబ్దంగా నడిచేసరికి నాలుగురోడ్ల సెంటరు వచ్చింది.

ఇష్టపు సర్దుకుంటూ, ఆ సంగతి జనానికి తెలియకుండా వుండేందుకు నడుంమీద చేతులువేసుకు నిలబడ్డాడు రవణమూర్తి. ఒబిడియెంట్‌గా అంజనేయులూ సైదారావూ - చేతికంత నంతదూరంలో - నిలబడ్డారు.

"పోనీ. లారీలేవైనా వొస్తాయేమో; ఇక్కడ నిలబడదాం; కొంతసేపు." అన్నాడు రవణమూర్తి.

ఆంజనేయులు బుర్రగోక్కున్నాడు. పక్కకితిరిగి చూసే సరికి మోతాదు కర్రపట్టుకొని వినయంగా నుంచుని కనబడ్డాడు. తడుముకోకుండా అతనికి ఆర్డర్లు జారీ చేస్తున్నాడు అతను" - మునసబుగారి మేడమీది గది ఖాళీచెయ్యమను. ఆర్డైగారూ డిటీగారూ వచ్చేస్తున్నారని చెప్పు. మా యింటికిపొయ్యి పడక్కుర్చీ గుడ్డ ఎత్తకపో ... కుర్చీ అవసరంలేదు. అవును. మునుసుబింట్లో కుర్చీ మంచిదే .ఆమీన బంగారమ్మగారింటికివెళ్ళి రెండు భోజనాలు చెప్పు.

ఒకటి స్పెషల్ - బంగాళాదుంపల వేపుడు, తాజానెయ్యి -

"ఆంజనేయులూ, అటు చూడు!"

గురజాలవైపునుంచేదో వస్తోంది.

"లారీ లావుంది, కదూ!"

"లారీ కాదన్సార్, అది! ఏదో చిన్నకారల్లేవుంది"

"ఆపి చూడు."

"వాళ్ళపరుసార్. నాగార్జున సాగర్ చూట్టాని కొచ్చేవాళ్ళు. లిఫ్టిచ్చే బాపతు గాదు."

నిమిషంలో లైట్లు దగ్గరయ్యాయి. "ఆంజనేయులన్నది రైటే. ఇది లారీ కాదు." అని నిరుత్సాహ పడ్డాడు రమణమూర్తి.

రాను రాను ఆ ఆకారం జీపుగా తేలింది.

"ఆర్. డి. వో. జీపు కాదుగదా." అన్నాడు రమణమూర్తి.

"గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేష్" అన్న అక్షరాలు కనబడ్డాయి. ఆంజనేయులు అదుర్దాను సూచిస్తూ రోడ్డు మధ్యకివెళ్ళి చేతులడ్డం పెట్టాడు.

జీపు ఒక్క కుదుపుతో ఆగింది. ఫ్రంటు సీట్లో ఎవరో స్త్రీ కూర్చుని వుంది.

"తప్పదిమ్యా!... వీళ్ళ బ్లాకు బుసాకుగాను." అన్నాడాంజనేయులు.

బ్లాకువాళ్ళు బొత్తిగా పనీ పాటా లేనివాళ్ళని రమణమూర్తి కూడా బాధే. అయితేమాత్రం- కలకల్లాడుతూ గంటకో రంగు చొప్పున చీరా వేషం మారుస్తూ రోజుకోపూవు క్యాంపు తిరుగుతూవుండే అమ్మాయిల్ని ఇంకో డిపార్టుమెంట్లో ఇంతమందిని వెతకటం అసాధ్యం. ఆ మాటకొస్తే వాళ్ళ పని చెయ్యనే అక్కర్లేదనీ, వాళ్ళు అలా జీపుల్లో తిరిగి నలుగుర్ని కళ్ళాపడితే బ్లాకుల డెవలప్మెంటు దానంతట అదే అయిపోతుందనీ కూడా అతని కెవరో చెబితే ఔను కాబోలనిపిస్తూ వుంటుంది.

"జీపుగుంటూరేనాండి, పొయ్యేది" ఆంజనేయులు ఆమె నడిగాడు.

ఫ్రంటుసీట్లో కూర్చున్నస్త్రీ జవాబు చెప్పలేదు. "అరె!" అని అస్పష్టంగా ఏదో అరచింది. "రమణమూర్తీ - నువ్వేనా!?" అంది, వెంటనే.

రమణమూర్తి వణికిపోయాడు.—

స్త్రీ ఎవరో

ను — వ్వని —

నువ్వేనా-అని-పలకరించింది.

ఈ వణుకు పులకరింపు -

అతను దగ్గిరగా వచ్చేడు.

ఎవరెవ రెవ రెవరూ?

సరళబాల!!!

పోల్చలేదూ? నేనూ! సరళబాల నోయ్!

రమణమూర్తికి ఆశ్చర్యంతో నోట మాట రాలేదు.

స ర ళ బా ల ఎ వ రు?

అదొక మనిషా?.... హా హా హా ....

అదెలా కుక్కుమర్తుంది? అదొక ఝంఝామారుతం .... నిరంతర

"సెక్రటరీ", "విజేత" లాంటి నవలలను "బహుమతి"గా పొందిన పాఠకులకు

త్వరలో



శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారి
కలంనుండి వెలువడే వినూత్న నవలను
అంచెలంచెలుగా అందిస్తున్నాం.

దిగ్భ్రమ కలిగించే వొక నయాగరా జలపాతం....132 కె.వి.జనరేటర్.... పడిలేచే కదలితరంగం.... సుడిగాలిలా ఎగిరే పతంగం....

పదేళ్ళక్రితం విజయనగరం కాలేజీలో బి. ఏ. బి. ఎస్సీ, బి. కామ్ క్లాసుల్లోనూ; అటు సప్లిమెంటరీ యస్సెస్సెల్సీ సెక్షన్లలోనూ సగానికి పైగా లెక్చరర్సులోనూ ఒక్కడంటే ఒక్కడు మరిచిపోలేని సజీవశిల్పం సరళబాల.... అవును. ఆ ఎటెండెన్స్ రిజిస్టర్సులో ఎక్కడా లీవులూ, ఆబ్సెంట్లూ ఆఖరికి లేట్ మార్కులూ వుండవు. ఏడు వందల ఎనభై నలుగురు మగస్టూడెంట్లూ ఇరవై నలుగురు యంగ్ లెక్చరర్సూ వరసగా మూడేళ్ళపాటు రోజూ టైము తప్పక కాలేజీకి హాజరై పోతే_కాలేజీ మెయిన్‌గేటు కెదురుగా ఉన్న మేడ పిట్టగోడ కానుకుని నిలబడడానికి నేనంటే నేనని కుర్రాళ్ళ తగువులు పడితే_ముసురూ; ఎవరో హెడ్డాఫ్ ది డిపార్టుమెంటుగారు చని పోవడమూ, రాజాగారి బర్త్‌డే_వీటివల్ల కాలేజీకి సెలవొస్తే అందరూ విచారంగా గడిపారంటే _ రోజుకి రోజూ పోటా పోటీలుగా మొగకుర్రాళ్ళు వాళ్ళని చూసి ఆడపిల్లలూ కుబ్రంగా తయారయి పోయేరంటే _ వాటన్నిటికీ సరళబాలే బాధ్యురాలు. ఆ మూడేళ్ళూ ఆకాలేజీకి మారిపోని వసంతరుతువు!

"అయామ్‌సారీ, ఐహేవ్ మిస్టేకెన్" అంటోంది సరళబాల.

"నోనో; యు హేవెంట్....నేను...కన్‌ఫ్యూజ్ అయిపోయాను...." అన్నాడు కలెక్టరుగారితో మాట్లాడినంత కంగారుగా.

"గుంటూరు వెళ్ళాలా? .... జీపు గుంటూరు వెళ్ళడంలేదు, రాజుపాలెం వరకే., కమాన్. రాజుపాలెం వచ్చి మా యింట్లో ఓ రోజు ఉండి వెళ్తే సంతోషం .... ఇంతకీ ఏం చేస్తున్నా విక్కడ?"

వరసగా మాట్లాడేస్తూ చకచకా జీపు దిగిందామె.

రమణమూర్తి అన్యమనస్కంగానే "నేనా?...రెవిన్యూ డిపార్టుమెంటే - ఇనామ్సుడిప్టీతాసిల్దార్‌గా వుంటున్నాను. నేనొచ్చేదీ రాజుపాలెమే" అన్నాడు.

"దట్స్‌గుడ్! . రాణీ! నువ్వు బేక్ సీట్స్‌లో ఎక్కడన్నా సర్దుకో" అంది సరళబాల. డ్రైవర్ పక్కనున్న యింకో స్త్రీ వెనక్కి వెళుతోంది.

"గెటిన్_రమణమూర్తీ!

రమణమూర్తి సందేహించేడు "పోనీ నేను_బేక్‌లో...."

ఫరవాలేదు; ఎక్కవయ్యా!"

"సైదారావూ: ఫస్టు బస్సులో రాజుపాలెం వచ్చేసెయ్" అని జీపు ఎక్కేడు రమణమూర్తి.

* * *

జీపు చక్రుమని వెళ్ళిపోతున్నాది.

సరళబాల కుడిచివర్న కూర్చుంది. రాజగారీ చిన్న తుంపర్లూ ప్రారంభమ య్యాయి. చీరకొంగు నెత్తిమీంచి

తీసుకొని చెవులు కప్పుకుంది ఆమె. వాగ్ధోరణిఅలా సాగిపోతూనే వుంది.

"ఇంకా నువ్వు డిప్టీతాసిల్దారేనా? ఊరికే డిస్టింక్షన్లూ మెరిట్ ప్రైయిజులూ కొట్టేసేవాడివి. ఏ ఐ. ఏ. ఎస్. ఆఫీసరో అయిపోయి ఎక్కడో కలెక్టరుగానో డిపార్టుమెంటు హెడ్ గానో ఉన్నావనుకుంటున్నాను. జీప్పైనా లేకుండా జిల్లా అంతా తిరుగుతున్నావా? వాట్ ఏ పిటీ! అది సరే-అసలు నువ్వు ఈగుంటూరుజిల్లాకే ఎట్లా చేరావంట! గ్రూప్ త్రీ సర్వీసెస్‌కి సెలెక్టయి వచ్చేవన్నమాట. చూసి చూసి మంచి జిల్లాకే పోస్టు చేసేర్లే. ఇంకో చోటైతే అసలే తుప్పు పట్టిపోయి వుండేవాడివేమో - ఎనీవే - ఐయామ్ సోగ్లాడ్. అన్నట్టు నీతో చదువుతూ వుండేదే కోమల-వాళ్ళంతా వంకాయ ముచిక అంటూ వుండేవాళ్ళు - ఆవిడ వెస్ట్ బెంగాల్లో వుమెన్స్ వెల్ఫేర్ డైరెక్టరిణిగా వుంటోంది తెలుసా! . మరి నీకెప్పుడూ లెటర్సేనా రాయదా? ఓ! మీరిద్దరూ చాలా క్లోజ్‌గా ఉండేవాళ్ళే-కాన్స్క్రిప్ట్_స్టూడెంట్స్ మీరిద్దరే గనక - తప్పదులే .... ఎడ్మినిస్ట్రేషన్లో ఏముందోయ్, ప్లానింగ్‌లోకి రా, బాగుంటుంది! నువ్వు ఎస్. ఈ. ఓ. గా తీసుకుంటారుగా! ... నీకు ముగ్గురు పిల్లలా! బాగుంది ఈపాటికి ఆపుచెయ్యి. ఫామిలీ ప్లానింగు ఇప్పుడు మన నేషనల్ స్లోగన్‌కదా. ఎక్స్క్యూజ్‌మీ .. అడగడం మరిచేపోయాను-నీ వైఫ్ బాగుంటుందా? ...

రవణమూర్తి అట్టే మాట్లాడలేకపోతున్నాడు. ముక్తసరిగా సమాధానాలు యివ్వడానికే కష్టంగా వుంది.

చుట్టూ ఉన్నవాళ్ళు కొత్త. ఇల్లాంటి సన్నివేశానికి అతను తయారుగాలేడు. గవర్నమెంటు జీపుల్లో అతను చాలా సార్లు యిలా ప్రయాణాలు చేసేడు. అలాంటి ఏ సమయంలోనైనా వచ్చే ధోరణి వేరు. యూ. డీ. గుమాస్తాల లిస్టులు: డి. టి. లిస్టులు; ఏ తాసిల్దార్ ఎలాంటివాడని ఎవరెవ రెంతెంత వెనకేసేరని- కలెక్టరాఫీసు విశేషాలు ఇలాంటివి చర్చ కొస్తాయి. జీపులో డిస్ట్రిక్ట్ కలెక్టరైనా మరెవరైనా పెద్ద అధికార్లుంటే-వారి వాక్యాలకు అనుబంధాలుగావస్తాయి ఇతరుల మాటలు. కలెక్టరుగారిపాలనా దక్షత; వారు ఏ ఏ ఫైల్సులోఎంతెంత బ్రహ్మముడుల్లాంటి కొర్రీలువేసి ఆఫీసును గజగజ లాడించిందీ చర్చల్లో కొస్తాయి- వారి గొప్ప బాతేకథలకు ప్రచారం జరుగుతుంది.

వీళ్ళు 'ఏమిటి, ఎందుకిట్లా జీపు తీసుకు గురజాల వైపు వెళ్ళేరు. వెనకాల వున్న ముగ్గురు ఎవరు; ఏం తెలియడంలేదు.

సరళబాల తనకి తెలిసిన మనిషనుకుంటే అదీ పొరపాటులాగే ఉంది.

ఏనాటి విజయనగరం కాలేజి! ఏదో కాలం గడపడానికి.పదిహేడేళ్ళకి

ఉద్యోగం ఎవరూ యివ్వరు గనుక ఉన్న వూళ్ళో నాలుగేళ్ళు స్వప్నద్వారా గడపవచ్చు. మార్కులు తెచ్చుకుంటే గాని పరీక్షలు ప్యాసు చెయ్యరు. గనుక పుస్తకాలతోకు సీలు. డ్రామాటిక్ ఎసో సియేషననీ గేమ్స్ అండ్ స్పోర్ట్సుఅనీ ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలు అత నెప్పుడూ ఎరగడు. పరీక్షలు పోగొట్టు కానే స్తోమతవున్నవాళ్ళకి, అవన్నీను.

ఈ కొత్తవాళ్ళ మధ్య ఇన్నేళ్ళ తర్వాత ఆమె తనని ఎంతో పరిచయం వున్న మనిషిలాగా సంబోధిస్తూ చక చకా మాట్లాడేస్తూ ఉండడానికి కారణ మేమిటో ?

జీపు ఆగేటంత వరకు ఆమె ఆగ కుండా మాట్లాడుతూనే వుంది.

"అరె! తలుపు తీసేవుందే! క్రిష్ణారావొచ్చేశాడా?" అంటూ జీపు దిగింది సరళబాల.

రవణమూర్తి గుమ్మంలో నిలబడి పోయాడు.

ఈ సరళబాల పెళ్ళి చేసుకున్నదా? పిల్లలున్నారా? లేనట్టేవుంది.. క్రిష్ణా రావొచ్చేశాడా అంటోంది-మొగుడేనా, ఆ క్రిష్ణారావు!.... ఈవిడదేకులమో? ఈ రాత్రి కిక్కడ భోంచెయ్యాలి కాబోలు.

"రావోయ్, రా! లోపలికిరా! అక్కడే నుంచున్నావేం?....దుర్గయ్యా వారి బెడ్డింగు లోనపెట్టు. రామయ్యా దుకాణానికి వెళ్ళి ఓ డజను చక్కెర కేళీలు నిమ్మకాన్నన్నీ తెచ్చిపెట్టు. సీతపీ రాణినీ పొద్దుట ఏడింటికి రమ్మని చెప్పేసి నువ్వింటికి వెళ్ళు...."అన్నది సరళబాల.

లోపల్నించి ఓ నడివయస్సావిడ వచ్చింది. చీరకొంగుతో చేతులు తుడుచుకొంటూ, దుర్గయ్య వెళ్ళాడు.

"ఏం మంగమ్మా క్రిష్ణారా వొచ్చేడా?"

"లేదమ్మా, ఇంతకుముందే ఎవరో ఒకయ్య ఒచ్చిపోయినాడు. ఆయనగారు రేత్రికి రాడంట. కబురు జేరినటయా నికే పొంటయి పోయింది."

"సరే అదీ వొకందుకు మంచిదే. నువ్వు లోనకు బోయి ఈ అయ్యగారికి స్నానానికి వేణ్ణీళ్ళు బెట్టు."

"అలాగేనమ్మా" అని ఆవిడ రవణమూర్తికేసి పరీక్షగా చూస్తూ వెళ్ళింది.

• • •

అతను రేడియో దగ్గిర కూర్చు న్నాడు. అతని మనస్సులో ఆకారం లేని ఆలోచనలు ముసురు కుంటు న్నాయి. యీమె ఎటువంటి మనిషి! .. తనని మాట్లాడనివ్వడంలేదు .... అన్నీ టేకెన్ ఫార్ గ్రాంటెడ్ గా చేసు కుపోతోంది, చెప్పుకుపోతోంది. యీమెని తిన్నగా పలకరించడానికి ప్రాథమిక విషయాలు అడగడానికి తనకి మనసు కూడిరావడంలేదు. ఆమెని "మీరు" అనాలా, "నువ్వు" అనాలా అన్న విషయం మీద తన

కింకా సందేహం తీరేదు. ఆమె మాత్రం దభాయించి "నువ్వు" అనేస్తోంది, చనువు తీసుకొంటోంది. ఎంత వరకూ అంటే - కాలేజీలో చదివేటప్పుడు తనతో కంబైన్డ్ స్టడీ చేసిందాన్లాగ. తనకి ఆమెని "నువ్వు" అనాలంటేనే ఏమిటోగా వుంది. చిన్నప్పటి క్లాస్‌మేట్సందర్నీ "నువ్వు" అనవచ్చా ?

మొన్న ఆమధ్య వెంకట్రావు తిరుపతి వెళ్తా గుంటూర్లో కనబడ్డాడు. హలో అంటే హలో అనుకున్నారు. "నువ్వు బాగా లావెక్కావోయ్" అంటే "నీకప్పుడే బట్టతల అయిపోయిందోయ్" అనుకున్నారు. ఓయి, ఓయి అంటూ సంభాషణ చాలాసేపు సాగాక వెంకట్రావే "చూసేవా మనం, మన పాల్స్ ప్రెస్టేజీలున్నూ ! చిన్నప్పుడు ఒరే వెధవా అంటే ఓరి నీ తస్సాచెక్క అనుకొనేవాళ్ళం. ఇప్పుడు ఓయ్‌లోకి దిగేం - కొన్నాళ్ళుపోతే ఏమండోయి అని పలకరించుకుంటాం గాబోలు అన్నాడు - అ తరవాతైనా అతన్ని ఒరే వెంకట్రావు అనడానికి నోరు రాలేదు.

ఈమెతో అసలు పరిచయంకూడా లేదే ! చదువు అంతా కో-ఎడ్యుకేషన్ సిస్టమ్‌లోనే సాగినా అది రిజర్వ్‌డ్‌గా బెరుగ్గా గడిపిన కాలం, అమ్మాయిల్ని పలకరిస్తేనే చెప్పుతీసి కొడ్తేస్తారని భయపడిన రోజులు,

ఫోంచేస్తున్నప్పుడు రెండు మూడు సార్లు "నువ్వు" అన్నాడు ఆమెని. గుండె జోరుగా కొట్టుకుంది. ఆమె అదేమీ పట్టించుకోలేదు. "మీరు" అని రెండు మూడు సార్లు అన్నాడు. మనోమనకి "మీరు" మీరంటూ "మన్నించుకోవడాలు దేనికి" అంటుందేమోనని ఆమె కళ్ళలోకి చూసేడు. ఆమె అదికూడా పట్టించుకోలేదు. ఏదో ఆవేశంలో పడ్డదాన్లాగ తను మాట్లాడా లనుకున్నదేదో మాట్లాడుతూనేవుంది.

"భోజనం నీకు నచ్చిందా ; మీరు వెజిటేరియన్స్ కదూ ! క్రిష్ణారావుకూడా వెజిటేరియనే. ఎగ్గుకూడా ముట్టుకోడు" అంది సరళబాల.

రవణమూర్తి తలెత్తి - రేడియో మీదికి చూశాడు, అక్కడ కార్డు సైజు ఫోటో ఒకటి చట్రాంలో బిగించి స్టాండ్ వేసుంది. అందులో వో - చురకత్తిలాంటి సుందర పురుషుడున్నాడు. అప్రయత్నంగా దాన్ని అటూ యిటూ తిప్పిచూశాడు. చూస్తూ ఓ క్షణం సరళబాలవేపు చూశాడు. ఆమె కళ్ళల్లో అత్యంతానంద సూచకమైన కాంతి మెరసింది. "చూసేవా, నే నెలాంటి వాణ్ణి ఎంచుకున్నానో" అని ఆ చూపును భాషాంతరీకరణం చేయవచ్చు.

"ఇతన్నెక్కడో చూసినట్టుందే" అనుకుంటూ "నువ్వు - మేరేజి చేసుకున్నావా ?" అన్నాడు.

సరళబాల పకపకా నవ్వింది.

"మాగొప్ప ప్రశ్న అడిగావులే"

అన్న వేళాకోళం వుంది, అందులో. కాని అతనికి తెలియలేదు.

"అతన్ని నీకు తెలీదా? మనకి నాలుగు సంవత్సరాలు సీనియరు. ఎం. ఏ ఎస్. ఎల్. బీ అయ్యేడు. కొన్నాళ్ళు లెక్చరర్ పనిచేసి మానే శాడు. ఎడ్వకేట్‌గా ఎన్రోల్ అయ్యేడు గాని ప్రాక్టీస్ చెయ్యలేదు ..... మూడేళ్ళనించీ ఇక్కడే వున్నాడు.... పెళ్ళి గురించి సందేహం - ఫస్టైం నీకే వచ్చింది." అన్నది సరళబాల సన్నగా నవ్వుతూ.

"ఎక్స్‌క్యూజ్మీ

జ్ఞాపకంవచ్చిన క్రిష్ణారావుని తలచు కుని, అతను ఇద్దరు పిల్లల్నీ భార్యనీ తండ్రి దగ్గరవదిలేసి యీ మెతో రావడం ఊహలోకిరాగా తడబడి - ఏవో తెలియని పశ్చాత్తాపంలోపడ్డాడు. అడగకూడని ప్రశ్న, బహుశా అడగ కూడని సమయంలో అడిగానేమో అనుకున్నాడు.

"అతనెక్కడి కెళ్ళా డివాళ?'

"ఇవాళకాదు. నిన్న గుంటూరు కెమిరా క్లబ్బులో అతని ఫ్రెండొక డున్నాడు. అతనొచ్చి తీసుకు పోయాడు."

"మొత్తం మీద పెళ్ళిచేసుకోడం మానేసి ఎవరికీ ఏం పెట్టకుండా ఇలా తప్పించుకొని కాలక్షేపం చేస్తున్నావన్న మాట."

"ఏదీ- ఎవరిమట్టుకు వాళ్ళే ప్రత్యే కంగా వొచ్చి డిన్నర్పుతిని పోతున్నా రుగా! .... హ హ హ - నీతోనే మొదలైందనుకో హా హా హా"

అతను మాట్లాడలేదు.

"ఏం, మాట్లాడవు?"

"ఏం లేదు —"

సరళబాల మంచం అంచున వ్రేలాడే పరుపుమీద అంటీ అంటనట్టు కూర్చుని, కాళ్ళూపుతూ మెత్తగా వూగుతోంది.

"ఇవాళ నా కెంత సంతోషంగా వుందో చెప్పలేను. మనవూరు; ఆ కాలేజీ; తెలిసీ తెలియని - బాధ్యతల్లేని ఆ రోజులు - అన్నీ జ్ఞాపకం వస్తు న్నాయి నిన్ను చూసేసరికల్లా యీ పదేళ్లూ గడపలేనట్టు - అంతా నిన్న మొన్నలాగుంది ."

విరిచి విరిచి మాటాడుతోంది సరళబాల బహుశా మనసారా అంటోం దేమో. నవ్వుతూ ప్రసన్నంగావున్న ఆ ముఖంవెనక ఏదో బరువైన పార వశ్యం పరధ్యానం కనబడుతోంది. వయస్సులో వున్నప్పటి అనుభవం జ్ఞాపకంవస్తే పునర్యవ్వనం వచ్చినట్టు కులాసాగా ఉంటుంది కాబోలు ...... కాని అందరికీ స్మరణీయమైన అనుభ వాలు వుండవు.

అలా డ్రెస్ చేసుకోడం ఆమెకి అల వాట్లా వుంది. పుష్టి ఛాయాగల శరీర మేమో; పల్చటి బట్టల్లో ఆధునిక పద్ధ తిలో అలంకరించుకుని వింతగా వున్న దామె. మన్మధుడు సంధించడానికి

పెట్టుకున్న పువ్వుల పోగుల్లాంటి అవయవాలు ఆమెవి.

అతను బ్లాంక్‌గా ఆమెవేపు చూస్తూ కూచున్నాడు.

"నీకు జ్ఞాపకం వుందా, సోమయాజులు మేష్టరూ ఆయన జోక్సూ! వోసారి ఎకనామిక్స్ ఎసోసియేషన్ మీటింగులో మాట్లాడుతూ ఆయన....!" విరగబడి నవ్వుతూ ఏదో చెప్పుకుపోతోంది.

అలాటి ఏనెక్డోట్స్ చెప్పగలిగినన్నిచెప్పి ఆమె మంచంమీదినుంచి లేచింది.

"చలిగావుంది. కిటికీలు మూస్తానుండు."

కిటికీలలో ఆఖరుది రేడియో వెనకవుంది. అన్నీ అయ్యాక ఆ కిటికీ దగ్గరకు వచ్చిందామె. అతను తప్పుకోకుండా ఆ కిటికీ ముయ్యడం కష్టం.

అతను అలా చూస్తూ కూర్చున్నాడు. ఆమె కళ్ళలో అల్లరి అతనికి అర్థం కాలేదు. అతనిమీదికి వంగి ఆమె ఆ కిటికీ మూస్తున్నప్పుడు అతనిచుట్టూ వ్యాపించిన వాసన, అతని భుజం మీద ఆనుకొన్న మెత్తదనం అతను పట్టుకోలేనంత బరువైనవి.

కిటికీ మూసేసి ఆమె చీర సర్దుకుంటె అతనికి విచిత్రమైన ఆలోచన కలిగింది. మరుక్షణం అతను పెద్ద చర్చలోపడి పోయాడు.


తానెవరు? ఆమెవరు. - తను ఆమె గురించి ఆమె తనువు చూస్తే పొరపాటాలోచనలు చెయ్యడం లేదు కదు! యిలా రాత్రిద్దరూ వొంటరిగా వుండడం కేవలం కాకతాళీయమే; ఎవరూ అనుకొని ఏర్పాటు చేసింది గాదు.

తనకూ ఆమెకీ చాలాదూరం! - తను ఆఫీసరు. రేపు ఆమె చెప్పినట్టు యస్. ఈ. వో. గా వస్తే కొన్నాళ్ళకి బి. డి. వో అవుతాడు. డైరెక్ట్ రిక్రూట్ గనక జిల్లాపరిషత్ సెక్రెటరీన్నీ కావచ్చు. ఆమె? - ఒక యస్మైస్. - అదలావుండగా పెళ్ళి కాపరంలేక, వేరేస్త్రీని వివాహం చేసుకున్న పురుషుడితో అనధికార పూర్వకమైన దాంపత్యం నడుపుతోంది. జి. ఓ. నెంబరు 463 లోని 5వ పేరా 2వ రూలు ప్రకారం ఈమెని ఎప్పుడు డిస్మిస్ చేసినా చెయ్యవచ్చు.

తాను యీ స్థితిలో ఏదయినా తప్పటడుగువేసి తొందరపడితే అంతా అభాసు అయిపోతుంది. అందరూ నవ్వుతారు. ఇది ఎలాగో కలెక్టరుగారి దృష్టిలో పడక మానదు. అమ్మబాబో - యింకేమయినా వుందా!

రేడియోలో ఇంగ్లీషు వార్తలు అయిపోయాయి. సరళబాల రేడియో మీదికి వంగి, అతనిమీద మత్తు వాసనలువొలకబోస్తూ సన్నని సంగీతం కోసం వెతుకుతోంది.

"ఛీ!" - విసిగిపోయి రేడియో ఆపేసింది సరళబాల. ఆ విసుగు రేడి



యోలో మంచి ప్రోగ్రాం రాకపోదం మీవనేనని రవణమూర్తి నమ్మాడు.

"పాటలంటే యిష్టంకాబోలు నీకు. రేడియోలో ఈ టైములో పాటలురావు. ప్రసంగాలు వస్తాయి." అని అతను పొడిగా నవ్వాడు.

"అన్నట్టు నీకు జ్ఞాపకం వుందా? గోపాల శర్మనీ, ఓ అతనుండేవాడు. సినీమా పాటలు చస్తేపాడను; నేను రాసినవే పాడుతాను అంటూవుండే వాడు - అతనురాసిన పాట మేం కాలేజి యానివర్సరీనాడు నాటకంలో పాడేం కూడాను- ఏంటమ్మా అదీ.... అనురాగ సుధామయ జీవితమూ - మన ప్రేమెకదా యిల శాశ్వతమూ - అనొస్తుంది ...బాగానే రాస్తాడుకదూ?"

అని సరళబాల మళ్ళా గతంలోకి వెళ్ళిపోయింది.

"ఔనౌను; అతను ఏదో మ్యూజిక్ కాంపిటీషన్లో గెల్చేడుకదూ"

"ఏం గెల్చాడు, అతనిమొహం. శేషగిరిరావు మేష్టారు ఆ విషయంలో పక్షపాతం చూపించారుసుమా. ఆ ప్రెయిజ్ అసలు శ్రీరామమూర్తికి రావలసింది ... . సినిమా పాటలు కావని కొట్టిపారేసినాడు ఆయన; ఓల్డ్‌క్యాట్!"

రవణమూర్తికి ఆవులింత వచ్చింది. "నాకో మంచంవుంటే అవతల పడెయ్యి .నిద్రొస్తూంది" అన్నాడు.

పకపకా నవ్వుతున్నసరళబాల పెదవులు బిగించి తలకిందికి వొంకరగా

వంచి, కనుబొమ్మలమీంచి అతనివేపు చూసింది.

"పూల్!" అని తిట్టినట్టు వినిపించింది.

"ఈ రొజ్జగాలిలో ఈ చలిలో అవతలెలా పడుకుంటావు!" అని ఎవరో వెక్కిరించినట్టయింది.

తిట్టినా, వెక్కిరించినా అతనికి జవాబు చెప్పేటంతశక్తి లేనట్టు, తన్నుతాను నిగ్రహించుకోదల్చుకున్నాడు. ఆసమయంలో పరీక్షకు గురైనవాడి లాగ ఉక్కిరి బిక్కిరై వుండిపోయాడు. శరీరం ఆమోదిస్తున్న దాన్ని మనస్సు తిరస్కరిస్తున్నట్టు; పదునైన అతని దూరదృష్టి ఆ అవ్యవధి సంఘర్షణ తాకిడికి అయిష్టంగా వోడిపోయింది. ప్రతిఘటన పూర్తిగా తగ్గక; అతను కావలసినంత ఆవేశాన్ని సృష్టించుకోలేకపోయాడు.

అనుభూతిని కోరేది మనస్సు. ప్రసాదించేది శరీరం. అయినా, శరీరం ఒకసాధనమేగానిఅంతకంటె దానికేం పెత్తనంలేదు. ఇష్టమైన మనిషితో పొందునుంచి; ఇష్టమైన వస్తువు భోజనంవరకు - మనస్సు అడిగితేనే శరీరం పొందాలి- మనసు వద్దన్న క్షణంలో మధురాతి మధురమైన అనుభవంకూడా విషపూరితం అయిపోతుంది.

మధ్యాహ్నం భోజనంకూడా లేకుండా, రవణమూర్తి అక్కడికి ఆరుమైళ్ళ దూరంలోఉన్న ఒక గ్రామంలో ఎన్క్వయిరీ ఒకటి పూర్తిచేసుకొని, రాజుపాలెం చేరేటప్పటికి సాయింకాలం నాలుగు దాటుతోంది.

అగ్రహారాలచట్ట ప్రకారం గవర్నమెంటు అధీనమైన కొన్ని గ్రామాల కరణాలకు, ఇనాందారకు ఆనాడు అక్కడికి రమ్మని నోటీసులు జారీ చేసేడతను.

రాజుపాలెం రాగానే వాళ్ళు "పొద్దుపోతున్నది. మా కాగితాలు చూచి పంపెయ్యం"డని వాళ్ళుచుట్టుముట్టారు. వాళ్ళతో పనయ్యేటప్పటికి ఏడుకావస్తున్నది.

మళ్ళీ బస్సుల్లేవు....రాత్రికి ఆగిపోవాలి.

"బాగానే వుంటుంది ..." అనుకున్నాడు రవణమూర్తి. అతని ముఖం మీద క్షణంలో సగంసేపు చిరునవ్వు వెలిగింది.

"సత్తెనపల్లి వరకు నిన్నటమ్మను జీపు అడగండయ్యా పోదాం! అక్కడింకా లాష్టుబస్సుంటుంది" అన్నాడు జవాను సైదారావు.

"సరే;నువ్వొక్కడేవుండు.వస్తాను" అని బయల్దేరాడతను.

కనుచీకటి పడింది, రకరకాల భావాలనూ వాటి నీడలనూ అనుభవించ లేకా తొక్కిపెట్టుకోలేకా అవస్థపడుతూ అతను నరళబాల ఇల్లు చేరాడు.

వరండాలో రెండు కుర్చీలు పరిచి వున్నాయి. మధ్యనున్న చిన్న స్టూల్ మీద ఆష్ ట్రే వుంది.

గడచిన రాత్రి సరళబాల వెయ్యగా తను నిద్రపోయిన మంచం యింకా వరండాలో వుంది.

హాల్లో లైటు వెలుగుతోంది. అతను చరచర లోపలికి వెళ్ళేడు. మనిషి అలికిడి లేదు.

"సరళబాలా! ..." అనిపిల్చాడు. జవాబులేదు. విశాలమైన ఆహాలు ఏదో భయంకరమైన చప్పుడులాగ ప్రతిధ్వనిస్తే తన పిలుపులోని ధ్వనికి తనే ఉలిక్కిపడ్డాడతను.

కాసేపటికి రెండోపిలుపు లేకుండానే బాత్‌రూమ్‌లోంచి "వస్తున్నా. ఎవరది? గదిలో కూర్చోవచ్చు." అని వినిపించింది.

రెండు నిమిషాలపాటు గదిలో కుర్చీలో కూర్చున్నాడు రమణమూర్తి. బాత్రూమ్ స్లిప్పర్స్‌తో డుక్కుని మెత్తని చప్పుడు చేసుకుంటూ సరళబాల వస్తూ వుంటే అతని గుండె జోరుగా కొట్టుకుంది. కళ్ళలో అతనికెప్పుడూ కనబడని కొత్తకాంతి విజృంభించింది. చిక్కబట్టుకోవలసిన భావాల్నీ మనస్సునీ అంతకుముందు రోజున జరిగిన ఉదంతంతోనూ, ఆ సంధ్యాసమయం, ఏకాంతం చేసిన వుపోద్ఘాతంతోనూ- చిక్కబట్టుకోలేక పోయాడతను.

సన్నని చీరని చేతికెలాగవ అలాగ చుట్టబెట్టుకొని కడిగిన ముత్యంలావచ్చింది సరళబాల. నాలుగ్గజాల చీర చేతుల్లోనే వుంది.

అతను చిరునవ్వు నవ్వాడు.

సరళబాల నవ్వలేదు.

నున్నని ఆమె బుజాలమీద; దండల మీద, బుగ్గమీద, నాలుగైదు నీటిబొట్లు తువాలుకి లొంగకుండా నిలబడి వున్నాయి. అవిశుక్తిలోబడి మణిత్వము గాంచవలసిన నళినీదళ సంస్థిత ఉదక బిందువులు. పేరుకుపోయినజడత్వాన్ని కరిగించే చురుకుతనం, వేడిమి, ఆ ముత్యాల కాంతికి వున్నది.

అతను లేచి రెండడుగులు వేసి ఆమెకి ఎదురుగా వెళ్ళాడు. "ఎలాగో యింతకాలం నిర్లక్ష్యం చేసేశాను; అయిందేదో అయింది" అని తొందరపడ్డవాడిలాగ, తొందరగా ఆమెను చేరుకున్నాడు, స్వంతవస్తువును పట్టుకొనేటంత ధైర్యంగా, ఆమెను రెండు చేతులా పొదివి పట్టుకొని అతిసుందరమైన మౌక్తికానికి ఆశ్రయం యిచ్చిన ఎడంబుగ్గమీద గట్టిగా ముద్దుపెట్టాడు.

ఆర్ద్రంగా కాంతులీనుతున్న ముత్యపు బిందువు తప్తలోహపు తాకిడికి అనామకమై నశించి, బుగ్గకమిలి గుర్తు పడ్డాది.

మరుక్షణం — హవాయి శాండిల్ అతని ఎడం చెంపమీదా కుడిచెంపమీదా టపాటపా ఒక డజనుసార్లు నాట్యం చేసింది.

నిర్ఘాంతపోయాడతను.

"రాస్కెల్! దున్నపోతా! అన్వ్రీఫెలో - గెటౌట్!" అని అరిచి, అలసిపోయింది సరళబాల.

"నే చేసింది నువ్వు కోరిందికాదా!" అన్నట్టు తెల్లబోయి ఇంకా అక్కడే నిలుచున్నాడతను.

"పోతావా లేదా! అడవిజెంతువు! కదలవేం!" అని అరిచింది మళ్లా ఆమె. అరచి మంచంమీద కూర్చోబడిపోయింది.

చెంపలు రెండిట్నీ వొక్కసారే ఒక్క చేత్తోనే సంపర్శం చూసి రాసుకున్నాడతను. ఇది నిజమెలా అయిందో అర్థం గావడంలేదు. అలాగే అటు చూస్తూ వెనకనించి తనని తప్పించుకు వచ్చిన కొత్త మనిషిని చూసి బెదిరి, దూరం జరిగేడు.

ఒచ్చిన మనిషి రవణమూర్తికేసి అరనిముషంపాటు సాలోచనగాచూసి, ఇటు సరళబాల వేపు ఆమెవున్నస్థితి అర్థం చేసుకొనేటంతసేపు చూసి: చిరునవ్వుతో ఆమె దగ్గర కెళ్లాడు.

"బాలా!"

సరళబాల తలెత్తి చూసింది. అతనామెని లేవదీసి దగ్గరిగా తీసుకుని. చిన్నపిల్లకి దెబ్బ తగిలితే పెద్దవాళ్ళు ఆ చోట రాసినట్టు ఆమె బుగ్గమీద ఆమె చెయ్యి తీసేసి తన చేత్తో సన్నంగా నిమురుతూ- "ఏదో-తొందరపడ్డట్టున్నావు-" అన్నాడు లాలనగా.

రవణమూర్తికి ఆ దృశ్యం చూడడానికి ధైర్యం చాలలేదు. నిమిషం క్రితం రుద్రమాంబా భద్రకాళీలాగ విజృంభించి, అర నిమిషంలోగా టన్ను మంచుగడ్డ కరిగినట్లు నీరుగారిపోయిన సరళబాల అతని చేతుల్లో పెంపుడు పావురంలా ముడుచుకుపోవడానికి కారణమేమిటో! అని తెల్లబోతూ చెంపలు రాసుకుంటూ అతను ఇవతలి కొచ్చాడు.

ఎదురుగా సైదారావు వస్తున్నాడు.

"సార్! గుంటూరు పొయ్యే లాస్టు బస్సు పిడుగురాళ్ళకాడ చెడిందట సార్. ఇగనో ఇప్పుడో వస్తుందంట. పోదాంరండి సార్" అన్నాడు సైదారావు ఆమర్దాతో.

"పద" అన్నాడు రవణమూర్తి.

అతనికేమీ అర్థం కాలేదు.

•••

రచయితలకు మనవి

"జ్యోతి"కి రచనలు పంపే వారు అవి నిరాకరింపబడిన పక్షంలో వాటిని త్రిప్పి పంపగోరితే రచనతోపాటు తగినన్ని స్టాంపులను జతచేసి పంపించాలని మనవి. రచనతోపాటు కాక తరువాత స్టాంపులు పంపవద్దని. అట్టివారికి రచనలు త్రిప్పిపంపడం కష్టసాధ్యమని గుర్తించాలని మా విజ్ఞప్తి.

సంసారంలో సరిగమలు

భారంగా, మెల్లగా నడచి వస్తున్న మంజులను కళ్ళు విప్పార్చి చూశాడు గోపాలం.

అడుగులో అడుగు వేసుకుంటూ మంచందగ్గరకు వచ్చింది మంజుల.

"కూర్చో! మంజూ!" తన ప్రక్కనే మంచంమీద చోటు చూపించాడు గోపాలం.

"మీ వంట్లో ఆరోగ్యంగా వుంటున్నదా?" ప్రశ్నించింది మంజుల తన ప్రక్కనే మంచం మీద కూర్చుంటూ.

"నా ఆరోగ్యానికేం విక్షేపంలా వుంది! నీ వంట్లో ఖులాసాగా వుంటున్నదా? ఆమె ముంగురులు నిమురుతూ- ఆప్యాయంగా అడిగాడు గోపాలం.

ఆమె తల వూపింది.

నిన్నుచూసి రెండు నెలలయిందేమో - యిప్పుడు నీకు తొమ్మిదో నెల కదూ!" అడిగాడు గోపాలం - ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"అవును! ఒకవారం రోజులలో.... డెలివరీ అవుతుందని చెప్పింది డాక్టర్!" తలవంచుకుని అన్నది మంజుల.

"ఊఁ! ఈసారి ఎవరని చెప్పిందిట - కూతురా, కొడుకా?"

మూతి విచిత్రంగా ముడిచి - ముసి ముసి నవ్వులు నవ్వుతుంది మంజుల. గోపాలానికి ఆ పోజంటే మహా ఇష్టం!

తన చూపుడు వేలితో ఆమె చుబుకాన్ని పైకెత్తి - ఆమె కాటుక కళ్ళ మీద సున్నితంగా ముద్దుపెట్టుకున్నాడు.

"నాన్నా! నాన్నా! మరే! అంటూ వచ్చాడు రెండో కొడుకు సుబ్బారావు.

వాడివెనకాలే మూడోవాడూ, నాలుగోదీ వచ్చి గోపాలాన్ని చుట్టుముట్టేరు.

మంజుల వేపు ఒకసారి ఇబ్బందిగా చూసి- పిల్లల్ని దగ్గరకు తీసుకున్నాడు గోపాలం. "ఏంరా! తులసి ఏదీ?" అంటూ—

తులసి. గోపాలంకి వున్న నలుగురి సంతానంలోనూ పెద్దది. రెండోవాడు సుబ్బారావ్ మూడోవాడు రాంబాబు, నాలుగోది ఉమ.

"తులసి శర్మగారింట్లో ఆడుకుం

టున్నావే నాన్నా! పీల్చుకొస్తానుండు!" రాంబాబు హడావుడిగా బయటకు వస గెత్తాడు.

విమలని ఒళ్ళోకి తీసుకుని ముద్దులాడేడు గోపాలం. తను తెచ్చిన బిస్కెట్ల పాకెట్ అందించాడు.

"నాన్నా! నాకో!" అన్నాడు రెండోవాడు. అంటూనే విమల చేతిలో వున్న పాకెట్ లాక్కుని పారిపోయాడు.

విమల ఏడుపు లంకించుకున్నది.

"ఉండు విమలా ఏడవకు! నీకా పాకెట్ యిప్పిస్తాగా!" మంజుల, విమలని లాలించింది.

ఇంతలో పెద్ద పిల్ల తులసి. రెండో

సత్యం ముందు వాటి

వాడి కాలర్ పట్టుకుని లాక్కొచ్చింది. "నాన్నా! వీడు చూడు!" అంటూ—

గోపాలం పాకెట్ తీసుకుని- మంజుల చేతికి అందించాడు.

మంజుల బిస్కెట్స్ని నాలుగు భాగాలుచేసి నలుగురికీయిచ్చింది.

బిస్కెట్స్ తీసుకొని పిల్లలు బయటకు వెళ్ళిపోయారు.

మంజులను దీక్షగా చూశాడు గోపాలం.

అందమైన ఆమె బుగ్గలలో పూర్వపు మెరుపులేదు. చక్కటి ఆమె నయనాల క్రింద నల్లని వలయాలు ఏర్పడ్డాయి. ఆమెలో, పెళ్ళయిన క్రొత్తలోవున్న చలాకీ తనం అసలేదు! దానిబదులు ఎక్కడిదో గంభీరత్వం వచ్చిపడింది.

"మంజూ! నా కిదేం నచ్చలేదు!" అన్నాడు గోపాలం వున్నట్టుండి.

"ఏది!" అడిగిందామె వులిక్కిపడుతూ.

"అదే! ముందిది చెప్పు! నీకిప్పుడెన్నేళ్ళు!"

"ఇంకా ముసలిదాన్ని కాలేదులెండి! అయినా శ్రీవారికి అదేం అనుమానం! వస్తున్న నవ్వును- వంటిక్రింద నొక్కిపెడుతూ అన్నది మంజుల.

"అదికాదు- నీవింకా సరిగ్గా పాతికేళ్ళు నిండలేదు. అయినా నలుగురి పిల్లల తల్లి వయ్యావు! నాకు యింకా ముప్పయ్యేళ్ళు రాలేదు. అప్పుడే...." ఆగాడు గోపాలం- ఆమె కళ్ళల్లోకి పూర్వపు వెలుగును వెతుకుతూ.


"ఊఁ!" అన్నది మంజుల ఏమీ అర్థం కాక.

"నే చెప్పేది పూర్తిగా అర్థం చేసుకో మంజూ!
నువ్వు మరీ చిన్నదానివేం కాదు- పైగా చదువుకున్నదానివి...." మంజులచేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు గోపాలం.

ఆమెకంతా అర్థమయింది! కాని- ఏమీ మాట్లాడలేదు.

గోపాలమే మళ్ళీ అన్నాడు.

"యింతటితో పిల్లల్ని ఆపేదాం! ఈసారి కాన్పుకాగానే ఆపరేషన్



చేయించుకో! నిన్న- ఈ వయసు లోనే- నలుగురి పిల్లల తల్లిగా వూహించుకుంటుంటే ఏమిటోగా వుంది. పైగా ఈ కాన్పులతో- నువ్వా నీ ఆరోగ్యం- ఏమవుతుందో చెప్పినా నీ కర్థం కావటంలేదు. యింతటితో ఫుల్‌స్టాప్ పెట్టేద్దాం! ఏం! నాలుగు ప్లస్ వన్- అయిదుగురు పిల్లలు చాలరూ!" లాలింపుగా అన్నాడు గోపాలం.

"నాన్న, అమ్మ అసలేమాత్రం ఒప్పుకోవటంలేదు. వాళ్ళకి యిదో మహాపరాధంలా, ఘోరమైన పాపంలా కనపడుతున్నది. మొన్న నేను మాట అమ్మతో అన్నానని ఆవిడ కళ్ళనీళ్ళు పెట్టుకుంది." ఒక్కక్షణం ఆగి తనే అడిగింది మంగళ "అత్తగారూ, మామగారూ ఏమంటున్నారు!" అని.

"ఏమంటారు! నేను ఆ ఊరికి వెళ్ళినప్పుడల్లా ఇదే ప్రసంగం వచ్చేది. ఈసారికి వద్దులేరా. వచ్చేసారికి చూద్దాంలే అంటాడు నాన్న. అమ్మేమో ఇదంతా మన వినాశానికే వచ్చిందంటుంది.

మనం ముందు, యిద్దరితో ఆపేద్దామనుకున్నాం. మానాన్న బలవంతం మీద మూడు అనుకున్నాం. తరువాత మీ వాళ్ళు అల్లరిచేస్తే నలుగురయారు. ఇప్పుడు అయిదు! ఇంతటితో ఆపక పోతే లాభం లేదు మంజూ! మన ఆరోగ్యం సంగతెలావున్నా ఈ కాల పరిస్థితులను బట్టి - అయిదుగురు పిల్లలను పెంచి, పెద్ద చేయటం, సామాన్యమైన విషయంకాదు! నామాట విను. డెలివరి అవగానే - ఆపరేషన్ చేయించుకో - ఏమీ ప్రమాదముండదు!"....ఆమె చేతిని మృదువుగా నొక్కుతూ అన్నాడు గోపాలం.

"నాకూ అన్నీ తెలుసు! కాని ఏం చేయమంటారు చెప్పండి! ఎవ్వరికీ ఈ విషయం నచ్చలేదు. అమ్మ, నాన్న అత్తగారూ, మామగారు అందరూ కారాలూ, మిరియాలూ నూరుతున్నారు-" తన అసహాయతను వెలిబుచ్చింది మంజుల.

"మంజూ: వాళ్ళు యిప్పుడు ఎన్నన్నా-పిల్లల్ని పోషించవలసింది మనం. తరువాత ఏమనుకొనీ ప్రయోజనం లేదు! బాగా ఆలోచించు!"....

మామగారిని వరండాలో చూసి బయటకు వచ్చాడు గోపాలం.

"ఏమోయ్! ఎప్పుడు రావటం!" అడిగారు మామగారు.

"ఒక అరగంట అయిందండీ! నాకు శెలవు దొరకలేదు-సాయంత్రానికి వెళ్ళిపోవాలి!"

"మీ అమ్మా, నాన్న దగ్గర్నించి వుత్తరాలు వస్తున్నయ్యా!"

"ఊఁ!" అన్నాడు గోపాలం, తల ఆడిస్తూ!

భోజనాలు చేయటం అయిపోయాక పిచ్చాపాటీ మాట్లాడుతున్నప్పుడు అన్నాడు గోపాలం-

"ఈసారి కాన్పు రాగానే - మంజులకు ఆపరేషన్ చేయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం!"

"ఎందుకోయ్! ఐదుగురు పిల్లలకే ఏమంత మించిపోయిందని - అయినా డబ్బులు సంపాదించుకుంటున్నావ్! నీకేమోయ్? ఏదో - అడుక్కుతినే వాళ్ళకి కాని ఫామిలీప్లానింగ్!..."

"లేదు మామగారూ! నేను గట్టిగా నిశ్చయించుకున్నాను, యిక యింతటితో పిల్లలక్కర్లేదని!" మాటిగా అన్నాడు గోపాలం.

ఆయన ఒక్క నిముషం ఏమీ మాట్లాడలేదు.

"అసలు విషయం చెబుతున్నాను వినవోయ్ గోపాలం! పుట్టిన పిల్లను చంపితే ఎంత పాపమో-పుట్టబోయే పిల్లల్ని చంపినా అంతే పాపం! ఘోర నరకం ప్రాప్తిస్తుంది-వాడికి పుట్టగతులుండవ్! ఏ శాస్త్రమూ దీనికి ఒప్పుకోదు!-పిల్లలు భగవంతుని స్వరూపాలోయ్! అటువంటి వాళ్ళని చేతులా

నాశనం చేస్తావా ! అది చాలా తప్పు! నువ్వింకా కుర్రవాడివి - యింకోసారి సరిగ్గా ఆలోచించు !"

"అది కాదండీ! నాకు వచ్చే రెండొందలయాభై జీతంతో - ఇంత మందిలో ..." నణిగాడు గోపాలం.

"ఏమిటోయ్ ! నువ్వు మరీనూ ! నారు పోసినవాడు నీరు పోయక మానడు ! నువ్వు మీ నాన్నకు ఏడో వాడివి ! ఆయన నిన్ను పెంచలేదూ ! యింతవాడ్ని చేయలేదూ ! ఆయనకు మాత్రం ఏముంది కనక ! ఆయనే ఆ రోజు నలుగురితో సరిపెట్టుకుంటే నువ్వేమయే వాడివి? .... అసలావిషయం అనుకోవటం కూడా మంచిదికాదు!" అన్నాడాయన.

గుమ్మంలో నుంచున్న అత్తగారు అందుకున్నది-

ఈమధ్యనే రాజేశ్వరమ్మగారి పెద్ద కూతురు ఆపరేషను చేయించుకుంది. నిద్రపోతూ. ఏం ఆపరేషన్ చేశారో ఏమో పాపం దీపంలాంటి యిల్లాలు. నూరేళ్ళు నిండిపోయాయ్ ! ఎందుకు చెప్పు, లేనిపోని గొడవలు తెచ్చుకోవటం ! సుభద్రమ్మగారి మూడో కూతుర్కీ అంతే..."

"ఊఁ ! చాల్లే ఊరుకో...." చిన్నగా కసిరాడు గోపాలం మామగారు.

గోపాలం ఆలోచనలో పడ్డాడు. ముద్దమందారంలా వుండే మంజుల- కాన్పులతో నీరసించినమంజుల-అతని మస్తిష్కంతో మెదలసాగింది. ఏవో ఒకటి రెండు ఆపరేషన్సు ఫెయిలయితే - అన్నీ ఫెయిలవుతయ్యా ! ఏమో ! ఆపరేషన్ చేయిస్తే మంజుల తనకి దక్కుతుందా ?-భయంతో వణికిపోయాడు గోపాలం.

"మొన్న-మీ అమ్మా నాన్నా ఇక్కడికి వచ్చినప్పుడు కూడా ఈ విషయం మీకు చెప్పా జరిగిందోయ్ గోపాలం. వాళ్ళకి ఏ మాత్రం యిష్టంలేదు. ఇంత మంది యిష్టానికి వ్యతిరేకంగా నడుచుకుంటాననటం భావ్యంకాదు. అంతే కాక కుటుంబ నియంత్రణాన్ని ఏమతమూ, శాస్త్రమూ హర్షించదు !"- సరిగ్గా ఆలోచించుకో ! తొందరపడితే తరువాత విచారించవలసి వస్తుంది !" అన్నాడాయన.

గోపాలానికి ఏం చేయాలో, ఏమనాలో అర్థం కాలేదు.

గదిలోకి వచ్చాడు గోపాలం. పిల్లలంతా ఆడుకోటానికి వెళ్ళారులావుంది. ఆఖరిది విమల మాత్రం మంచంమీద పడుకుని. నిద్రపోతూ వుంది. నిద్రలో అమాయకంగా తనలో తనే నవ్వుకుంటున్నది ఎందుకో. మెరుస్తున్న పచ్చటి బుగ్గల్లోని పసిడి అందం, పసితనం తనని వెక్కిరిస్తున్నట్టు ఫీలయాడు గోపాలం. కూతురు ప్రక్కనే పడుకుని ఆమెమీద చేయివేసి ఆలోచించసాగాడు.

కొంతసేపయిన తరువాత వచ్చింది మంజుల. ఆమె నడకలో తనకు కావ

-లపిన క్రొత్త పెళ్ళికూతురి హొయలు కనిపించలేదు. "ఎందుకు కనుపిస్తుంది?" కసిగా అనుకున్నాడు గోపాలం....


"ఏమిటి? కూతురి మీద ఒక్కసారిగా యింత ప్రేమ వచ్చేసింది. కావలించుకు పడుకున్నారు!" అన్నది మంజుల నవ్వుతూ.

గోపాలం ముఖం నల్లబడింది.

"నేను ఫామిలీప్లానింగ్ అవలంబిద్దామన్నానని-నాకు పిల్లలమీద ప్రేమ లేదనుకున్నావా మంజూ!-నేను మీరనుకునేంత కసాయివాడి నేమీ కాదు - నాకూ ప్రేమించే హృదయముంది-నేను పరిస్థితుల దృష్ట్యా మాట్లాడేనేకాని - పిల్లల మీద ప్రేమ లేక కాదు — "నిష్ఠూరంగా అన్నాడు గోపాలం.

మంజుల కళ్ళల్లో నీళ్ళు తిరిగినయ్!

"ఛా! అదేమి లేదండీ! నేనేదో సరదాకన్నాను! మీ మనసు నాకు తెలీదూ - మిమ్మల్ని నొప్పించాలని నే ననలేదు - "నొచ్చుకున్నది మంజుల.



గోపాలానికి తెలుసు ఆమెది ఎంత సున్నిత హృదయమో-

ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

"మంజూ నేనొక టడుగుతాను - చెబుతావా ?"

ఆమె అతని కళ్ళల్లోకి చూసింది.

"మనం పిల్లల్ని యింతటితో ఆపేయటం నీ కిష్టమేనా ?" సూటిగా అడిగాడు గోపాలం.

"మీ యిష్టమే నా యిష్టం !" అన్నది ముద్దరాలు - ముద్దగా.

"కాదు నీ అభిప్రాయం చెప్పు !"

ఒకసారి భర్తనుచూసి, తలదించుకుంది.

"పిల్లలు కావాలని ఏ తల్లి కోరుకోదూ - అయినా పదిమంది పిల్లల్ని కని, పెంచే తాహతులేక, పదిమందీ "ఆకలో" అని ఆపురాన్పురుమంటుంటే ఏ మాతృమూర్తి సహిస్తుంది. మన సంసారం యిప్పుడు ఏ రకంగా నడుస్తున్నదో నాకు తెలుసు. అందుకే నాకేమీ అభ్యంతరం కనిపించటంలేదు !" - కాని నాన్న కీ అమ్మ కీ అత్తగారికీ - మామగారికీ - అసలు మనవాళ్ళెవరికీ యిష్టంలేదు-అందర్నీ కాదని .... నెమ్మదిగా అన్నది మంజుల.

"అదే నేనూ ఆలోచిస్తున్నాను !" అన్నాడు గోపాలం.

ఉన్నట్టుండి గోపాలం అన్నాడు.

"సరేలే ! యిప్పటినుంచీ మనసులు పాడుచేసుకోవటం ఎందుకు ? తరువాత ఆలోచిద్దాం ! ఇంతకీ మనకి పుట్టబోయే వాడికి పేరేం పెడదాం!" అడిగాడు గోపాలం.

"వాడు, కాదు : మనకి అమ్మాయి పుడుతుంది !" అన్నది మంజుల కవ్విస్తూ.

"సరే ఎవరయితేనేం ! యిప్పుడున్న నలుగురికీ తాతల పేర్లూ, అమ్మమ్మ పేరూ, నాయనమ్మ పేరు పూర్తయినయ్ ! యిక పేరు పెట్టే మనే చుట్టా లెవరూ లేరుకదా !" అడిగాడు గోపాలం నవ్వుతూ.

"ఉన్నా. మనం మంచి పేరు ఆలోచించి పెడదాం లెండి!"

"సరే ! మంచి తెలుగు పేరు చెప్పు - బెంగాలీపేర్లూ అవీ అసలే వద్దు !"

"మీరే చెప్పండి ! నేను సెకండ్ చేస్తాను !"

"వద్దు ! నువ్వే ప్రపోజ్ చేయి-నేనే సెకండ్ చేస్తాను !"

కొంచెం ఆలోచించింది మంజుల.

"సీత !" అన్నది హఠాత్తుగా.

"గుడ్ ! నూటికి నూరుపాళ్ళు తెలుగుపేరు చెప్పావ్. నేనూ ఆ పేరే ఆలోచిస్తున్నాను. ముద్దబంతి పువ్వులోనూ, సంక్రాంతి గొబ్బెమ్మలోనూ హరిదాసు కీర్తనలోనూ వున్నంత తెలుగుతనం వున్న పేరది - నేను సెకండ్ చేయటానికి సిద్ధమే !" నవ్వాడు ఆమె భుజం నొక్కుతూ.

సెలవులేదు కనుక ఆ సాయంత్రమే వెళ్ళిపోయాడు గోపాలం.

తరువాత పదిరోజులకి - తను అన్నట్టుగానే ముద్దబంతి పువ్వులాంటి కూతుర్ని కన్నది మంజుల.

"సీత పుట్టింది !" అనుకున్నారు మిగిలిన పిల్లలు.

గోపాలానికి వుత్తరం వ్రాశారు. పదకొండో రోజుకి ముందే రమ్మని.

పదో రోజు కల్లా అంతా వచ్చారు. కాని గోపాలం రాలేదు.

"అమ్మాయికి ఆపరేషన్ చేయించటం లేదని వ్రాయటం వలన కోపం వచ్చిందేమో అబ్బాయికి" అన్నాడు మామగారు - గోపాలం తండ్రితో.

"ఎంత కోపమొచ్చినా - కనీసం పసిగుడ్డును చూసుకోటానికయినా, రానక్కరలేదుటమ్మా మరీ చోద్యం!" అనుకున్నారు ఆడవాళ్ళు.

పదకొండో రోజుకి కూడా గోపాలం రాలేదు! ఉత్తరం వచ్చింది! బారసాల ఇరవై ఒకటిన చేయమని! అప్పుడు తను వస్తానని వ్రాసాడు.

"గుడ్డిలో మెల్ల" అనుకున్నారు బంధువులు.

ఇరవయ్యో రోజున సాయంత్రానికి వచ్చాడు గోపాలం. అందరి పరామర్శల్నీ అందుకున్నాడు. తన కూతుర్నిచూసి మురిసిపోయాడు. బారసాల జరిగిపోయింది.

ఆ రోజు రాత్రి మంజుల అడిగింది.

"అంతా, వద్దన్నారే అనుకోండి - మీరంత కోపం తెచ్చుకోవాలా!" ఎంత భయపడి చచ్చా ననుకున్నారు. అంతా, అసలు మీరు రారేమో అనుకున్నారు!"

మంజులని పరకాయించి చూశాడు గోపాలం. పచ్చి బాలింతరాలుగానే, మంజుల అందంగా వుందనుకున్నాడు.

"నాకేం కోపం రాలేదు మంజూ! కాని నువ్వేం కోపం తెచ్చుకోనంటే, ఓ విషయం చెబుతాను! చెప్పనా?"

పసిపిల్లకు పాలుపడుతూ, చెప్పమని తలవూపింది, మంజుల.

"మన మధ్యనే ఈ విషయం కొన్ని రోజులు రహస్యంగా వుండాలి సుమా!"

"ఏమిటండీ! అంతభయం!" ముక్కుని వింతగా ముడిచి - నవ్వింది మంజుల.

"చెబుతున్నాను విను మంజూ!- నేను ఈ మధ్యనే ఆపరేషన్ చేయించుకున్నాను- పిల్లలు పుట్టకుండా! నీకు ఆపరేషన్ చేయించటానికి మనవాళ్ళెవరూ ఒప్పుకోవటంలేదు! - పైగా నీకూ ఏదో భయమేసింది!- ఆపరేషన్ చేయించుకోవటం వలననే పదకొండో రోజుకి రాలేకపోయాను. పైకి చెబితే అంతా ఫైరయిపోతారని - బయటకు పొక్కలేదు! ఈ రహస్యం కొన్నాళ్ళు నీలో నాలో మాత్రమే వుండాలిసుమా!- తరువాత నెమ్మదిగా తెలిసినా వాళ్ళే సర్దుకు పోతారు! ఏది ఏమైనా నీ కభ్యంతరం లేదన్నావ్- నాకంతే చాలు - ఏమంటావ్!" అడిగాడు గోపాలం - తన ఎదురుగా వున్న మంజుల మాతృత్వ స్వరూపాన్ని చూస్తూ.

ముందు బిత్తరపోయినా, భర్త చేసిన పనికి- హాయిగా నవ్వేసింది మంజుల.

* * *


అప్పుడే జాయినింగ్ రిపోర్టు సబ్ మిట్ చేసి తన సీటులో కూర్చున్న రఘునాథ్‌కి టేబుల్ మీద ఫైళ్ళు చూడగానే శరీరమంతా ముచ్చెమటలు పట్టింది. అందరూ ఎవరి పనుల్లో వారు నిమగ్నులయ్యారు. తను చెయ్యవలసిన వర్క్ మీద తనకింకా తెలియదు ఆఫీసు వాతావరణాన్ని పరిశీలిస్తూ పదిహేను నిమిషాల పాటు అలాగే వుండిపోయాడు రఘునాథ్.

అతని రూపం రుద్రకాళి అవతారంలా అవుపించింది తనకు.... అప్పుడే తన ఆఫీసు కొలీగ్స్ రావడంతో ఆలోచనలకు స్వస్తి చెప్పవలసి వచ్చింది.... ఆఫీసులో చేయవలసి పని అతను చెప్పేసరికి రఘునాధ్‌కి బోర్ అనిపించింది.... రాను రాను అదే అలవాటు అవుతుందిలే అని సరిపుచ్చుకున్నాడు. ఫైళ్ళు తీసి శ్రీకారం చుట్టి ఏదో వ్రాయటం మొదలుపెట్టాడు....“లంచ్

‘ఆఫీసర్ శరణంగఛ్ఛామి’

మరో ఇరవై మంది స్టాఫ్, యిద్దరు లేడీ టైపిస్టులతోసహా నిశ్శబ్దంగా పనులు చేసుకుంటున్నారు ఎక్కడి దగ్గర నుండి ఏ విధమైన అలజడి రాకపోయేసరికి రఘునాధ్‌కి విసుగనిపించింది. ఆఫీసులో సరదాగా మాట్లాడుకుంటుంటారే? ఎవ్వరినోరూ పెగలడం లేదేం చెప్మా? ఆఫీసరు బహుశా “స్ట్రిక్ట్ పెర్సన్” అయివుంటాడు. అయివుంటాడేమిటి? “స్యూర్లీ స్ట్రిక్ట్ పెర్సన్”. “జాయినింగ్ రిపోర్టు సబ్ మిట్” చెయ్యడానికి అతని గదిలోనికి ప్రవేశించేసరికి తన వైపు ఎలా చూశాడనీ ...మొదలే తన కాళ్ళు ఒణికిపోతున్నాయ్ .. అందులో కనుబొమలు ఎగురవేస్తున్న

టైమ్” కోసం రఘునాధ్ కళ్ళన్నీ చూస్తున్నాయి .... “లంచ్ టైమ్” అయింది.... అందరితో పాటు రఘునాథ్ కూడ “కేంటీన్” కు వెళ్ళి “మీల్స్” తీసుకున్నాడు “కొలీగ్స్” అందరూ తనవైపు చూస్తున్నారుగాని ఒక్కరూ పలకరించి పరిచయం చేసుకోపోవడంతో ఒంటరితనంలో వున్న బాధ అర్థమైంది రఘునాధ్‌కి.... ఎవ్వరైనా తెలిసినవాళ్ళుండి పరిచయం చేసినా బాగుణ్ణు అనిపించింది ... భోజనం అయిన తర్వాత మళ్ళా ఆఫీసువర్క్‌లో మునిగిపోయాడు.... అతికష్టంగా ఆఫీసు గోడగడియారం అయిదు గంటలు కొట్టేసరికి రఘునాథ్‌కి పోయిన ప్రాణం తిరిగి వచ్చి



కూర్మాన వెంకటసుబ్బారావు

నట్లయింది. ఈ మధ్య తను పడుకునే ఆరుగంటల సమయంలోతప్ప మిగతా సమయ-లో తిరుగుతూనే వుండే వాడు. ఈ ఒక్కరోజు ఆఫీసులో కూర్చోవలసి వచ్చేసరికి పంజరంలో బంధించిన చిలుకలా ఫీలయ్యాడు,

ఆఫీసరు కరెక్టుగా అప్పుడే బయటకు వెళ్ళడం, వెళ్తూ వెళ్తూ అందరి వైపు చూడడం రఘునాధ్ గమనించాడు. టైమ్ అయిపోయినా ఆఫీసు వర్క్‌మీదఎంతో "యింటరెస్ట్" వున్న వాళ్ళలా ఎవ్వరూ పనుల్లోనుంచి లేవ లేదు ...ఆసలు బయటపడిన అయిదు నిమిషాలకు "అమ్మయ్య!" అంటూ ఎవరి సీరువాలు వాళ్ళు సర్దుకోవడం మొదలుపెట్టారు. అంతవరకూ ఆ గదిని ఘోషతోనింపి చెవులు చిల్లులు చేసే టైప్ మెషిన్స్ నిశ్శబ్దంగా పూడుకున్నాయి.

ఫ్రెండ్సందరూ మాట్లాడుకోవడం మొదలుపెట్టారు . . ఒక్కొక్కరూ ఒక్కోలా అంటున్నారు ..." ఈ దూర్వాసుడు వున్నంతవరకూ మనకు శాంతి లేదురా భాయ్!"

"ఏం చేస్తాంరా! మన ఖర్మకొద్దీ దొరికాడు. ఎంత చంపుకు తింటు న్నాడురా మనల్ని."

"ఒరేయ్ మనలాంటి వయసులో వున్న కుర్రాళ్ళ ఆనందాన్ని నాశనం చేస్తున్న యీ ముసలి వెధవ ...." "మధ్యలో ఆపేసాడు పద్మనాభంని యిమిటేట్ చేసే ఓ ఫ్రెండ్ కనెక్షన్ అందక . . అందరూ గొల్లున నవ్వారు . వాళ్ళతో శృతి కలిపారు ఆ యిద్దరు లేడీ టైపిస్ట్స్....

వాళ్ళమాటలు వింటూ రఘు తన పని పూర్తిచేసి టైముచూసుకున్నాడు. అయిదుగంటల పదిహేను నిమిషాలైంది . బయలుదేరాడు ... ఎపాయింట్‌మెంట్‌లోజాయిన్ అయిన మొదటిరోజు ఎంత కష్టంగా నడుస్తుందో యీ రోజు అనుభవం నేర్పింది తనకు ... నిన్నటివరకూ వుద్యోగంలేదని విచారించే తను ఇవాల్టితో వుద్యోగం మానివేయాలని

పిస్తోంది... ఒకవారం రోజులు సెలవు పెట్టి ఆఫీసుకు వెళ్ళకుండా వుండి పోయినా బాగుణ్ణు అనిపించింది. అప్పుడే సెలవు పెడితే లీవ్ గ్రాంట్ అవుతుందో లేదో అన్న అపనమ్మకం కలిగింది. "లాడ్జ్"కి చేరుకున్నాడు.... ఆ రోజు రాత్రంతా చికాకుగానే గడి చింది.

రఘునాధ్ ఆఫీసులో జాయిన్ అయి ఏడురోజులైంది.. ఇంతవరకు వర్క్ బాగా చేసుకుపోగలుగుతున్నాను అన్న తృప్తికలిగింది రఘునాధ్‌కి .. ఆ దినం మధ్యాహ్నం పన్నెండు గంటలకు ప్యూన్ తెచ్చియిచ్చిన "మెమో" చూసేసరికి రఘునాధ్ గుండెల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు పరిగెత్తుతున్నట్లనిపించింది. ఒళ్ళంతా కంప మెత్తి చెమట పట్టింది. "షైగాడ్" అప్పుడే "రిమార్క్" అప్రయత్నంగా అతని నోటినుండి మాటలు వెలువడ్డాయి. తను చేసిన తప్పేమిటో తనకు అర్థంకావడంలేదు. ఈ వారం రోజులు తను ఎంతో శ్రమ తీసుకొని పనిచేసుకొని పోతున్నాడు. రఘునాధ్‌కి తల దిమ్మెత్తింది .... మరి పనిచేయ బుద్ధికాలేదు. మెమో యిస్తూండగానే ప్యూన్ చెప్పాడు "సాయంత్రం ఆఫీసు నుండి వెళ్ళిపోయేముందు బాబుగారు ఒకసారి కలవమన్నారని" .... మెమో అందిన రెండురోజుల్లో తగినకారణం కాగితంద్వారా తెలుపమనివుంది. రఘు నాథ్‌కి భయంపట్టుకుంది.

సాయంత్రం అయింది. ఆఫీసరు రమ్మన్న మాటలు గుర్తుకొచ్చింది.

గుండె పట్టుకుంటూవెళ్ళి ఆఫీసరు ఎదుట చేతులు కట్టుకొని నుంచున్నాడు ఒణికేకాళ్ళను అతికష్టంగా సరిచేసుకుంటూ .... కొంతసేపటికి ఆయనే పలకరించాడు.

"మిస్టర్ రఘునాథ్ మీరు క్రొత్తగా అప్పాయింట్ అయ్యారుకదూ !" తన ముఖం చూడకుండానే వచ్చిన ఆ ప్రశ్నకు విస్తుపోయాడు.

"అవునుసార్ !" గొంతు ఒణికింది.

---

* హాలీవుడ్ సినీతార ఒకామె విదేశ పర్యటనకై దరఖాస్తుచేయగా అక్కడున్న గుమాస్తా 'ఫారం' తీసుకుని .

గుమాస్తా : "వృత్తి "?

సినీతార : 'చలన చిత్ర నటి' ని.

గుమాస్తా : "వివాహమైందా " ?

సినీతార : అయింది ! కాబోతున్నది ! !

"మీరు ఆఫీసులో పని సరిగ్గా చేస్తున్నారా ?"

"చేస్తున్నాను" అన్నాడు తనుచేసిన తప్పు తెలియక .... తప్పు తెలిస్తే ఎక్స్క్యూజ్ చెప్పుకునేవాడు.

"ఏమిటి చేస్తున్నారు. మీ పనిలో "నెగ్లిజెన్స్"కనబడుతుంది"...ఆయన కోపంగా చూస్తూ చెప్పసాగాడు .. రెండురోజులక్రితం మీ దగ్గరనుండి వచ్చిన ఫైళ్ళు పంపించమన్న సమయానికి రెండుగంటలు ఆలస్యం అయింది కాకుండా అందులో ఎకౌంట్స్ కూడా సరిగాలేవు. ఒక పేజీలో వ్రాయాల్సింది యింకో పేజీలో వ్రాసారు" అంటూ ఆ ఫైలు తనముందు వేసాడు .

అప్పుడు గుర్తుకొచ్చింది రఘునాధ్కి.... అది నిజమే ! ఆ దినం రెండుగంటలు ఆలస్యం అయింది ఆఫీసుకు వచ్చేసరికి . ఆఫీసరు దగ్గరనుండి పిలుపు రాకపోవడంతో ఆ దినానికి గండం గడిచిందని తృప్తి పడ్డాడు. ఆఫీసుకు ఆలస్యంగా రావడం వలన పని వుండిపోయింది. ఆ గాబరాలో త్వరగా చేయవలసి వచ్చింది. రెండుగంటలు ఎక్కువ తీసుకున్నా కూడా ఎకౌంట్స్ తేలికాలేదు . ఆఫీసరు పట్టుకున్నతప్పు రఘునాధ్కి అర్థమైంది అప్పుడు తెలిసింది ఆఫీసరు ఎంత స్ట్రిక్ట్గా వున్నాడో ... రెండురోజులక్రితం పనిలో తప్పు చేస్తే యీ దినం దానికి రిమార్క్ వచ్చింది.

"సార్ క్షమించండి .... తప్పయిపోయింది .." సిగ్గుగా తలవంచుకొని అన్నాడు తను.

"క్షమించండి"అని తప్పించుకోవడం కాదు ..పని కేర్ఫుల్గా వుండాలి, వెళ్ళండి .అవి సరిచేసుకొని తీసుకురండి" అన్నాడు....

అంతే తను బయటకు వచ్చేసరికి గుండె తనస్థానంలోకి వచ్చినట్లయింది. అందరి ముఖాలు తనవేపట్టి చూస్తున్నాయి. లేడీ టైపిస్ట్సకూడా పనిమానేసి చిరునవ్వులు చిలకరిస్తూ తనవైపే చూడసాగారు. రఘునాధ్కి చాలా కోపంవచ్చింది. తోటి ఉద్యోగికి అపాయం జరిగితే సానుభూతి చూపకుండా నవ్వులు చిలకరిస్తున్నారు....వీళ్ళకు రిమార్కులురావా?"

ఆ ఫైలు తీసుకువెళ్ళి కుర్చీలో కూలబడ్డాడు.

తన మెదడు మళ్లా ఆలోచనలతో నిండిపోయింది ఆఫీసులో అలజడి ఎక్కువవడంతో ఆలోచనలనుండి తేరుకున్నాడు.. ఆఫీసరు వెళ్ళిపోయుంటాడని వూహించి ఫైళ్ళన్నీ బీరువాలో సర్దినడక సాగించాడు.

మిత్రులందరూ అప్పుడే ఆఫీసు నుండి బయటపడ్డారు.

"ఏమండీ రఘునాధ్గారూ !" ఎవరో పిలవడంతో అటువైపుగా తల త్రిప్పాడు....అప్పుడే ఆ గుంపంతా తన దగ్గరికి వచ్చి ఆగింది. ఆ పిలిచిన

తనే అన్నాడు మళ్ళీ "ఈ దినం శుభలేఖ వచ్చిందనుకుంటాను."

తనకేం అర్థంకాలేదు ...మిత్రులందరూ గొల్లున నవ్వారు.

"అదే సార్ రిమార్క్—" ఎవరో వివరించి చెప్పారు.

ఆ మాట వినేసరికి రఘునాధ్ ముఖం కుంచించుకు పోయింది."

"మరేం ఫర్వాలేదు లెండి .. హేళన చేస్తున్నామని మీరేం బాధపడవలసిన అవసరంలేదు. అది మొదటి సారిగా రావడం మామూలే।


వాళ్ళ మాటలు అర్థంకాక తబ్బిబ్బవుతూ చూడసాగాడు.

"సారీ రఘునాధ్‌గారూ మీతో చెప్పాలనుకున్నాం మీకో రిమార్క్ రాబోతుందని ..మాకేం జోస్యం తెలుసు ననుకుంటున్నారా? నోనో, అదేంకాదు.... యీ ఆఫీసులో ఎక్స్‌పీరియన్స్ ఈ ఆఫీసులో జాయిన్ అయిన వారంరోజుల లోపల ఒక రిమార్క్ రావటం మామూలే .ఇంక మీరు అదృష్టవంతులే....మాకైతే రెండు మూడు రోజులకే వచ్చాయి.

రఘునాధ్ గుండె స్థాయికివచ్చింది అంతా విన్నతర్వాత అనుమానంగా అన్నాడు. "మనం తప్పు చేస్తే రిమార్క్ రావడంలో తప్పేముందండి."

"అయితే మీరు నిజంగా తప్పు చేశారా?"

"అవును."



"సరేలెండి....ఇక నుండైనా కోలుకుంటారని చెబుతున్నాం ఈ ఆఫీసరు ఘటికుడు....ఇంకో రిమార్క్‌తో చెప్పా చెయ్యకుండా హూస్ట్ చెయ్యగలడు ...జేస్తాకు కూడ .... అలా అప్పుడే చాలామందికి చేసాడు. అది గమనించుకుంటారనే ఆశిస్తున్నాం.... ఇక మా పరిచయం మీతో కలుగలేదు గనుక మిమ్మల్ని పరిచయం చేసుకుంటాం . తరువాత మీ వివరాలు చెప్పండి...."

ఒకరి కొకరు పరిచయం అయ్యేవరకి చాలా టైమయ్యింది.

అందరూ కలిసి నడక సాగించారు. రఘునాధ్‌కిమాత్రం ఏదోవెలితిగానే వుంది. తనకి వెంగ్గా వెతగ్గాదొరకిన వుద్యోగం యిది. దీన్ని తను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలనుకున్నాడు ఇతే

పోతే తన గతేంకాను. మళ్ళీ యీ జీవితంలోతను వుద్యోగం సంపాదించ గలడా? రఘునాధ్‌కి గుండెదడ పట్టుకుంది. మిత్రులు సలహా యివ్వనే యిచ్చారు. జాగ్రత్తగా వుండదలచుకున్నాడు యికనుండి.

రిమార్కు వచ్చిన మరునటిరోజు నుండి ఆఫీసుపని సక్రమంగా నిర్వర్తించుకు పోతుండేవాడు ఏ లోపం రానివ్వకుండా. ఆఫీసులో మిగతా క్లర్కులు ఆఫీసర్ స్ట్రిక్టు బిహేవియర్‌మీద వ్యాఖ్యానాలిస్తుండేవారు. ఇష్టంలేని వాళ్ళు తిడుతుండేవారు రఘునాధ్ మాత్రం వాళ్ళ మాటలు వినకుండా తన పనేదో తను చేసుకు పోయేవాడు.

రఘునాధ్ ఆఫీసులో క్రొత్తగా ఎప్పాయింట్ అయిన తర్వాత రెండు జీతాలు తీసుకున్నాడు రెండో జీతం తీసుకొని ఎన్నాళ్ళోకాలేదు. ఆఫీసులో చాలామంది పరిచయం అయ్యారు, కాని ఎవ్వరితోనూ ఎక్కువగా ఫ్రెండిప్ పెట్టుకోలేదు. ఆఫీసు విషయాల్లో క్లర్కులకి తనకి పడేది కాదు....ఆఫీసరు లేని సమయాన ఏదో నెపంపెట్టి ఆయన్ని తిట్టేవారు ...రఘునాధ్, అతనూ మనలాంటి వుద్యోగేనని మనకంటే సుపీరియర్ గనుక మనం రెస్పెక్ట్ యివ్వడంలో తప్పు లేదని అతని విషయంలో చెడుగా మాట్లాడం తప్పని చెప్పేవాడు.

మిత్రుల ధోరణికి రఘునాధ్ ధోరణికి వ్యతిరేకత కనబడేది....రఘునాధ్ వాళ్ళ విషయాలు పట్టించుకోక తన పనేదో తను చేసుకు పోతుండేవాడు.

రెండు నెలల పదిహేను రోజుల తర్వాత రఘునాధ్‌కి మరో మెమో వచ్చింది. ఆ మెమో చూచేసరికి రఘునాధ్ గుండె ఆగిపోయింది. కొంత సేపటివరకు ప్రాణం పోయినట్లనిపించింది. తన ప్రాణం మళ్ళాగూటిలోకి వచ్చేసరికి చాలాసేపయింది. "ఈ దెబ్బతో తన వుద్యోగం వూడి పోవడం ఖాయం. తను చేసిన తప్పేమిటో ఎంత బుర్ర పగలకొట్టుకున్నా రఘునాధ్‌కి అర్ధంకాలేదు. ఏదో వుండొచ్చు అనుకున్నాడు ఆఖరికి. మొదటి రిమార్కు వచ్చినప్పటినుండీ తను ఆఫీసులో ఎంతో జాగ్రత్తగా వుంటున్నాడు. ఏ పనిలో కూడా అశ్రద్ధ చూపకుండా ఏరోజు పని ఆరోజు చేసుకుపోతూ అవసరమైతే శలవు రోజుల్లోకూడా వచ్చి పని చేసేవాడు. రఘునాధ్‌కి ఆ మెమో పట్టుకునేసరికి చెయ్యి గజగజ వణికింది. ఆఫీసులో అందరి కళ్ళూ తన చేతిలో మెమోని పరిశీలిస్తున్నాయి. మిత్రులందరూ కళ్ళతోనే సానుభూతి చూపసాగారు. రఘునాధ్‌కి మాత్రం ఏడుపొచ్చినంత పనైంది. మనస్సంతా వికలమై పోయింది.... ఈ ఉద్యోగం దొరకడంతో తను ఎంతో అదృష్టవంతుణ్ణి

అయ్యోఅనుకున్నాడు.... ఇకనుండి తన కుటుంబానికి ఏలోటూ రాదనుకున్నాడు. కాని ఏమిటి? నా గుండెల్లో ఒక బాకులా వచ్చి పడింది... ఛీ! యీ జీవితం వుంటే ఏమిటి? లేకపోతే ఏమిటి? అసలు యీ కాలంలో న్యాయాన్యాయాలు ఎక్కడున్నాయి? నిజంగా తను అంత చెయ్యరాని తప్పేం చేసాడు. ఏనాడైనా ఆఫీసరుని చాటున తిట్టాడా? ఆఫీసులో కూడా తనేం తప్పుపని చెయ్యలేదే? తనకెందుకింత అన్యాయం జరిగింది. తన మీద ఎందుకింత కక్ష కట్టాడా భగవంతుడు. రఘునాథ్ కళ్ళు నీళ్ళ పర్యంతం అయి వర్షించాయి. ఇక తనకు బ్రతుకుబాట లేదు. ఈనీ ప్రపంచంలో మరి జీవించలేడు .. తనుమరి జీవించలేడు. ఈ దినంతో తనజీవితం సరి.

అయిదు గంటలు కొట్టడానికి యింకా అయిదు నిమిషాలు వుంది. మెల్లగా నడుచుకుంటూ ఆఫీసరు గదిలో అడుగుపెట్టాడు. తీరిగా ఆఫీసరు ఏదో వ్రాసుకుంటున్నాడు. ఆ సమయంలో అతన్ని చూస్తుంటే రఘునాథ్ కి హేండ్ గ్రెనేడ్ విసిరి చంపేద్దామనిపించింది.... తపిదీర కత్తితో ఒకపోటు పొడిచి పరారై పోదామనిపించింది. చెయ్యాలి! ఏదో ఒకటి చెయ్యాలి.... ఇన్నాళ్ళు తన స్నేహితులు ఆఫీసులో ఏవేవో మాటలంటుంటే వుద్యోగంలో వచ్చే సాధక బాధకాలు మననంచేసుకుంటూ వూరుకో మనేవాడుతను... మరీనాడేమైంది....

.... తన మీదే పులిలా పడ్డాడు. రఘునాథ్ లో కోపం ఆకాశమంతెత్తుకు ఎగిసింది. దగ్గరలో ఏదైనా మారణాయుధం కనబడితే విసిరి తన కసి తీర్చుకోవాలనుకున్నాడు. కానీ ఏదీ లేదే. రఘునాథ్ కళ్ళు ఎరుపెక్కి తీవ్రంగా జ్వలించాయి. శరీరమంతా వణికిపోసాగింది... పిడికిలి బిగుసుకుంది.

"మిస్టర్ రఘునాథ్, వచ్చావా?"

"అవును సార్" అన్నాడు అప్రయత్నంగా అతను మాట్లాడేసరికి కోపం పటాపంచలై పోయింది.

ఆ తరువాత తను వ్రాసిన రాజీనామా పత్రం ఆయన చేతికి యిచ్చాడు. కళ్ళు చెమ్మగిల్లాయి. బయటకు కనబడకుండా ఒత్తుకొని,

"వస్తాను సార్" అంటూ నిష్ప్రహతో వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

---

* డైరెక్టర్: "మేరీ! నీ కోసం, 'నెప్ట్స' చిత్రంలో 'భలే' పథకం వేస్తున్నా!

మేరీ: "సారీ! ఈ సాయంత్రం నాకు తీరిక లేదు!"



మీ
అందచందాలను
అభివృద్ధి పరచడానికి
Remy
BORATED
TALCUM
POWDER
రెమీ
టాల్కం పౌడర్

ఆఫీసరు అంతా చదువుకున్నాడు.

"మిస్టర్ రఘునాధ్" -పిలుపు విన బడి వెనుదిరిగాడు రఘునాధ్.

"వెళ్ళిపోతున్నారా ?"

"అవును సార్" కంఠం గాద్గది కంగా వుంది.

"ఎక్కడికి వెళ్తారు ?" అతను వేసిన ప్రశ్న రఘునాథ్‌కి ఆశ్చర్యం తోపాటు కోపం తెప్పించింది. తన యిష్టంవచ్చిం దగ్గరికి తను పోతాడు. ఆ సంగతి అడగడానికి ఆయనెవరు ? ఆ మనేం తన జీవితంమీద అధికారం చెలాయిస్తున్నాడా ?

"ఎక్కడి కెళ్తానో తెలియదు సార్ ?"

"నాకు తెలుసు, మీ రెక్కడికి వెళ్తారో ?"

"నో సార్, మీరు తెలుసుకోలేరు." రఘునాథ్ ముఖం స్వేదం వర్షిం చింది. కంఠం తీవ్రంగా వుంది.

"తెలుసుకోగలను. ఇప్పుడు మీరు స్టేషన్‌కు వెళ్ళబోతున్నారు."

"అంత దూరం అవసరం లేదు సార్."

"మరేం చేస్తారు ?"

"సార్ ఈ ప్రపంచం విడిచిపెట్టి పోడానికి ఎన్నో మార్గాలున్నాయి .... కాని యిప్పట్లో న్యాయం, ధర్మం వీటిని వెతుక్కోడానికి సరియైనదారులు లభ్యం కాకుంటున్నాయి. మనుష్యుల్లో మంచి, మానవత్వం నశించి రాక్ష సత్వం ఎక్కువవుతోంది." రఘునాథ్ కంఠంలో ఉద్వేగం హెచ్చయింది

"రఘునాధ్ మీరేమంటున్నారో మీకు తెలుస్తుందా ?"

"తెలిసే అంటున్నాను సార్"

"అయితే మీరనేదేమిటి ? ప్రపం చాన్ని విడిచిపెట్టి వెళ్తానంటున్నా రేమిటి ?"

"అవునుసార్ ! యీ పరిస్థితుల్లో గత్యంతర మేముంది. ఎన్నాళ్ళుండో కాళ్ళు అరిగిపోయేటట్టు ఉద్యోగం కోసం రాత్రి పగలు అనకుండా తిరి గాను. ఈనాటికి నా అదృష్టం బాగుంద నుకున్నాను కాని యింతలో...."

"మిస్టర్ రఘునాథ్‌గారు మీరు పొరబడుతున్నారు ?"

"ఒకప్పుడు అలానే అనుకున్నాను సార్ ..ఈ ప్రపంచంలో అనుభవించ

(చిత్తుగా ట్రాగి)

* మొ. వా : నీ భార్య ఎటువంటిది బ్రదర్ ?

రెం. వా : "ఆమె దేవత. అంతే"

మొ. వా : "అదృష్టవంతుడవు. నా భార్య ఇంకా బ్రతికేవున్నది !"

వలసిన హాయి, ఆనందం ఎంతో ఉందనుకున్నాను. నేటితో అవిలేవనిపిస్తుంది. అవన్నీ అందని ద్రాక్షపళ్ళనిపిస్తుంది"


"రఘునాథ్ మీ మతి స్థిమితం తప్పినట్టుంది ..అలా కూర్చోండి"

"మరెందుకు .వస్తానుసార్"

"నో నో ! కూర్చోండి." రఘునాథ్ కుర్చీలో నిస్సత్తువగా కూలబడ్డాడు ..

"రఘునాథ్ గారూ, జీవితంలోనిరాశ ఎప్పుడు కలుగజేసుకుంటే మనిషి తక్షణమే పతనానికి దారి తీస్తున్నాడని యిట్టే చెప్పవచ్చు. ఎప్పుడూ నిరాశ పడకూడదు. మీకిచ్చిన మెమో చూశారా ? ఇదిగో మీకివ్వవలసిన మెమో ఇది. అదికాదు." అంటూ యింకో కాగితం తీసి యిచ్చాడు.

రఘునాథ్ కి ఆ కాగితం చూసేసరికి ఆశ్చర్యం, ఆనందం బికి వచ్చాయి. ఒక్కసారి తను స్వర్గలోకంలో వున్నట్లనిపించింది.




రఘునాథ్ లో కలిగిన ఆనందం చిరునవ్వు చూసి ఆఫీసరు కళ్ళజోడు సరిచేసుకున్నాడు. తనో నవ్వు నవ్వుకున్నాడు.

"రఘునాథ్ మీకు ప్రమోషన్ యిస్తున్నాం. మీరు ఏడు గంటల ట్రెయిన్ కి విజయవాడ బయలుదేరి వెళ్ళండి."

"సార్ ! ఏమిటి సార్ ? నిజంగా నాకు ప్రమోషన్ యిస్తున్నారా ?" ఆనందం పట్టలేక మళ్ళా అడిగాడు రఘునాథ్.

"అవును....కాని రఘునాథ్ గారు ఒక విషయం గుర్తుంచుకోండి.. .మీకు మొదటిసారిగా రిమార్కు పంపించాము కదూ ! అది మీరు యికముందు కేర్ ఫుల్ గా వుండాలనే . అందులో . మీరు చేసిన తప్పుకూడా అంతగాలేదు. రఘునాథ్ గారూ ఆఫీసరు స్ట్రిక్ట్ గా వుండకపోతే ఆఫీసులో పనులు జరగవు, భవిష్యత్తులో మీరూ ఒక ఆఫీసరు అయితే మీకే తెలుస్తాయి ఆ సాధక బాధలు. పనులు ఎప్పుడూ యింటరెస్ట్ తీసుకొని చెయ్యాలి. అందుకే రిమార్కులు పంపిస్తుంటాం. మీరు బాధ్యతతో చేస్తున్న పని నాకు నచ్చింది. విజయవాడలో ఒక పోస్టు ప్రమోషన్ కి ఖాళీగావుంది. ఈ ఆఫీసులో మీరు తప్పించి పనిలో శ్రద్ధ చూపేవారెవరూ కనబడలేదు నాకు. మీరు మాత్రం ఒక పని చెయ్యావలసి వుంటుంది. మీ స్నేహితుల దగ్గర



యిది రిమార్కుగానే వుంచండి. ఈ సాయంత్రమే మీరు విజయవాడ ట్రైన్ కేచ్ చెయ్యండి. ఇదొక్కటే మీరు నమ్మకంతో చేయవలసిన పని. మీ ప్రమోషన్ విషయం తెలిస్తే అందరూ బాధ పడతారు. వాళ్ళలో ప్రమోషన్ యివ్వాలంటే ఒక్కరి పనీ సేటిస్‌ఫేక్షన్‌గా లేదు ...

"సార్!, చాలా సంతోషంసార్! నా జీవితంలో మరువలేని రోజిది. నిజంగా నాకు ఉద్యోగం పోతుందని మిమ్మల్ని మనసులో ఎంతో చెడ్డగా వూహించుకున్నాను. నన్ను క్షమించండి....మీ మేలు జన్మలో మరువలేను. వస్తాను" అంటూ బయటకు వచ్చి భారంగా వూపిరి తీసుకున్నాడు. రఘునాథ్ ... మిత్రులందరూ తనని చూసి విచారవదనులై వుండడం రఘునాథ్ ప్రమోషన్ తెచ్చిన రిస్కుకి చాలాబాధపడ్డాడు. ఈ విషయం తన స్నేహితులతో చెప్పాలని వుంది కానీ ఆఫీసరుగారు పెట్టిన రిస్కు తనని నడిసముద్రంలో నావలా వించో పెట్టింది.... రఘునాథ్ తన మిత్రుల వైపు చూస్తూ తనూ బేలముఖం వేశాడు.



సీరియల్

రేపటి మనుష్యులు

శ్రీసుధా

(గత సంచిక తరువాయి)

స్వసుఖం అనేది చెయ్యి జారిపోతోందని తెలిసినప్పుడు ప్రతీ మనిషి అది నిలబెట్టుకుందుకు కాస్తో కూస్తో అధికంగానే ప్రయత్నం చేస్తాడు. ఆ ప్రయత్నం ఫలించేవరకూ దారిలో యెదురయ్యే సంఘటల్నీ మనుష్యుల్నీకూడా చిన్నచూపు చూడ్డం జరిగితీరుతుంది

అరుంధతికి యిటు స్వసుఖం దాన్ని అంటిపెట్టుకునివున్న తన బ్రతుకూ జ్ఞాపకంవచ్చి దాన్ని యెలాగైనా నిలబెట్టుకోవాలన్నె తీవ్రమైన కోరిక పుట్టింది. అందుకే పుట్టింటికి ప్రయాణం అయి వచ్చింది.

లలితమ్మగారు కూతురూ, మనవరాలి రాకతో పుబ్బితబ్బిబ్బయిపోయింది.

"మీ అత్తగారు పంపించిందే! నువ్వు మొన్నరాత్రి కలలోకి వచ్చావు. వుత్తరం వ్రాయమని మీ నాన్నగార్ని పోరుతూనే వున్నాను. దేవుడు విన్నే తీసుకువచ్చాడు."

"చూడాలనిపించింది. అందుకే మీకెవరికీ తీరకపోయినా నేనే వచ్చాను" అంది తులసిని చూస్తూ.

"మీ అత్తగారూ, బావా, దుర్గా అంతాకులాసాగావున్నారాఅక్కయ్యా" అంది తులసి.

"ఆ.... కులాసాలే మా బ్రతుకులకి" అంది వ్యంగ్యంగా....

తులసికి మరి ప్రశ్న దొరకలేదు.

భుజంగరావుగారు అరుంధతిని పలకరించాడు.

"నీ ఆరోగ్యం యెలా వుందమ్మా"....

"నీరసం అలాగేవుంది నాన్నా.... వాళ్ళ సంగతి నీకు తెలిసిందేకదా"

"అదికాదు. అతను ఆపరేషన్ మాటేమన్నా యెత్తుతున్నాడా ?"

వుక్రోషం, దుఃఖం ఆపుకోలేక "ఆయనకా వుద్దేశంలేదునాన్నా" బావురు మంది, అరుంధతి.

"అదేమిటి, అరుంధతీ"

"మరి రేపు యేం వొచ్చినా నీ ప్రాణానికే కదా" తల్లి అంది.

"నిజం చెప్పు అమ్మా, నా ప్రాణం పోతే యెవరికి కావాలి ?"

"నీ వరస బావుంది....యేమిటే ఆ మాటలు..."

"చెల్లెలిపెళ్ళి మొదటి కొచ్చిందని ఆయనా, శేషుకు చేసుకోమన్నారని ఆవిడా, నన్నీవిధంగా సాధిస్తున్నారు, నాన్నా."

"అదేమిటి?"

అరుంధతి యేడుస్తూ అంతాచెప్పి నెలలుగా తనలో నిద్రపోతున్న విష యాల్ని విడమర్చి చెప్పింది.

"దుర్గకేం లోటని...శేషు చేసుకో కూడదూ ? చెప్పుడు మాటలు విని వాడలా తయారయ్యాడు .... వాడికి మీరైనా చెప్పరు. పైగా వాడి వెనకే గుసగుసలు. వాడికి యిదివరకు యిష్టమే అయ్యింది, మరి"....

తులసి అక్కగారి మాటలకు వులిక్కిపడింది. భార్యాభర్త లిద్దరూ వింతగా చూశారు.

"అదేంమాటే మనకిష్టంలేదన్నాం, అంతేగా...."

"నీ ధోరణి నాకర్థంకాలేదు, అక్కయ్యా ... యిందులో వాళ్ళు చెప్పిపెట్టేది యేముంది" అంది తులసి.

"యేముందా ?" అని అరుంధతి సూటిగా ప్రశ్నించింది .... కానీ యేమనుకుందో అక్కడినుంచి లేచి వెళ్ళిపోయింది

శేషు యింట్లోకి అడుగుపెడుతూనే పిల్లల్నిచూసి "అక్కయ్యొచ్చింది కాబోలు" అనుకున్నాడు.

"వాసే నాగూ, ప్రభా" అంటూ పిలిచాడు.

"ప్రభావతీ"అంటూ వాకిట్లోకి వచ్చిన అరుంధతి శేషునిచూసి మన సులో తుమ్మముళ్ళు ప్రవహిస్తోన్నట్లు బాధపడింది.

"యెప్పుడు వస్తా అక్కయ్యా?,"

"మధ్యాహ్నం వచ్చాంరా" అంది.

మరునాడు పదకొండు గంటలకు గాఅరుంధతి శేషుతో యేకాంతంగావి మాట్లాడే అవకాశంరాలేదు. భుజంగ రావుగారు పూళ్ళోకీ, తులసి ఆఫీసుకూ వెళ్ళిపోయారు. లలితమ్మగారు పిల్లలకు వంటింట్లో అన్నం పెడుతోంది.

"నేను చచ్చిపోతానా?, బ్రతకను" అంది.

శేషు అరుంధతివైపు వింతగా చూశాడు.

తన భర్త గురించి చెప్పి, ఆ పైన

అత్తగారు అనే మాటల్ని విడమర్చి చెప్పింది.

అంతా విని "సీ ఆరోగ్యం వాళ్ళకూ ముఖ్యమే కదా" అన్నాడు.

"ముందు దుర్గ పెళ్ళి..."

దుర్గ. అవును. దుర్గ పెళ్ళి జరగాలి. దుర్గ గురించి యెప్పుడు ఆలోచించినా అది శలికగా మొదలయి యెటూ తెగక శిలగా యెదిగి పోతూనే వుంటుంది ....

"కట్నం యివ్వందే పెళ్ళి యెవరు చేసుకుంటారు. అదీ ఈ రోజుల్లో. యేదో మీ యింట్లో పడెయ్యాలను కున్నాను" అని ఆగి "యేరా, నిజంగా దుర్గంటే నీకు యిష్టంలేదూ?" అంది అనుమానంగా చూస్తూ

దుర్గ తనకు నచ్చడం అక్కయ్య యెలా వూహించింది ? ? యివన్నీ దుర్గ చెప్పిన మాటల ప్రభావమా ? ? వెంకాయమ్మగారి వుద్దేశాలా ? ? లేక స్వయంగా అక్కయ్యలో జనించిన వూహల రూపురేఖలో తెలియదు శేషుకు.

అరుంధతే అంది "నాకు తెలుసు .... నీకు దుర్గంటే యిష్టమని....కానీ రాజశేఖరంగారి డబ్బు చూసి, ఆయన కూతుర్ని చేసుకోవా లనుకుంటున్నావు "

శేషుకు నెత్తిమీద అగ్నిశిఖరం కూలినట్టయింది. "అక్కయ్యా" అనగల్గాడు. అంతే.

"అవునురా. తులసి పెళ్ళి అవదేమో నని రాజలక్ష్మిని చేసుకోవడం. ఆయన గారిచ్చిన కట్నంతో తులసిని వదుల్చుకోవచ్చునేకదా."

"కాదు .."

"అవును. మేం అయితే కట్నం యివ్వలేంగా."

"అదేం కాదే -"


అరుంధతి మాత్రం తన మాటలు తమ్ముడిమీద పనిచేస్తున్న వని చేరాయో చూస్తూ "ఈ పరిస్థితిలో నా బ్రతుకు యెవరికి కావాలి" అంది నిరాశగా.

• • •

వెంకాయమ్మగారూ, రామారావూ అరుంధతిని యే విధంగా తమకు ప్రత్యర్థిగా నుపయోగించుకుంటున్నారో వూహించేటప్పటికి అల్లుడి మొండి తనంమీద, తన అసహాయతమీద అసహ్యం పుట్టడం మొదలు పెట్టింది, భుజంగరావుగారికి.

దుర్గ గురించి ఆ మనసకేం భేదాభిప్రాయం లేదు. కుంటమార్పుసంబంధం నచ్చకపోవడం, పైగా గతాన్ని జ్ఞాపకంచేసి శంకల్ని సృష్టించడం మొదలుపెట్టి - తనకు తెలియకుండానే వ్యతిరేకించాడు. ఆ రోజు వెంకాయమ్మగారితో అదే చెప్పాడుకూడా.

అలాంటిది ఈ శేషు పెళ్ళితో అరుంధతి బ్రతుకు అల్లుకుని, వుండడం భార్య దుఃఖపుమాటలు, అరుంధతి



చెప్పిన రాజశేఖరంగారి అమ్మాయి - శంగతి, అన్నీ కలిసి ఆయన్ని చిత్తు చెయ్యడం మొదలుపెట్టాయి.

అతి తేలికగా పరిష్కరించగలిగిన శేషు పెళ్ళి, పరిష్కరించడానికి దారి కూడా తోచని తులసి పెళ్ళి యెలా

జరుగుతాయో అర్థంకాలేదు. రాజ శేఖరంగారి వూహాచిత్రం కొత్తగా గుండెల్లో ప్రవేశించి పాత భావాలన్నీ చెరిపివెయ్యడం మొదలు పెట్టింది.

"యిప్పుడెలా?" అంది లలితమ్మ గారు.

"అరుంధతి మాటలేమిటో నాకర్థం కావడంలేదు."

"అలా అంటే యెలా."

"యేదో చెయ్యాచ్చు" అన్నాడు విసుగ్గా.

అరుంధతి శేషుని యెలా రకరకాలుగా ప్రశ్నించి వేధించిందో అంతలా తులసినీ వేపుకుతింది.

తులసికి మొదట అక్కయ్య యివన్నీ యెందుకు చెబుతోందో అర్థం కాలేదు. సానుభూతిపరంగా మొదలయిన మాటలు నిమ్మదిగా కన్నీటిని దాటి యెత్తిపొడుపులోకి జారిపోయాయి.

తులసి అరుంధతి మాటలన్నీ మననం చేసుకుని కళ్ళుతెరిచి చూడ్డం తప్పించి యేం చెయ్యలేకపోయింది. శేషుకి దుర్గనివ్వడం తనకిష్టంలేనట్టు పదేపదే అరుంధతి పరోక్షంగా యెత్తి చూపించడంతో యెడారిలో మనిషిలా బిత్తరపడసాగింది.

నిజానికి తనకు దుర్గపట్ల అయిష్టత లేదు. స్వంతంకోసమే ఖచ్చితమైననిర్ణయాలులేని తను శేషు భవిష్యత్ తీర్చి దిద్దడానికి నడుంకట్టుకోలేదు. వున్నదే దయినా వాడు రక్తం పంచుకు పుట్టిన తమ్ముడు మూలంగా వాడు సుఖపడాలనే ఆశ...

కానీ ఆ సాయంకాలం తను శేషు పక్కన రాజలక్ష్మిని చూసింది. తిరిగి విడిగా ఆ అమ్మాయిని చూసినా ఆ అమ్మాయి కళ్ళలో ఏకత్వంకంటే అనేకత్వమే కన్పించింది. వాళ్ళిద్దరి రూపాలూ తనలో యింకా ముద్ర వేసుకుని వుండడం మూలంగా వాళ్ళు భార్యాభర్తలు కావాలని కోరుకుంది. తనది వింత కోరిక అయినా అందులో తప్పేంలేదేమో... దుర్గని వదినగా తిరస్కరించడంలో తన స్వార్థం వుందని అక్కయ్య యెలా అను కుంటోంది. దుర్గని వాదనమని శేషుతో, యెవరితోనూ కూడా తను అనలేదే.... మొన్నటికి మొన్న యేం జరిగింది. శేషుకు పెళ్ళివారు రాలేదా? అయితే గోపాలరావుగారి అమ్మాయిని తన కోసం పెళ్ళి చేసుకోనవసరంలేదని శేషుతోనూ, వాడి మెడకు అయిష్టంగా యెవర్నీ కట్టబెట్టవద్దని తల్లిదండ్రులతోనూ చెప్పగల్గితే, తనని యేవిధంగా అర్థం చేసుకుంటారు, అందరూ....

అలా ఆలోచిస్తూన్నకొద్దీ పరిస్థితులు తనని యినుక చట్రంలో బిగించి భయపెడుతోన్నట్టుగావుంది. సంయమనం కుదరని సంశయాలతో వూగిసలాడి, తుదిగా లేచి శేషు గది వైపు వెళ్ళింది.


కానీ గుమ్మం యివతలినుంచే శేషు

నిద్రపోతూ కన్పించడంతో ఆమె బరువుగా నిట్టూర్చి తిరిగి తనగదిలోకి వెళ్ళిపోయింది.

• • •

ఒక విద్యార్థుల ఆందోళన సందర్భంగా 4 స్టేషన్లు, 10 బస్సులు, ఒక రైలు బండీ నష్టపోయాయనుకోండి.

అలాంటివి 15 ఆందోళనలు జరిగితే ఆయా నష్టాలు ఎన్నవుతాయిరా ?



21

జీవిత ప్రవేశ ద్వారానికి ఆలంబన అయిన గడియ అమర్చుకోడం లాంటిది వుద్యోగార్హత. తలుపులు గాలికి వూగిసలాడుతూ, జాగరూకత అనేది లేకుండా వుండడాన్ని యెవరూ ఆమోదించరు. ఆపైన తిరిగి ఆ జీవితానికి నగిషీలు దిద్దుకోవడంకోసం వివాహం. అలా పెద్దదయిన భవంతిలో పిల్లలు, మనుమలు, రక్తసంబంధీకులు, స్నేహితులు, ముచ్చట్లు, శుభకార్యాలు, యెన్నో, యెన్నెన్నో .

హైదరాబాద్‌నుంచి వుద్యోగానికి "ఇంటర్వ్యూ కాల్" రావడం నిజంగా తనకో అగ్నిపరీక్షే అనుకున్నాడు శేషు. రైల్లో కూర్చుని పరీక్షలు వ్రాసి ఫలితాలు తెలియకుండానే వుద్యోగం రాబోతున్నందుకు. మరో సమయంలో అయితే తనకెంతో ఆనందానిచ్చేదే. హైదరాబాద్‌లోనే రాజశేఖరంగారూ, రాజలక్ష్మి వున్నారన్నవూహ భయంతో విలవిల్లాడుతోంది తప్ప తలెత్తి ధైర్యంగా నిలబడ్డంలేదు.

మనసులో అర్థంలేని భయాలను ఎటువైపు నుంచి యెదుర్కొంటే యీ సమస్యని గడ్డిపోచగా చూడ్డంచేతనవుతుందో తెలియదు.

శేషు నాంపల్లి స్టేషన్‌లో దిగేసరికి గోవిందరావు చెయ్యి వూపుతూ ఎదురొచ్చాడు ... గోవిందరావు అప్పటికే తల్లితో కలిసి హైదరాబాద్‌లో వుంటున్నాడు.

"నా టెలిగ్రాం అందిందిరా ?"

"అందుకోబట్టే నిన్ను కలుసుకున్నారా- పద."

స్టేషన్ బయటకు రాగానే గోవిందరావు రిక్షా మాట్లాడి "పంజగుట్టా. పూపర్ బస్తీ పోనివ్వు" అన్నాడు.

"హైదరాబాద్‌ని మర్చిపోయావా ?"

"లేదురా .... యెలా సాధ్యం" అన్నాడు. గత సంవత్సరం భాగ్యనగరంలో గడిపిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ.

"అదిగో రవీంద్రభారతి . మనం హైదరాబాద్ వచ్చి నాటకం ఆడాలని కలలుకన్న థియేటర్.

రవీంద్ర భారతిని చూస్తుంటే ఆలోచనలు రెండు సంవత్సరాల చిన్న వయ్యాయి...."ఆ ..." అన్నాడు

యేదో గుర్తు చేసుకుని చెప్పబోతూ గోవిందరావు.

"యేమిటి ?"

"ఒరేయ్ వుద్యోగం వస్తోంది.... మరి పెళ్ళిమాట" అన్నాడు.

శేషు దానికి జవాబు చెప్పలేదు.

"యింట్లో యేం హడావిడి లేదా ?"

"లేకేంలే ."

"అవునూ, మీ అక్కయ్యకు"

"యింకా యేమీ కుదరలేదు."

ఎర్రమంజిల్ అఫీషియల్ క్వార్టర్స్ దాటిన తరువాత పక్కనుంచి కంకర రోడ్డు విడిపోయింది.

ముందు మల్లె పందిరి . లోపల చిన్న యిల్లు .

గోవిందరావు తల్లి శేషు యోగ క్షేమాలు అడిగి ఆ తరువాత కాఫీలు కలిపి యిద్దరికీ యిచ్చింది. గంట తరువాత భోజనాలు చేశారు.

"ఇంటర్వ్యూ రేపురా" అన్నాడు శేషు.

దానికి జవాబు చెప్పకుండా "అలా వెళ్ళొద్దామా ?" గోవిందరావు అడిగాడు

"యెండలో యెక్కడికి ?"

"హిమాయత్ నగర్."

శేషు తలవంచుకున్నాడు.

"నాకెలా తెల్సిందనుకున్నావా ? తెలుసురా. రాజశేఖరంగారు వోరోజు

కన్పించారు." ఆగి తిరిగి చెప్పడం మొదలుపెట్టాడు.

"శేషూ, రాజలక్ష్మి ఎం. ఏ. చదువుతుందిట, నిజమేనా ?"

"నాకు తెలియదు. ."ఆశ్చర్యాన్నీ ఆ వెనుక మగతనీ కప్పిపుచ్చుకుంటూ.

"ఆవిడ ఎం. ఏ. చదవడం, నువ్వు వుద్యోగం చెయ్యడం రెండూ కూడా నా ఆలోచనకి అందడంలేదు నిజం చెప్పరా ? యేం జరిగిందేమిటి ?"

"యేం చెప్పను ?"

"నేనే మనుకున్నానో తెలుసా నువ్వు ఇంటయ్యాక పేరు పెట్టుకుని ఈ వూరు ట్రిప్ వేసుకున్నావనుకున్నా. యీ వుద్యోగం ప్రయత్నం, కథ విడమర్చి చెప్పు...."

"నిజంగా నే వచ్చింది వుద్యోగం కూరించే."

"మరి...." ఆగిపోయాడు గోవింద రావు.

గోవిందరావు శేషు మొహంలో వూహలు తిరుగుతూ వుండడం, చిన్న రకం మగత ఆవహించినట్టు ప్రవర్తించడం, వచ్చినప్పటినుంచీ చూస్తూనే వున్నాడు.

శేషు కూడా గోవిందరావుకు తనలో రేగుతున్న జ్వాలలు యెలా బహిర్గతంచేసి చూపాలో తెలియకా, వాడు అడిగితే యెలా చెప్పాలో తెలియక మధనపడుతున్నాడు.

"శేషూ మన కేశవమూర్తి ఫ్యామిలీతో యిక్కడే వుంటున్నాడు.... సుల్తాన్ బజారులో క్లాత్ షాప్ పెట్టాడు. వ్యాపారం కూడా ప్రోగ్రెసివ్ గా వుంది...."

"నిజమా" అన్నాడు ఆశ్చర్యంగా శేషు.

"పెళ్ళికూడా చేసుకున్నాడు" అంటూ మొదలుపెట్టి - కేశవమూర్తి కాకినాడనుంచి బయలుదేరిన తరువాత జరిగిన విషయాలు చెప్పాడు. తర్వాత "నీకు జరిగిన విషయాలన్నీ చెప్పమన్నాడు. చెప్పాను" అన్నాడు.

"యీ రోజుకైనా సుఖపడగల్గాడు, చాలు" అన్నాడు శేషు.

ఆ తరువాత ఆలోచిస్తే- తను సుఖపడలేకపోయినందుకు, సుఖాలకు దూరంగా జరిగిపోతోన్నందుకు అలా అనగల్గానా అనిపించసాగింది

"పద- ముందు హిమాయత్‌నగర్ వెళ్ళి, అక్కడినుంచి కేశవమూర్తిని కలుద్దాం అన్నాడు గోవిందరావు.

• • •

లక్‌డీకాపూల్ బస్‌స్టాప్‌లో దిగాలుగా నుంచున్న శేషుని చూసి "రాజధాని నీకు నచ్చలేదా యేమిటి" అన్నాడు గోవిందరావు.

అంతా గోల, చీదరగావుంది...."

"మనసు ప్రశాంతంగా లేకపోతే అలాగే వుంటుంది. "గోవిందరావు ఛలోక్తిగా అన్నాడు. దూరం నుంచి

వస్తున్న బస్ కన్పించింది. హిమాయత్ నగర్‌లో బస్‌దిగి ముందుదారి చూపిస్తున్న గోవిందరావు వెనకే శేషు మౌనంగా నడుస్తున్నాడు.

వో డాబా యింటిలోకి - కాళ్ళు వెనకాడుతూంటే, రెండు నెలలనాటి సంతోష తరంగాలకు బదులుగా గుబులు ఆవరిస్తూంటే - కొత్తమనిషిలా ప్రవేశించాడు శేషు . లోపల వాకిట్లో యిద్దరు తెలియని వ్యక్తులు కూర్చున్నారు. యిద్దరిలో వొకాయనకు రాజశేఖరంగారి వయసుంటుంది. మరొకతను యువకుడు. లోపలినుంచి వస్తూ రాజశేఖరంగారు శేషుని చూసి ఆశ్చర్యపడి ఆ తరువాత కంగారునుంచి తేరుకుందుకు ప్రయత్నం చేస్తూనే

"యిదేనా రావడం" అన్నాడు.

"అవునండీ"

"శేషు యింటర్వ్యూకు వచ్చాడు సార్" గోవిందరావు చెప్పాడు.

రాజశేఖరంగారు అపరిచిత వ్యక్తులకు గోవిందరావునూ, శేషునీ పరిచయంచేసి

"కాకినాడలో మాకు బాగా తెలిసిన వాళ్ళు అన్నాడు.

"ఇతను మా యింట్లో వుండి చదుకునేవాడు" శేషు గురించి చెప్పి తిరిగి గోవిందరావుతో "ఈయన బలరామమూర్తిగారు .. ఈ వూళ్ళోనే వుంటున్నారు. అతను రంగారావు, వారబ్బాయి. ."

శేషుకు వాతావరణం అంతా కొత్తగా వుంది ..

గోవిందరావు "పాప కులాసాగా వుందా సార్" అడిగాడు.

బలరామమూర్తిగారు తనలో తానుగా అన్నాడు....

"మరి మేం వెడతామండీ" అని. అప్పుడే లోపలనుంచి కుమారి వచ్చి

శేషని చూసి కొత్తతో తండ్రి ఒళ్ళో ఇమిడిపోయింది.

"ఏం కోడలా, మా యింటికి వస్తావా" బలరామమూర్తి నవ్వుతూ అడిగాడు.

రానన్నట్టు తలూపింది.

శేషు నిమ్మదిగా "చదువు కుంటు న్నావా ?" అని అడిగితే తలూపింది.

యింతలో రంగారావు లేచి నిల బడ్డంతో రాజశేఖరంగారుకూడా లేచి బలరామమూర్తితో .... "తిరిగి కలుస్తానండీ" అన్నాడు.

"అలాగే"

రాజశేఖరంగారు వారిద్దర్నీ వీధి వరకు సాగనంపి వచ్చారు.

"శేషూ యింటి దగ్గర అంతా కులాసా ?"

శేషు తలూపాడు.

"కుమారీ అక్కతో చెప్పు, కాఫీలు కలపమని" కుమారి లోపలకు వెళ్ళింది. గోవిందరావు బలరామమూర్తిగారిని ఎక్కడ చూశానా అని గుర్తు చేసు కుంటున్నాడు ..శేషు మౌనంగా ఆలో చిస్తున్నాడు....

కుమారి లోపలి నుంచి కాఫీలు తీసుకువచ్చి బెరుకుగా శేషుకు, గోవిందరావుకు యిచ్చింది....

రాజశేఖరంగారు నవ్వుతూ "మామ య్యని మర్చిపోయావా ?" అన్నారు.

"లేదు"

"నాతో పిఠాపురం వస్తావా" అన్నాడు శేషు నవ్వే ప్రయత్నంలో.

"నేను అక్కయ్యతో మద్రాసు వెడతాను" అంది చటుక్కున కుమారి.

శేషు గుండె గతుక్కుమంది. "కోడలా" అని పిల్చిన బలరామమూర్తి గారూ, రంగారావూ కళ్ళముందు కన్పిం చారు. తను రాజలక్ష్మిని కావాలని దూరం చేసుకున్నాడా ? లేక రాజ లక్ష్మే తనకు దూరమవుతోందా ?? యీ దూరం పెరగడం సహజం అయి నట్టుగా, నిజంగా తోస్తోంది తనకు.... యెందుచేత ???

రాజశేఖరంగారు శేషుని చూసి నప్పటినుంచి తప్పు చేసినట్టు కుదించు కుపోతున్నాడు. బలరామమూర్తిగారిని సంబంధం గురించి ఆహ్వానించిన రోజు నుంచీ తను చెయ్యకూడని పని చేస్తోన్నట్టే బాధపడసాగాడు. ఆఖరి వరకు రాజలక్ష్మికి యెలా చెప్పాలో తెలియలేదు....

వోరకమైన బాధను మర్చిపోవా లంటే మరింత బాధకరమైన సంఘట నతోనే అధితాత్కాలిక శాంతి నిస్తుం దనే తన సిద్ధాంతం రుజువవుతోంది.

అలాగని కూతురు పెళ్ళి జరగ కుండా అపలేడు — అందుకే ఇదంతా జరిగింది .... యేడాదిగా వూహించిన దంతా కళ్ళముందు కరిగి చెరిగి పోతూంటే ఏం చెయ్యలేకపోయాడు.

తెల్లవారితే పెళ్ళివారు రాబోతున్న

విషయం రాజలక్ష్మికి చీకటి పడు తూంటే చెప్పాడు.

అటుగా తిరిగి పని చేసుకుంటున్న రాజలక్ష్మి తండ్రి మాట విని దడుసు కున్నట్టు వులిక్కిపడింది. తను చూశాడు—

"చూడు గోవిందరావు — నా కెవ రున్నారు చెప్పు .... ఈ ప్రాణం యెప్పుడు పోతుందో తెలియదు, వాళ్ళ కేం చెయ్యకుండా అలాగే వదిలితే నా ఆత్మ — "బాధ రగిలి మాటను అపుజేసి తిరిగి అన్నాడు ....రంగారావు నీకు తెలుసా—" "ఆ" అన్నాడు. బలరామమూర్తిగారు వుయ్యూరులో వుండటం, అప్పట్లో తమ పినతండ్రిగారి కూతురును, రంగారావుకు ఇవ్వాలను కోవడం, కట్నం దగ్గర కుదరక పోవటం జరిగిన విషయాలు సాదాగా చెప్తున్నాడు గోవిందరావు.

శేషు తను ఏం చెయ్యలేక వినడం

చేస్తున్నాడు. గోవిందరావు శేషుని చూచి "మనం వెడదామా" అన్నాడు.

"ఆ"

"యింకా వుంటావా ?" రాజశేఖరంగారు శేషుని అడిగాడు....

"లేదండీ రేపు సాయంకాలానికే వెడదామనుకుంటున్నాను...."

రాజశేఖరంగారు వీధి వరకు వచ్చి, "వుంటాను మరి" అని చెప్పి లోపలికి వెళ్ళిపోయాడు. వెళ్ళిన రాజశేఖరం లోనూ. పక్కన నడుస్తున్న శేషూ లోనూ కదులాడే పరిణామాల్ని పసిగట్టి గోవిందరావు జరిగింది అర్ధం చేసుకోలేకా, అర్ధమయినది ఆలోచనలకు అందకా తికమక చేస్తూంటే శేషే అన్నాడు.

"పద కాఫీ తాగుదాం" అని.

కాఫీ అయిన తర్వాత గోవిందరావు బల్లమీద చేత్తో గ్రాస్తూ.

"యేమిట్రా శేషూ ఇదంతా" అని అడిగాడు.

"ఏం చెప్పను"....

"అసలు జరిగింది చెప్పరా .... మధ్యన నాకు తల తిరుగుతోంది."

కోపంగా అన్న జాలిలోకి జారింది అతని స్వరం

శేషు చాలా వరకూ జరిగినదీ, జరుగుతోన్నదీ చెప్పి ...

"యిదిరా నాస్థితి—మనుష్యులా, భగవంతుణ్ణా యెవర్ని నిందించమంటావు...."

"బావుందిరా, ఇవన్నీ రాజశేఖరంగారికి తెలుసా ?"

"తెలుసు"

"నమ్మగల్గారంటావా"

"కేశవమూర్తి చెప్పాడని ఆయనే అన్నారు . అంత వరకూ నాకు తెలుసు యిక దుర్గకూ, నాకూ వున్న పరిచయం గురించి యే విధంగానైనా అనుకొని వుండవచ్చు . "

"నీ మొహంలా వుంది . కనీసం రాజలక్ష్మికికూడా నిజం తెలియదా?

"తెలియవచ్చు. తెలియకపోవచ్చు"

"ఆ అమ్మాయికి యెందుకు చెప్పలేకపోయావు నువ్వు ?"

"యెలా చెప్పను. నన్ను నమ్మమనా. దుర్గకూ నాకు చుట్టరికంతప్పించి మా మధ్య యే సంబంధం లేదనా?" శేషు ఆగి "నా కా అవకాశంరాలేదు. అ తరవాతే వాళ్ళిక్కడకు వచ్చేశారు,

"బావుందిరా."

"నమ్మించి మోసం చేశాననుకుంటుంది. కానీ నమ్మకం ఆ.దీ దొరక్క నేను " తనలో తనుగా అనుకున్నాడు.

"కేశవమూర్తిని కల్సుకుందాం, పద"

"నీకు తెలియదురా .... అలజడిలో పడి తప్పుకున్నవారిని కల్లోలంలోకి లాగడం నా కిష్టంలేదు....వద్దు."

"యిద్దరూ నడిచి పబ్లిక్ గార్డెన్ లోకి వచ్చారు.

"అది సరేరా. అయితే గోపాల రావుగా రమ్మాయిని చేసుకుందా మనా .."

శేషు సిగ్గుపడ్డాడు - స్నేహితుడి ప్రశ్నతో.

"అక్కయ్య గురించైనా చేసుకోవాలి... కానీ అక్కయ్య యిష్టపడదురా, నాకు తెలుసు ."

"తప్పేముంది ."

"రాజలక్ష్మి నాకు దక్కదని తులసికి తెలియదు. అందుకే మొండితనం వహించింది.

"అయితే యేం చెయ్యాలని .."

పక్కనుంచి వెళ్ళే రైలుకూతలో శేషు జవాబు గోవిందరావుకు వినబడలేదు ."

శేషు బయటకు నడుస్తూ ఆకాశం వైపు చూశాడు. చీకటి విన్యాసం, నక్షత్రాల మెరవాలనే విఫలయత్నం, అటూ ఇటూ తిరిగే మనుష్యుల కోలాహలం, అన్నీ కన్పించాయి . . యిద్దరికీ

• • •


22

రాజలక్ష్మి - తను పెళ్ళి చూపుల గురించి, యెవరి ముందో కూర్చోవల్సి వస్తుందని తెలిసి నేర విచారణకు వెళ్ళవల్సి వస్తోన్నట్టు మధన పడింది, పూర్వంలో స్నేహితులు పెళ్ళిచూపుల అనుభవాలు చెబుతూంటే చాలాసార్లు వింది. ఆ అనుభవాల్ని వాళ్ళు తలో రకంగా విప్పి చెబుతూంటే ఆశ్చర్య పడీ, నవ్వీ విసుగునలని ప్రకటించేది. తనని వేళాకోళం చేస్తూంటె "నా కా అనుభవం అవదు" అంది - ఆశలు నిర్ధారణగా రూపకల్పనచెంది నవ్వు తెప్పిస్తూంటే,

41 అలాంటిది తెలియని యువకుడి ముందుకు వెళ్ళి కూర్చోవాలంటే తగని భయం పట్టింది. అద్దం ముందు నిలబడితే వూహాలురూపాల్ని కల్పించుకుని భయపెట్టడం మొదలుపెట్టాయి. ఆపుకున్నా, తుడుచుకున్నా ఆగని కన్నీరు నింపుకుంటున్న కళ్ళు. శేషువదే పదే గుర్తురావడం మొదలు పెట్టాడు,

"నువ్వు పొరబాటు చెయ్యలేదు. నాకు తెలుసు. కానీ నాన్నగారు" అని అనుకోసాగింది లోపల. తండ్రి దగ్గరకువెళ్ళి "నాకీ పెళ్ళివద్దు నాన్నా పెళ్ళిచూపులూవద్దు" అని చెప్పాలని, నాలుగుసార్లు గుమ్మం వరకూ వెళ్ళి వెనక్కి వచ్చేసింది. అయినా యేదీ తప్పలేదు.

పెళ్ళిచూపులు అయిపోయి తను లేచి వచ్చేసిందిది, యే సంచలనం తన అంగాల్లో, భావాల్లో కదులాడిందో మర్చిపోయింది. పెళ్ళికొడుకుని తను.



చూసిందా ?? శేషు వెనకనుంచి పిలుస్తోన్నట్టు అన్పిస్తూంటే. యెవరో శరీరం లోపల ప్రవేశించి జ్ఞానేంద్రియాలు పనిచేయకుండా చేసినట్టుగా వుంది. అలాగే మంచంమీద పడుకుని యేడుపు ఆపుకుంటూ వుండిపోయింది. ఆ క్షణంలోనే కుమారివచ్చి శేషు వచ్చాడని చెప్పింది.

పదడుగుల దూరంలో వినిపిస్తున్న శేషు మాట్లాడే మాటలు తను వినాలన్నా వినలేదు. కుమారి చెబితే కాఫీ కలపడంకోసం లేచి వెళ్ళింది. తనకు తెలుసు . శేషు పంచదార తక్కువ తాగుతాడని అయినా అతని గ్లాసులో పంచదార యెక్కువ పడిపోయింది. ఓ పక్క కుమారి గుర్తు చేస్తూనే వుంది ..నవ్వడానికి కూడా అశక్తత యేర్పడింది.

శేషు "వెళతామండీ" అని చెప్పిన మాట. వెళ్ళిపోతున్న శబ్దం వినిపిం

బాయి. తను వెళ్ళి చూడలేదు. పలక రించలేదు.

"అమ్మా . ."

"ఏం నాన్నా .."

"శేషు వచ్చాడు, వెళ్ళిపోయాడు."

తనసుంచి ధైర్యాన్ని, ధైర్యంతో, కూడిన జ.. బుని తండ్రి ఆశిస్తున్నాడు. ఆయనకు తననుంచి వోదార్పుకావాలి. తను బాధపడడం లేదనే నిజంకోసం యెదురు చూస్తున్నాడు.

"భోజనానికి కూడా వుండ మనలేక పోయాను . "

కుమారి అడుగుతోంది "నాన్న గారూ, మామయ్య మనింటికి రాడా, వెళ్ళిపోయాడేం" అని...

"..స్తాడమ్మా "

"ని..ంగా వస్తాడా, నాన్నగారూ" యెవరూ మాట్లాడక పోవడంతో "చెప్పు నాన్నా" అంది మారాం చేస్తూ

• • •

"రాజశేఖరంగారూ" అని తలుపు కొడుతున్న చప్పుడయి రాజలక్ష్మి వెళ్ళి ..లుపు తెరిచింది. కొత్తవ్యక్తిని చూసి "మీరు కావాలండీ" అంది.

"మీ నాన్నగారమ్మా నేను రామా రావుని. మాది వి.. ..డ. రాజలక్ష్మి రామారావుని చిన్నప్పుడు చూసిం దంతే. అందుకే ..త్తు పట్టలేమ్మ.

"కూర్చోండి" అని లోపలకు వెళ్ళి కాఫీ తీసుకువచ్చి యిచ్చింది.

"మీరు కాకినాడనుంచివచ్చి-యెంత కాలం అయ్యింది.

"నాల్గు నెలలవు తోందండి"....

"మా దుర్గ నీ గురించే చెబుతూ వుంటుంది, యెప్పుడూ." దుర్గ గుర్తు కొచ్చింది. దాంతో ఆమెకు తెలియ కుండానే వుక్రోషం వచ్చింది, ఆవేశం వచ్చింది. తన వసువుని దొంగిలించిన చిన్నతనపు నేస్తంమీద కలిగే కక్ష కూడా పుట్టింది. అయినా అడిగింది "ఖులాసాగావుందా" అని...

"దాని బ్రతుక్కి ఖులాసా" నిట్టూ ర్చాడు రామారావు.

"యేం" అనాలనుకుంది. తన బ్రతుకు దొంగిలించిందిగా గుర్తు కొస్తోంది, గ..ం. కాళిలా నోరు తె..చుకుని తనని వంచి చిన..గతం .. బయటనుంచి వస్తున్న తండ్రినిచూసి. "నా..న్నగారొస్తున్నారు" అ..డి. ..జ శేఖరం ..స్తూనే రామారావుని చూసి. ఆశ్చర్య పడ్డాడు"

"నమస్కారం మామయ్యా

"యెక్కడనుంచి రావడం" ఆయ నకు వెంకాయమ్మగారూ, దుర్గా రావడం, తనకు వెంకా..మ్మగారు రామారావు చేత పుత్తరం .. యిం చడం తలలో గి.. తిరిగాయి.

భోజనల దగ్గర కూడా ..ండ్రీ కూతుళ్ళ ముభావంగావుండడం రామా రావు గమనిస్తూనే వున్నాడు. త... క.

వారికంత వుత్సాహాన్నివ్వలేదని అత నికి స్పష్టంగా కన్పిస్తూనే వుంది. కారణం మాత్రం అంతుపట్టలేదు.

ఆ రాత్రి వాకిట్లో రామారావుకీ తండ్రికీ పక్కలు వేసిరేది రాజలక్ష్మి.

"మామయ్యా" చిన్నప్పటినుంచీ ఆయన్ని అల్లాపిలవడం రామారావుకు అలవాటు.

"యేం ?"

"ఈ జేష్ఠమాసపు లోపునే దుర్గ పెళ్ళి చెయ్యాలనుకుంటున్నాం" ఆయిన వింటున్నాడు.

"దాని పెళ్ళి నాకో సమస్యగా వుంది"

రాజశేఖరంగారికి కళ్ళలో కారం జల్లినట్టు. రామారావు మెత్తని కత్తులతో తన గొంతుకుకోసికూడా యెల్లా మాట్లాడుతున్నాడా అనుకొని వెంటనే.

"మీ బావమరిదికి నిశ్చయం చేసుకున్నారనుకుంటాను" అన్నాడు.

"నిశ్చయం" నవ్వి "నీకెవరు చెప్పా" ప్రశ్నించాడు.

"మీ అమ్మ చెప్పింది. దుర్గంటే శేషుకి అభిమానంకూడాయేమో —"

"డబ్బులేనివారిపట్ల అభిమానం చూపించే వాళ్ళని. ప్రేమించేవారినీ నువ్వెక్కడైనా చూశావా?" రామారావు కంఠంలో చాలాకాలంగా కరడు కట్టిన దుఃఖం కరగడం మొదలు పెట్టింది."

అదేమిటి ... ?"

"అతనికి రాజలక్ష్మిని యివ్వాలను కున్నావా, మామయ్యా" అని గడం విన్పించింది.

రాజశేఖరంగారు మాట్లాడలేదు.

"మేం అంతా కూడా శేషు రాజాని పెళ్ళిచేసుకుంటాడనుకున్నాం. కానీ గోపాలరావుగారమ్మాయిని చూడ్డానికి తుని వెడుతున్నాడని అరుంధతి చెప్పింది. యిదంతా నాకు అయోమయంగా వుంది. యెలా జరిగింది ? ? యేం జరిగింది, మామయ్యా" అన్నాడు రామారావు ఆత్రంగా. రాజశేఖరం గారికి కూడా రామారావు చెప్తున్న విషయాలు అసందర్భంగా కన్పించాయి. దుర్గతో తనమీద ఆశ పెట్టుకోవదని చెప్పడం, వెంకాయమ్మగారు తనతో చెప్పిన విధానం, ఈ రోజు రామారావు వాగ్ధోరణి - అన్నిటినీ ఆయన సమన్వయ పరుచుకోలేక పోతున్నాడు. నిజం దుర్గని శేషు కాదన్నాడా ? ? రాజాకోసమే అయితే తిరిగి ఆ సంబంధం యెందుకు చూడాలను కుంటున్నాడు ? ఆయన మెదడు జవాబు దొరకక ప్రశ్నార్థకాలలో [illegible]గి పోయింది.

"మనం అనుకుంటాంగాని - యెవరికి తగ్గ యిబ్బందులు వాళ్ళకుంటా యేమో ! దుర్గను కాదన్నాడని కోప గించుకున్న నా స్వార్థానికి నాకే అసహ్యం వేస్తోంది. నిజాని తులసి పెళ్ళి వాళ్ళకో సమస్యగానే వుంది."

"అయితే...."

"శేషుకు పెళ్ళి పేర వచ్చే

కట్నంతో ఆ అమ్మాయినో యింటి దాన్ని చెయ్యాలని మామగారి వుద్దేశం అనుకుంటాను."

యెవరు చెప్పారు?

రామారావు జవాబుగా అన్నాడు .. "అరుంధతి చెప్పింది. అప్పుడు రాజుని చేసుకుని నీ దగ్గర కట్నం తీసుకోగల్గాలి. అది మాత్రం చిన్నతనం కాదా!

రామారావు చెబుతూన్న కొన్ని కఠోరసత్యాలు రాజశేఖరంగారికి కొరడా దెబ్బల్లా తగుల్తున్నాయి

నిజాన్ని, అబద్ధంచాటునుంచి చూడ గలిగితేనే బాగుంటుందేమో ..తీరా అవగతం అయిన సత్యాన్ని మనిషి సాధారణ పరిస్థితుల్లో భరించలేడు.

"ఛీ. ఆడ పిల్లలు పెళ్ళి కెదిగి వుంటే యెన్ని బాధలో చూశావా మామయ్యా? మనుష్యుల్నీ మమతల్నీ వెనక్కినెట్టి స్వార్థాల పేరిట ఆత్మవంచన చేసుకుంటూ బ్రతుకు యీడ్చుకు రావల్సివస్తుంది."

ఆయన వింటున్నాడు....

"మామయ్యా, నే నీవూరు వచ్చింది దుర్గకి, పెళ్ళి సంబంధం గురించి"

"యెవరు?"

రామారావు వూపిరి వదుల్తూ అన్నాడు "మీ భద్రంగారికి యివ్వాలనుకుంటున్నాను."

"భద్రానికా" అన్నాడు ఆశ్చర్యంగా మంచమీదనుంచి లేచి కూచుని. గుమ్మందగ్గర నిలబడ్డ రాజలక్ష్మి గదిలోకి వెళ్ళింది. భద్రం రాజశేఖరం గారి బావమరిది. భార్యపోయి నాలుగేళ్ళు అయ్యింది. వయసు నలభైపైన వుంటుంది. ముగ్గురు పిల్లలు వున్నారు. ప్రస్తుతం వాళ్ళు తాతగారింటి దగ్గర వుంటున్నారు. బావమరిది తిరిగి వివాహం చేసుకోవాలనుకున్న సంగతి తెలుసు ..కానీ ఆ వివాహం దుర్గతో జరగబోతుందని వినడంతో వొక్కసారిగా వో ప్రక్క దుర్గా, మరోవైపు భద్రం కన్పించారు. పాతిక సంవత్సరాలు లేని దుర్గ ...

ఆయన వెగటుగా అన్నాడు...
"రెండో పెళ్ళాడికా" అని,

"యిప్పైనా కుదుర్చుకోగలిగితే తమ్ముడే .."

"దుర్గ వొప్పుకుందా?"

"అన్నీ నామీదే పెట్టింది."

అవతలి గదిలో నిద్రపోకుండా వింటున్న రాజలక్ష్మికి పక్కనున్న గోడమీద దుర్గ రూపం అతి పేలవంగా మారిపోయి తనతో యేదో చెప్పుకుంటోన్నట్టుగా కన్నీరు యింకిపోయిన నత్తగుల్లలాంటి కళ్ళతో ముత్తైదువలా కన్పించింది.

డబ్బులేని మూలంగా అంచులు దాటి నేలపాలవుతున్న ఆడదాని అదృష్టం; భవిష్యత్తూ భయంకరంగా కన్పిస్తోంది. చటుక్కున శేషు గుర్తొచ్చాడు.

"దుర్గని పెళ్ళి చేసుకోలేకపోయాడా?" అనుకోబోయింది. కానీ దుర్గ గురించి అతను త్యాగం చెయ్యలేదు ...అతని త్యాగానికీ మంచితనానికీ ప్రతిబంధకాలూ, అడ్డుగోడలూ - మొదట తనూ, తరువాత తులసీనూ. కానీ ... తనేమయ్యిందిప్పుడు? యేం జరిగింది తనకు? చీకటి కన్పించింది జవాబుగా. కన్నీరు కానుకగా రాలిపడుతోంది. అయినా ఇవన్నీ తెలియని దుర్గ మరోలా వూహించుకుంటుంది....తన దురదృష్టం ఆమెకు తెలిసివుండదు. దుర్గకి యేదో విధంగా తన వోదార్పు అందివ్వాలనుకున్నా. తనూ, తన అశక్తతా అన్నీ గుర్తొచ్చాయి.

"దుర్గా నువ్వు సుఖపడలేకపోతూన్నందుకు వో విధంగా నేనూ కారణమయ్యాను. కానీ నీకు నేను కావాలని ద్రోహం చెయ్యలేదు. అందుకు నన్ను క్షమించగలవా? నన్ను చూసి జాలిపడేవాళ్ళూ, కన్నీరు తుడిచే వాళ్ళూ లేక ..నేనూ ..."

రాజలక్ష్మి ఆలోచన్లు ఆమెను నిద్రకుదూరం చేశాయి ఆ రాత్రి.

23

పిఠాపురం ప్లాట్‌ఫారంమీద తులసీ జానకి నుంచుని వున్నారు. రైలు పెట్టెలో కావేరి కూర్చుని కిటికీ అంచుమీద గడ్డం ఆనించికబుర్లు చెబుతోంది. దక్షిణామూర్తిగారు లోపల వాళ్ళతో మాట్లాడుతున్నారు.

తులసి అంది ... "మా అక్కయ్య అలా అందని యేం అనుకోకేం కావేరీ."

"ఛా వూరుకో నేనేమనుకుంటాను" అంది కావేరి నవ్వేస్తూ.

"అదికాదు కావేరీ....మనం యే పని చేసినా మనస్ఫూర్తిగానె చేస్తాం. దాని పర్యవసానం అనుభవించడానికి

కూడా సిద్ధంగానే వున్నాం. కానీ మన అభిప్రాయాల్ని మాత్రం యెవరూ నమ్మరు. మనం యేదో అందరికన్నా అతీతంగా బ్రతుకుతున్నామనీ, అందుకు గర్వపడుతున్నామనీ అందరికీ అనుమానం. యీ అతీతంగా బ్రతకడంలో మనం యెన్ని పోగొట్టుకున్నామో చాలా మందికి తెలియదేమో..."

"నిజమే తులసీ అందరిలాగా, బ్రతికేశం లేదని వాళ్ళకు కోపం రావడం సహజం. అది సాధారణంగా తమలోలేని గుణం అవడం మూలంగా, ఆ అసంతృప్తి, కోపం, యిలా పరిణామంచెంది - ఆ ఖరి దశలో ఈర్ష్యతో పువ్వులు పూస్తుంది. బ్రతుకును చూసి మీరు గర్వపడుతున్నారనే అనుమానం సాధారణ మనుష్యులకు సహజంగా కలుగుతుంది" నవ్వుతూ జానకి చెప్పింది.

"యేం అలా ప్రవర్తిస్తున్నామా ?"

తిరిగి జానకే అంది. "ప్రవర్తించకపోవచ్చు. అందుకు తగ్గా చులు ఆ ప్రయత్నానికి పుప్పొడి రేణువుల్లా యెప్పుడూ అంటుకునే వుంటాయి. దాని గురించి మనం పట్టించుకోకపోతే సరి...."

"సరేగాని కావేరీ....వారం నాటికి నువ్వు తిరిగి రావాలి."

"మన 'బాస్'లాగే అడిగావు" అంది కావేరి నవ్వేస్తూ.

"ఆయన వర్క్ సఫర్ అవుతుందని..నేను కంపెనీ వుండదనీ"

"నేను వచ్చేటప్పటికి కొత్త తులసిని చూస్తానేమో" అంది కావేరి. ఆలోచిస్తూ ఆమె వుద్దేశ్యంలో కొత్త అంటే, శేషుకు పెళ్ళి కుదరటం, ఆపైన తులసి పెళ్ళికూడా వొ కొలిక్కి వచ్చి యింట్లో మనుష్యులకు విశ్రాంతి లభిస్తుందని.

ఆ మాటలో భావాన్ని చర్చించుకుంటోంది తులసి.

"జానకీ మీ అబ్బాయిని అడిగానని చెప్పు" అంది కావేరి. కావేరి ఆఫీసుకు వెళ్ళేముందూ, తిరిగి వచ్చేటప్పుడూ ఆ పసివాణ్ణి ఆడించి మరీ వెడుతుంది. యేనాడో నిద్రపోయిన కావేరిలో మాతృత్వం జానకి కొడుకుని చూడగానే మూగగా ద్రవించడం జరుగుతుంది. తనూ, తనబిడ్డా ఆ బ్రతుకూ అన్నీ కదిలి - ఆ కల్లోలం మర్చిపోవడంకోసం బాబుతో గడుపుతోంది.


"నిద్ర లేవగానే చెప్తాను, సరేనా" అంది జానకి.

ఇంతలో కైలాసరావు వచ్చాడు.

ఇప్పటికి పర్మిషన్ దొరికిందండీ, స్టేషన్‌కు వచ్చేందుకు."

"థాంక్స్" అంది కావేరి.

కైలాసరావు పెట్టె అంతా కలయజూసి "మీరు ప్రయాణం చేస్తుంటే మూడో తరగతి పెట్టెకూడా ఖాళీగానే వుంది. అదృష్టవంతుల ప్రయాణాలా.



బ్రతుకులూ యిలాగే వుంటాయి కాబోలు" అన్నాడు నవ్వుతూ.

"నా బ్రతుకే అంత. చుట్టూ జనం లేకుండా యీ ప్రయాణం. చూడండి ఇక్కడ కూడా వూహకు అతీతంగానే బ్రతుకు నడిపిస్తోంది .."

కావేరి స్వరంలో బాధ పలుకుతూ వుండడం చూసి,

"అలా యెందుకనుకోవాలి" అంది జానకి....

కష్టపడే చోట సుఖపడ్డం, సుఖపడాలనుకున్నప్పుడు యిబ్బందులు యెదుర్కోవటం అంత మంచి మలుపులు కావని నా నమ్మకం,"

"అయితే తరువాత స్టేషన్‌లో మీకు వూపిరి సలపదు దిగేటప్పటికి కాళ్ళూ, చేతులూ వెణుకుతాయి, సరేనా" అన్నారు కైలాసరావు. లోపలనుంచి దక్షిణామూర్తిగారు దిగివచ్చి కైలాసరావుతో అన్నారు. "మగపురుగు.... నువ్వు తప్పించుకుంటే ఆడపిల్లలు వచ్చి రైలు యెక్కుతున్నారు."

"సార్" అన్నాడు క్షమాపణగా.

జానకి అంది మర్యాదగా, "మా బావగారు వస్తూంటే మీరు వెళ్ళిపోతున్నారు .."

"మా అన్నయ్య మీలాంటి మనుష్యులంటే ప్రాణం పెడతాడు...."

"యెంత, వారం నాటికి తిరిగి వచ్చేదేగా...."

తులసి అంది - "కావేరీ, మాకు

అరిసెలూ, అటుకులూ తేవాలి మర్చి పోకు.

దక్షిణామూర్తి అన్నగారు గంగాధరరావు ..కూతురు పెళ్ళి కుదిరిందనీ తనకు ఆఫీసు ఇన్‌స్పెక్షన్ రోజులనీ వారంరోజులు ముందుగానే వచ్చి సహాయం చెయ్యాల్సిందనీ వ్రాశాడు. కావేరి మొదట్లో విశాఖపట్నం వెళ్ళ కూడదనుకుంది. కానీ పెళ్ళికూతురు రాధ ప్రాధేయపడి ఉత్తరం వ్రాయడంతో, కొంత మార్పుని ఆశించి, విశాఖపట్టణం బయలుదేరింది.

"మీ అన్నగారు వచ్చిన హడావిడిలో చంటాడి ధ్యాసమర్చిపోయారు, సుమా" అన్నాడు నవ్వుతూ.

"జానకీ బాబుని తీసుకురాలేక పోయావా?" అన్నాడు కైలాసరావు.

"నిద్రపోతున్నాడండీ"

"నాకు తెలుసు, లలితమ్మగారి దగ్గర వొదిలి మీరు బయలుదేరి వుంటారు."

"అబద్ధం....కావాలంటే తులసిని అడగండి" అంది జానకి.

రైలు కదలబోతూంటే బయట నుంచి తులసీ, జానకీ, కైలాసరావూ చేతులు వూపుతూ వుండిపోయారు.

"యేం చేద్దాం" అన్నాడు.

"మనం వెళ్ళిపోతే యెలా? అరగంటలో ఆరైలూ వస్తుందిగా" అంది జానకి.

"మనం వెళ్ళిపోతున్నామా?" అన్నాడు కొంటెగా.

"లేదు, బయటకు నడుస్తున్నాం" అంది జానకి ప్రతిగా.

తులసి వాళ్ళిద్దర్నీచూసి నవ్వుతోంది

"పోనీ వుడిపీ హోటల్‌కువెళ్ళి కాఫీ తాగివద్దాం"

"మేం వెళ్ళిపోతాం యింటికి. మీరు బావగార్ని తీసుకురండి అంది.

"యేం అన్నయ్య రావడం నీ కిష్టంలేదా"

"చూశావా, తులసీ...."

"అదేమిటండీ జానకి పట్టినే అంటే"

"మీరేగా వెళ్ళిపోతాం అంటిరి"

"అంటిరి" అని వెక్కిరిస్తూ తిరిగి అంది "అన్నగారొస్తున్నారుగా మనం యెంతలేఆయన ముందు."

"ఆయన తమ్ముడిగారి భార్యవి నువ్వు, ఆ భార్యాగారి స్నేహితురాలు ఆవిడా" ...అన్నాడు కైలాసరావు విమర్శగా చెబుతూ. తులసి నవ్వుతూ అంది "మనం యిలా ఘర్షణ పెట్టుకుంటే అరగంటా యిక్కడే గడిచిపోతుందిగా"

"అవును, అయితే మొదలు పెట్టండి...."

"మీరు పట్టినలుపు....చాలా చెడ్డవారు...."

"కాదు యెర్రగా వుంటాను. మంచివాణ్ణి"

ముగ్గురూ నవ్వుకుంటూ బుకిస్టాల్

దగ్గర మేగ్‌జైన్స్ చూస్తూ వుండి పోయారు.

కైలాసరావు నిముషాల్లో రాబోయే అన్నగారి గురించి ఆలోచించుకుం టూంటే, తులసి వెళ్ళిన కాపేరి గురించి, హైదరాబాద్ వెళ్ళిన శేషు గురించీ. అతను వచ్చిన తరువాత పరిణామాలూ తలపోస్తోంది.

జానకి బావగారిని అంతవరకూ చూడలేదు. ఆయన గురించి భర్త చెప్పడం తప్పించి భర్తతరపు బంధువుగా మొదట చూడబోతున్నది బావగారిని. భర్తకన్నా పెద్దవాణ్ణి. అవివాహితుణ్ణియే విధంగా పలకరించాలో మననం చేసుకుంటోంది.

దూరంనుంచి వస్తూన్న రైలు దగ్గరవుతోంది. కైలాసరావు రైల్లో మనుష్యుల్ని పరకాయించి చూస్తు న్నాడు. వో పెట్టెలోకిచూసి చెయ్యూ పాడు. ఆ పెట్టెలో మనిషి నవ్వడం, కంపార్ట్‌మెంట్ ముందుకుపోతే కైలాస రావు తొందరగామనుష్యుల్ని తప్పించు కుంటూ అడుగులు వేశాడు,

తిరిగి వో పొడుగాటి వ్యక్తితో కైలాసరావు నడిచిరావడం జానకీ, తులసీ చూశారు....

"అన్నయ్యా, ఈ అమ్మాయే జానకి. నా భార్య. నీ మరదలు...." అని పరిచయం చేశాడు .... జానకి నమస్కారం చేసింది,

"యీవిడ, మా ఆవిడ స్నేహితు రాలు, మేం ఈ వూళ్ళో వీరి ఇంట్లోనే వుంటున్నాం— పేరు తులసి" పరి చయంచేస్తూ "ఈయన మా అన్నగారు, సత్యప్రసాద్" అన్నాడు. తులసి నమ్రతగాచూసి నమస్కారంచేసింది. ప్రసాద్ కూడా ప్రతి నమస్కారం చేశాడు,

"వెడదామా అన్నయ్యా"—

"పదండి" —

"పద జానకీ—పదండీ" అన్నాడు జానకినీ తులసినీ చూస్తూ—

మగవాళ్ళిద్దరూ ముందూ, పక్కన సామానుతో కూలివాడు, ఆ వెనుక నిశ్శబ్దాన్ని లెక్కించుకుంటూ ఆడ వాళ్ళు స్టేషన్‌నుంచి వూళ్ళోకి నడక సాగించారు,

(సశేషం)

జాకీర్ వీలునామా!

పితృ వియోగంతో
తల్లడిల్లే తమ్ముళ్లారా !
సంతాపంలో సొమ్మసిల్లే
అన్నల్లారా !

నేను
మీ 'వకీలు'ని !
'జాకీర్ వీలునామా' చదివిచెప్పే
బాధ్యత నా మీదుంది !

కన్నీటిని
కొనగోటితో విదిల్చి
ఒకమాటు మీ 'వీనుల్ని'
నా కొప్పగించండి....

ఆయనకున్న ఆస్తి వివరం

జాతి శ్రేయస్సు,
ఏక కుటుంబీకత,
శాంతిమతం,
నిరాడంబర జీవితం,
నిర్మల మయిన మనస్సు,
గులాబీలలో ఒత్తిగిల్లిన
గుబాళింపుల విశాలహృదయం !

ఇవన్నీ
మీ కిమ్మన్నారు !
పక్షపాతం
చూపొద్దన్నారు !
వీటిని
మీ రంతా
సరిసమంగా పంచుకునేట్లు
చూడమన్నారు ।
బాధ్యత తీరించి ।
మీ బాధ్యత మిగిలింది ॥

— కాటూరు రవీంద్ర - త్రివిక్రమ్

ఎవడితోనని లేచిపోనూ?

[దీపావళి జ్యోతి ప్రత్యేక సంచికలో శ్రీ అవసరాల రామకృష్ణారావుగారు "ఎవడితోనైనా లేచిపోరాదూ?" అనే కథను రాశారు. అది చదివి ఇన్‌స్పైర్ అయి అవే పాత్రలను తీసుకొని "ఎవడితోనని లేచిపోనూ?" అనే కథను సృష్టించాను. ఆ కథలో సావిత్రి జానకికి ఉత్తరం రాస్తే ఈ కథలో ఆ ఉత్తరానికి జవాబుగా జానకి, సావిత్రికి రాస్తుంది.]

నీ ఉత్తరం నాలో పెద్ద అలజడిని రేపింది. ఈ జీవితానికి ఏ దారి అంటూ లేదు. ఇలా రాలిపోవాల్సిందే. నిజం సావిత్రీ! ఎన్నిరోజుల తరబడి ఆలోచించినా ఈ పరిస్థితికి పరిష్కారమంటూ లేదు. "ఎక్కడికైనా లేచిపోరాదు" - అని రాశావు. ఎక్కడికని పోను? ఎవడితో లేచిపోను! నన్ను అర్థంచేసుకున్న వాడెవడని? నీవే సరిగా అర్థం చేసుకోలేకపోయావు...అయినా నడిసముద్రంలోకి చేరిన ఈ సంసారాన్ని ఉన్నచోటే వదలి నా దారి నన్ను చూసుకొమ్మని ఎలా అనగలిగావ్?!

నేను స్వార్థపరురాలనని రాశావు. ఇంటిల్లిపాదిని సోమరుల్లా తయారు చేశానని. ప్రతి వాక్యంనుండి మంచి మాట, జానకి స్వార్థత్యాగి అనే పొగడ్త, ఆడపిల్లయై వుండీ అంత బరువును స్వీకరిస్తూ ఆత్మార్పణ చేసుకుందనే మన్నన కావాలి నీకు - అని రాశావు. కాని నిజం చెప్తున్నాను సావిత్రీ! యివేవీ ఈ మనుష్యుల నుండి నేను ఆశించలేదు. ఆ నమ్మకం నాకు ఆనాడే ఎగిరిపోయింది. నాన్నకు యిచ్చిన మాటకు కట్టుబడి నన్ను నేను బలిచేసుకున్నాను. అన్నయ్యలా, అక్కయ్యలా నేనూ నా దారి చూసు

కుంటే చెల్లెలు, అమ్మ ఏమై వుండే వారు ?

ఆ రోజు నా జీవితాన్ని త్యాగం చేసుకుంటున్నానని గాని నీవు చెప్పిన యిన్ని విశాల కోసమే కోర్కెలను, శరీరాన్ని కృంగ దీసుకుంటున్నాననే భావనగాని నాలో ఏ మూలా లేవు. ఈ యింటి బాధ్యత వహించే కర్తను నేనేనని, నిస్సహాయ స్థితిలోవున్న కుటుంబాన్ని ఆదుకోవే ధర్మం నాదనే తెలుసు.

అయినా సావిత్రీ ! మనుషులనుండి సానుభూతి ఆశించడం కూడా నేరమేనా ? ఆ సానుభూతి పొంగిపోవటం కోసం, పదిమందిలో చెప్పుకోవటంకాదు. "మెంటల్"గా టార్చరయి పోతున్న నాకు, ఎదుటి వ్యక్తినుండి ఆశించే సానుభూతి ఓ రిలీఫ్ లాంటిది. తృప్తిగా ఆ ఒక్కక్షణమైనా శ్వాస పీల్చుకోవచ్చు.

ప్రతిసారీ నీకు రాస్తున్న ఉత్తరాల్లో నా గురించి, యింటి పరిస్థితుల గురించి ఎందుకు రాశాననుకున్నావు - ఎదుటి వ్యక్తికి తనలోని ఆవేదన చెప్పుకుంటే కొంతలో కొంతైనా తేలిక పడవచ్చని.... ఇవన్నీ ఎందుకు రాస్తున్నానంటే, ఇంత చెప్పినా నన్ను నీవు సరిగా అర్థం చేసుకోలేక పోయావన్న బాధ కొద్దీ -

కూడని బాధ్యతలు నెత్తిన వేసుకున్నందువల్ల యింటిల్లిపాదిని బద్ధకస్తుల్నీ, సోమరిపోతుల్నీ చేశానని రాశావు. అందుకు నేనేం చేయాలి? అక్కయ్య, అన్నయ్య వాళ్ళంత వాళ్ళే వచ్చి తమ పిల్లలను ఇక్కడ దింపిపోయారు. నేనెన్నిమంచిమాటలు చెప్పినా పిల్లలు వినరు. ప్రతిరోజూ యింటి పనులు చేసుకోవడమేకాక, పిల్లలను కూడా తయారుచేసి బడికి పంపేదాన్ని. కోప్పడితే పిల్లలు అంతకంచేసి బెదిరించేవాళ్ళు. మా అమ్మల దగ్గరికి వెళ్ళిపోతామని ఏడ్చేవాళ్ళు. ఇదంతా వింటూ, తెల్సివున్న అమ్మ కూడా ఒక్కనాడైనా పిల్లలను కోప్పడేదికాదు. తాను కోప్పడక పోయినా కోప్పడే నన్నయినా సమర్థించేదికాదు. పైగా పిల్లలను అలా కసురుకుంటావంటే, ఎంత నీ దగ్గరవున్నా వాళ్ళేం లేనివాళ్ళుకాదు అనేది పిల్లల ఎదుటే. ఇలా అనటంవల్ల కోప్పడక పోయినా నేనంటే అదో రకమైన నిర్లక్ష్యం, కోపం పుట్టేవి. అందుకని వాళ్ళదారిన వాళ్ళను వదిలాను.

వాళ్ళు అలా బద్ధకస్తుల్లా తయారవటానికి కారణం నేనే అని అనగలవా ?

నేనో యంత్రంగా మారిపోయాను. స్కూలుకు వెళ్ళిరావటం, యింట్లో పని

పింగళి రంగారావు

చేయటానికే అలవాటు పడ్డాను. ఎంతైనా నేనూ మనిషినే - అప్పు డప్పుడు నాకూ సహనం నశించేది. అయినా ఏం చేయగలను ?

నీ ఉత్తరం చదివాక అన్నయ్యలా నేనూ నా దారి చూసుకుందామని పించింది. కాని అమ్మా, చిన్న తమ్ముడు ఏంగావాలి ? ఎక్కడికి వెళ్ళిపోతారు ? అన్నయ్య తన కొడు కును యిక్కడ వుంచిపోయినట్టే, అమ్మను తమ్ముడిని తన దగ్గరికి తీసు కెళ్తాడా ! అంతటి ఉదారగుణంవున్న అన్నయ్య కాదులే చెల్లెలి పెళ్ళి చేయటానికి ఇల్లును కుదవబెడుతుంటె, తన వాటా ఏమైనా వుందా - అని తేల్చుకోవటానికి వచ్చిన మహాను భావుడు !-! ! వాడిమీదనాకు ఏమాత్రం ఆశలేదు. పోనీ అమ్మా తమ్ముడిని గురించి నేనొక్కదాన్నే ఆలోచిం చాలా ? మిగతా వాళ్ళకులేని బాధ నా కెందుకు అని దులిపేసుకుందామను కుంటే - ఆ చరణలో పెట్టలేక పోయాను ! దీన్నే నా సహజ బల హీనతని నీవంటె నేనేం చెప్ప గలను.

నాలో వో తిరుగుబాటు తత్వాన్ని కల్పించాలను కున్నావు. నా జీవిం మీద ఎంత సానుభూతి, బాధ వుంటేనో గాని అలారాయలేవు... ఏపనిచేస్తున్నా స్కూల్లో పాఠం చేస్తున్నా మనసూ, ఆలోచనలూ నీ ఉత్తరం మీదనే -

ఈ మధ్యనే మా యింటి ప్రక్క వాటాలోకి వో మెడికల్ స్టూడెంటు చేరాడు. చాలా విచిత్రమైన మనిషి, ఆ యింట్లో అతనొక్కడే వుండేవాడు. స్వయంగా వంటచేసుకొనేవాడు. ఇంటి వెనుక స్థలం అతనికి మాకు ఒక్కటే. మధ్య గోడకూడా లేదు. నూతి వద్ద ఇద్దరికీ ఒకేసారి అవసరం పడేది. అతనిపని అయి పోయేవరకు నేను ఓపిగ్గా నిల్చునే దాన్ని. ఒకోసారి అతను ముందే నూతిదగ్గరవున్నా నేను రాగానే జరిగి నా పని చేసుకొనే అవకాశం కల్పించే వాడు. మొదట్లో అతను తన పనేదో తాను చూసుకొని వెళ్ళిపోయేవాడు. కాని రాను రాను నావనిని చూస్తూ తన పనేదో మరిచిపోయేవాడు. కొన్ని సార్లు నేను గిన్నెలు తోముతుంటె అతను నీళ్ళుపోయడం జరిగింది. క్రమంగా అది చనువుగా మారింది.

మా యింట్లో ఏదైనా వస్తువు లేకుంటె అతనిదగ్గర అప్పుగా తేవటం కూడా అలవాటైంది. అతను కూడా మా యింట్లోకి చొరవగా వచ్చి ఏదో కాలక్షేపంకోసం కబుర్లు చెప్పేవాడు. అతడు పరాయివాడన్న ఆలోచనే లేదు.

చాలా రోజులవరకు నేను అతనితో ముభావంగా వుంటూ వచ్చాను. మా అమ్మతో కబుర్లలోకి దిగేవాడు. ఏవేవో జోకులు వేస్తూ నవ్వించేవాడు. నేను ఎన్నడూ అమ్మలా విరగబడి నవ్వేదాన్నికాదు. వినీ విననట్లే వుంటూ



నా పనేదో నేను చూసుకొనేదాన్ని. అమ్మ తోచనప్పుడల్లా మధూ, అని అతన్నిపిల్చి కబుర్లాడేది. చదువుకంటె ఎక్కువ యిష్టం అతనికి కబుర్లేమో అన్పించేది. ఎంతో రాత్రయ్యేవరకూ యింట్లోకి పోయేవాడుకాదు. మాతో పాటేకల్సి భోజనంకూడా చేసేవాడు.

మరీ అంత బింకంగా నేను కూర్చోవడం కష్టమైపోయింది. అంత పనుపగా ఇంట్లో తిరుగుతున్న వ్యక్తిని ఎంతకాలమని దూరంగా వుంచగలం? నేను రేపు స్కూల్లో చెప్పవలసినదేదో చూసుకుంటుంటే... ఒక్కసారైనా చదువుకోనిచ్చేవాడుకాదు. చివరకు విసిగి అబ్బ ఏం గోల అని కసురుకుంటే, చిన్నపిల్లాడిలా లెంపలేసుకొని, టీచర్:

కోప్పడకండి, క్షమించండి-అని ముద్దుగా వెళ్ళిపోయేవాడు. పుస్తకం మీద దృష్టినిల్పికూడా అతను అమాయకంగా అన్నమాటలను నెమరువేసుకొని నవ్వుకునేదాన్ని "ఏం మధూ! ఒక్కరోజైనా నీవు చదివేట్లుగా అగుపడటంలేదు-" అని అంటే

"నాకు రానివి మీరు చెప్తారన్న ధైర్యంకొద్దీ"-అని అనేవాడు,

నానవ్వులో శృతికల్పి నవ్వేవాడు. నేను స్కూలుకు వెళ్ళేవేళ, అతను కాలేజికి వెళ్ళేవేళ, దారి పొడుగునా ఏదో చెప్పేవాడు. అతను చెప్పే విషయాలన్నీ సినిమావే! నేనంతగా వినేదాన్నికాదు. ఊ కొట్టడమొక్కటే -

మధు స్వభావంఎలాంటిదో తెలుసుకోవాలని వుండేదికాదు. కాని అతి చనువుగా మాట్లాడుతూ, మధ్య మధ్య అదోరకంగా చూసేవాడు.

ఆ రోజు సాయంకాలం అమ్మ పిల్లలను తీసుకొని గుళ్ళోకి వెళ్ళింది. వాళ్ళు వచ్చేసరికి పని ముగించుకోవచ్చని పెందరాళే వంట ప్రయత్నంలోకి దిగాను.

"ఇంట్లో ఎవరూలేరా?"

అంటూ మధు ప్రవేశించాడు.

నేను చెప్పాను.

నేను కూర్చోమని అనకుండానే మధు పీటవేసుకొని కూర్చున్నాడు.

"మీకు తోడుగా ఏదైనా పనిచేయమంటారా?" అన్నాడు.

"ఏం చేస్తారు?" అన్నాను.

"నేను చెప్పాల్సిన అవసరం లేదన్నట్లే మధు ఉల్లిపాయకాడలు తరగడం మొదలెట్టాడు.

"అయ్యో మీరెందుకు చేస్తారు?" అన్నాను.

"ఫర్వాలేదండి" అన్నాడు.

వంటింటిపని ముగించుకొని ఇద్దరం హాల్లోకి వచ్చాం.

మధు తాను చూసిన సినిమా కథ చెప్తున్నాడు.

"మీకు సినిమా టాపిక్ 'ఇంటరెస్టింగ్'గా వుండదా?"

"నేను అంతగా చూడను."

"ఈ వయసులోనే మీరు సినిమాలు చూడరా!"

మధు కదో ఆశ్చర్యం.

మళ్ళీ నా వయసేమిటి, నేనేమిటి అన్న ఆలోచనలు.మధు మాట్లాడేది వినిపించటంలేదు. అందరిజీవితాలు సుఖంగానే వున్నాయిగాని, నా జీవితమేమౌతుంది? ఇలా వంటలక్కలా, ఉద్యోగంలో, ఇంటియజమానురాలుగా అప్పులుచేస్తూ, కష్టపడుతూ, సంపాదిస్తూ కూడా నా కోసమని చిల్లిగవ్వ కూడా ఖర్చుచేయకుండా నన్ను నేనెంత కాలం కొవ్వొత్తిలా కాల్చుకోవాలో....



"మీ పెండ్లికాకుండానే మీ చెల్లెలి మధు సానుభూతితో అడుగు
పెండ్లి ఎలా అయిందండీ? మధు తున్నాడా:
ప్రశ్న. నేను చేసుకోబోయే పురుషుణ్ణే నా

చెల్లెలు చేసుకుంది. ఆనాడు నా చెల్లెలితో యెంతస్వార్థం? నన్ను చూడడానికి వచ్చినప్పుడు అతనిమీద యెన్నో కలలు గన్నాను. నేను, అతను కలిసి సంపాదిస్తున్న డబ్బుతో ఈ సంసారాన్ని తేలిగ్గా యీదగలననుకున్నాను. కాని అతనితో అంతస్వార్థమా - మీ ట్రాన్స్ఫర్ మా వూరికే చేయిస్తాను - మీరూ నేనూ కలిసి సంపాదిస్తున్న డబ్బుతో సుఖంగా వుండొచ్చు - అని ఎంత తేలిగ్గా అన్నాడు? నా కుటుంబం మీద అతనికి ధ్యాసేలేదు. అందుకే ఆ స్వార్థపరుణ్ని చేసుకోవటానికి ఇష్టపడ్డాను కాదు. ఆ అవకాశాన్ని నా చెల్లెలు ఎంతగా ఉపయోగించుకుందని! నేను నా చెల్లెలిలా చేయగలిగానా? నేను నా చెల్లెలిలా ఓ దారి అంటూ చూసుకోగలిగానా!!

మధుతో నేను మాట్లాడుతున్నప్పుడలా కాలం యెంత తొందరగా గడిచిపోయేదో తెల్సేది కాదు. మనసుకు బాధ అనిపించి అదోరకంగా వున్నప్పుడల్లా మధు వచ్చి కొంతసేపట్లో మళ్ళీ యీ లోకంలోకి నన్ను రప్పించేవాడు. నేను ఏమాత్రమైనా యింట్లో మాటాడగలుగుతున్నానంటే, నవ్వ గలుగుతున్నానంటే ఒక్క మధువల్లే!

నేను సుఖంగా వుండటం ఇష్టం లేనట్లో ఏమో, పిల్లలు పరీక్షఫీజు కట్టాలనో, చిన్నతమ్ముడు సినిమా చూడాలనో మారాం చేయడం ... ఇంట్లో వెచ్చాలన్నీ అయిపోవడం .... ఇలా బాధలు చుట్టుముట్టడం నెలనెలా రివాజైంది.

ఈసారి మధును అప్పుగా అడగటం ఇష్టమనిపించటం లేదు. మనిషి దృష్టిలో మరీ చులక నైపోతానేమో నన్న భయం?

ఎవరినీ అడక్కుండా ఎలా వుండగలం? నాతత్వం నీకు మొదట్నుంచీ తెల్సుగా సావిత్రీ? అందరితో అంతంతగా మాట్లాడితే ఈరోజులు గడవవు. మధును అవసరం వచ్చినపుడు మొగమాటం, సిగ్గులేకుండా డబ్బు అడగడం ఎలా అలవాటైందో—స్కూల్లో రామారావును అడగటం కూడా అలానే అలవాటు చేసుకున్నాను.

రామారావు - మధులా అతిచనువు తీసుకొని మాట్లాడేవాడుకాకపోయినా నేనంటే అదో రకమైన అభిమానం!

ఇచ్చేవాళ్ళున్నప్పుడు అప్పు పెరగకుండా వుంటుందా? దీనికి తోడుగా నా చెల్లెలుకూడ భర్తతో ఇంటికి వచ్చింది. వాళ్ళు వున్నన్ని రోజులు ఇల్లంతా హడావిడి. పని ఎంతకూ తెగేదికాదు. నేను చేస్తున్న పనిలో అమ్మ గాని, చెల్లెలుగాని, పిల్లలుగాని సహాయపడే వాళ్ళుకాదు ప్రొద్దల్లా చేసిచేసి అలసి గదిలోకి చేరేసరికి టైమెంతయ్యేదో? రేపు చెప్పబోయే పాఠం గురించి ఆ రాత్రి కళ్ళు బలవంతంగా తెరుచుకుంటూ, శరీరం స్వాధీనంలో లేకపోయినా చదివేదాన్ని. ఆరోజు వారం కూడా వచ్చింది. ఐనా విధిగా

యంత్రంలా బడికి వెళ్ళక తప్పలేదు. బడిలో రామారావు అన్నాడు - "అలా వున్నా రేమండీ" అని.

"బాగానే వున్నానే" అన్నాను లేని నవ్వు తెచ్చిపెట్టుకొంటూ.

"లేదు. అదోలా వున్నారు, సుస్తీగా వుందేమో - డాక్టరు పద్దకు వెళ్దాం రండి" అన్నాడు.

నేను వద్దన్నా వినకుండా రామారావు వినిపించుకోలేదు. ఇంటివాళ్ళలో లేని యీ ఆప్యాయత, ఆదరణ యీ రామారావులో యెందుకున్నాయి?

రామారావు నానుండి ఆశించే దేమిటి?

నేను రామారావునుండి యేం ఆశిస్తున్నాను?

ఏమాత్రం విసుగ్గావున్నా అతడు సహించేవాడు కాదు. అలా వున్నారేం అని వెంటనే అడిగేవాడు.

రామారావుకోసమై- నేను నవ్వడం అలవాటు చేసుకున్నాను.

ఒక్కరోజు రామారావు స్కూలుకి రాకపోయినా మళ్ళీ నా మనసు నా గురించి, నా బాధలగురించి జ్ఞాపకం చేసేది అందుకు పక్షానికి రెండు రోజు లయినా స్కూలుకు శెలవు పెట్టేవాడు. ఇంట్లో పిల్లలకి జ్వరం వచ్చిందనో. భార్యకు తలనొప్పనో చెప్పేవాడు.

రామారావుకూ నాకూ తేడా లేదని పించింది. స్కూలువదలి అంతా వెళ్ళి పోయినా ఆ గ్రౌండులో మే మిద్దరమే కూర్చొని వాళ్ళ జీవితాల గురించి వాళ్ళం చెప్పుకొనేవాళ్ళం. కుటుంబంలో తనకు శాంతిలేదని, యెండులో నైనా దూకి చావా లనుకుంటున్నానని రామారావంటే ఆతనిలో బ్రద్దలౌతున్న అగ్నిపర్వతాలను నాలో చూసుకొనే దాన్ని.


ఈ జీవితంమీద విసుగుపుట్టినప్పుడల్లా స్త్రీనై యెందుకు జన్మించానా అనుకొనేదాన్ని. కాని పురుషుడైన రామారావును చూస్తున్నప్పుడు మాత్రం యే చెట్టునైనా పడివున్నా బాగుణ్ణని పించేది.

నా పరిస్థితులన్నీ విని బాధపడి ఈ విషవలయంనుండి తప్పుకొని ఎక్కడికైనా లేచిపోరాదూ? సుఖపడరాదా? అని నీవు వ్రాసిన పుత్తరం....

పెళ్ళిచేసుకోకుండా యిలా యెంత కాలం సుఖాన్ని దూరం చేసుకుంటావని రామారావు అడగటం....

ఈవయసులోనే మీరిలా ఐపోయారెందుకని — మధు ప్రశ్నించటం నాలో ఘర్షణను రేపింది. నన్ను బ్రతుకనీసుకుండా చావనీకుండా నన్ను నేను వ్యర్థకంగా చూసుకొనే స్థితికి తీసుకెళ్ళాయి.

అవును. నేనూ సుఖపడాలి. నేను యెవరికోసం ఈ త్యాగం చేస్తూన్నట్టు. ఈ ఇంట్లో యెవరిదారి వారిదే అలాంటప్పుడు నా దారి నేనెందుకు చూసుకోకూడదు? నాకు కోర్కెలు లేవా? నాకు మనసు లేదా? నేనూ అందరిలా జీవిం


తలనొప్పి?
అవేదన్
చిటికెలో పోగొట్టుంది
అవేదన్ తలనొప్పి,
ఇతర శరీర
సురక్షితముగా,
నివారణచేస్తుంది.

చొద్దా? నా జీవితానికి ముద్దూ ముచ్చట అంటూ వుండొద్దా? — అన్నయ్య, అక్కయ్య, చెల్లెలు వీళ్ళంతా సుఖ పడటంలేదా? నిజంగా వీళ్ళు అన్నట్టే త్యాగానికి బలి అయ్యానా?....

ఇక నిద్రకూడ పోయింది. ఇంట్లో అందరూ నిద్రపోతున్నారు. కంటినిండా నిద్రపోనిది నే నొక్కదాన్నే. మధు గదిలో లైటింకా వెల్గుతూనే వున్నది. ఇప్పటికే రెండుసార్లు మంచినీళ్ళకని గదిలోకి వచ్చాడు. మధు నిద్ర పోలే దెందుకు? మధుకి కూడా నాలాటి ఆలో చనలేనా?

"మధూ" అంటూ అతని గదిలోకి ప్రవేశించాను మొదటిసారిగా. ఉలిక్కి పడ్డాడు.

నాలో తిరుగుబాటు. నేనూ - నాపరి స్థితులు అన్న ధోరణిలో లేను. అంద రితో సుఖపడాలన్న దొక్కటే తెల్సు.

"రండి....రండి" అంటూ కుర్చీ వేశాడు.

నేను కుర్చీలో కూర్చోలేదు. నేరుగా మంచంమీదనే కూర్చున్నాను. మధు చూపు ఎప్పటిలా వుంది. ఈ రోజు నా చూపులోనే భేదం—

"ఇలా వచ్చారే?"

"రావాలనే"

మధు కూర్చున్నాడు. మధుకు నా మీద సానుభూతి వుంటుందా? నన్ను స్వీకరిస్తాడా? నా జీవితాన్ని మారు స్తాడా!

"మధూ, నీచనువు, మాటలతీరుతో ధైర్యంచేసి నీగది కొచ్చాను. నే చెప్పేది విను. ఇంతకాలం ఈ యింటి కోసం నాదంటూ వొకటి ఏర్పరచుకో లేకపోయాను. వానకూ ఎండకూ తడిసి ఆరిపోయే రాయిలా బ్రతికాను. ఇప్పుడు...."

మధు పెదవులమీద నవ్వు.

కొడుకు : (తండ్రితో) మీరు పుట్టిం దెక్కడ?

తండ్రి : "న్యూయార్కు" లో

కొడుకు : "మమ్మీ" పుట్టిందెక్కడ ?

తండ్రి : "లాస్ ఏంజిల్స్" లో

కొడుకు : నేను ?

తండ్రి : "అల్బూకర్కు" లో

కొడుకు : మనం ముగ్గురూ ఎలా కలిసాం. ఆశ్చర్యంగా ఉందే :

"ఇలా యిక బ్రతకలేను. నేను బొమ్మనుకాను. నాలో కోర్కెలు లేక పోలేదు. నిజం చెప్పు మధూ! నామీద నీకు సానుభూతి వుందా?"

"ఇష్టం వుంది" అన్నాడు మధు.

"నన్ను పెళ్ళిచేసుకొనే ధైర్యం వుందా?"

"పెళ్ళా?"

"మరేం—"

మధు ముఖంలో కళలేదు.

"ఇన్ని రోజుల నీ చనువు....నీ మాటలు . నాకోసం కాదా?"

"మీకోసమే! కాని పెళ్ళంటూ మనకు జరగదు.

ఉలిక్కి పడ్డాను. నన్ను చూసుకుని అసహ్యపడ్డాను. మధు చెప్పుతున్నది మనసు కెక్కడం లేదు. వేల డబ్బు కోసం మెడిసిన్ చదువుతున్నాడట.

ఈ మనిషిలోని కోర్కెను చూసి జాలిపడాలో నాలోని బలహీనతను చూసుకుని ఏడ్వాలో

"తలిదండ్రులకు భయపడే వాడి వైతే ఇద్దరం లేచిపోదాం" అన్నాను.

మధులో చలనం లేదు.

చలనం లేనట్లే నేను తిరిగి నాగది చేరాను,

ఆ రాత్రంతా అలాగే వుండిపోయాను. కొన్ని రోజులపాటు మనిషిని కోలుకోలేకపోయాను. జీవితంలో సుఖపడతానన్న నమ్మకం పోయింది. ఐనా సిగ్గుపడలేదు, ఆరోజు నన్ను చేసుకుంటానన్న చెల్లెలు భర్తకూ, మధుకు తేడా లేదనిపించింది.

...నీ వన్నట్లే పెళ్ళి చేసుకున్న వాళ్ళంతా సుఖపడటంలేదన్న మాటలు చెవుల్లో ఎప్పటికీ మ్రోగుతున్నాయి. రామారావు పదేపదే పలకరించేవాడు.

ఆ సంధ్యవేళ రామారావుతో తీవ్రంగా అన్నాను.

రామారావుగారూ! జీవితమంటే ఏమిటో ఇప్పుడుగాని పూర్తిగా తెలియటంలేదు. అంతమంది అన్నీ అనుభవించలేరు. జీవితానికి ముద్దు ముచ్చట తీరాలంటే అందరికి సాధ్యమౌతుందా?

"కాని జానకీ....ఇలా ."

"ఇలా వుండిపోవాలని నాకూలేదు. పెండ్లి చేసుకొని మీరు సుఖపడుతున్నారా? కొంతలో కొంతైనా పడుతున్నానంటారు. కష్టపడుతున్నా మీ జీవితాలకు తృప్తివుంది. ఆ కష్టాలు మీకు అప్పుడప్పుడు వచ్చే సుడిగాలులే. జీవితంలో నేను చేసిన పొరపాటల్లా స్వార్థపరురాలను కాకపోవటమే. ఈ వయసులో కళ్ళు తెరుస్తున్నాను. సుఖపడాలనుకుంటున్నాను. తృప్తి పడాలనుకుంటున్నాను ఎక్కడికైనా . . ఎవడితోనైనా .. లేచిపోవాలనుకుంటున్నాను? ఎవరైనా కావచ్చు, మీరైనా కావచ్చు!"

ఇలా అన్న తరువాత నాకు నేనే నవ్వుకున్నాను,

మధు కొన్ని ఆశలకు కట్టుబడ్డవాడు!

రామారావు కొన్ని జీవితాలకు బందీ! పెళ్ళాం - పిల్లలు, అతనికి సుఖపడాలనివున్నా సుఖపడలేక పోతున్నాడు.


రామారావు భయపడ్డున్నాడు. పిరికివాడు. లేచిరాడెందుకు నాతో

ఇదంతా ఎందుకు రాస్తున్నానంటే, ఇకనైనా నామీద సానుభూతి చూపిస్తావని.

"సావిత్రీ! కష్టపడుతున్నాను. పిల్లలను పెద్దవాళ్ళను చేస్తున్నాను. అమ్మ కోప్పడ్డా నవ్వుతున్నాను. పిల్లలు మారాంచేసినా ప్రతిమాలుతున్నాను. ఎప్పటిలాగేరోజులు గడుపుతున్నాను. జీవితంమీద ఆశపడటం లేదు, నిరుత్సాహ పడటం లేదు. అయినా పీడకలలా, మీరు కల్పించిన భావాలవల్ల లేచిపోవాలనే కోర్కె కలుగుతూనే వుంది!

ఎన్నడో ఏరోజు జానకి లేచిపోయిందంటే ఆశ్చర్య పడాల్సిన పని లేదు. కాని, ఆరోజంటూ వస్తుందా అని!—

• ••



రెండే రెండు

1. మన దురదృష్టం, అవతలివాడి అదృష్టం - ఈ రెండూ భరించలేనివి.

2. సులభంగా ప్రారంభమయి, కష్టంమీద ముగిసేవి రెండే వున్నాయి. యుద్ధమూ, ప్రేమ.

3. మన జీవితాలు నాశనమవడానికి రెండే కారణాలు కన్పిస్తాయి. ప్రథమార్థంలో మన తల్లిదండ్రులు, ద్వితీయార్థంలో మన పిల్లలు.

4. ప్రపంచంలో ఇద్దరే గొప్పవాళ్లు వున్నారు. మరణించినవాడు, పుట్టనివాడు.

5. జీవితంలో చెయ్యవలసిన పనులు రెండే వున్నాయి. ఒకటి కోరుకున్న దానిని తెచ్చుకోవడం. అలా కోరితెచ్చుకున్న దానిని అనుభవించడం.

6. ప్రపంచంలో రెండు రకాల మనుష్యులున్నారు. చెప్పడానికి ఎన్నో వుండి ఏమీ చెప్పలేనివారు. చెప్పడానికి ఏమీలేక ఎప్పుడూ ఏదో చెప్పేవారు.

8. మనం భయపడనవసరం లేని రోజులు రెండే వున్నాయి. అవి నిన్న, రేపు.

సేకరణ : తాజీప్రసాద్.



జోగులు

అందే గోపాలకృష్ణమూర్తి

"వో బీడీకట్టిలా పారేయ్ కనకాలూ"- అన్న జోగులు కంఠం విని విరుచుకు పడింది పద్దెనిమిదేళ్ళ కనకం.

"బీడీ కట్టానేదు,సుట్టముక్కానేదు. ఆ జోగులుగాడు దుకానం కాడికొత్తె కాళ్ళిరిచీమన్నాడు మా అయ్య, సీసు రెట్టి బాదీమన్నాడు, పేణ్ణీలు ముఖాన

ఖర్లీమన్నాడు. ఆఁ, యేటనుకున్నావో, యేటో! జోబులుకొట్టే యెదవలందరికీ అరువెట్టేందుకేటి మా అయ్య దుకానవెట్టేడు, యెల్లెల్లు, యెదవ్వేసాలెయ్యమోక, ఆఁ-"

"మీ అయ్య వినేటనకుండా నే సెప్తాలేయే, ఆడికీ నా కూ య్యే ది మామ్మూలే లే. పారేయ్ ఓ బీడీకట్ట"- చొరవగా చెయ్యి జాపేడు జోగులు.

"ఆఁ, సెప్తుంటే నీక్కాదూ, నెగు నెగు దుకానం దగ్గిర్నించి. పాతబాకీ అనా పైసల్తో ఋచ్చేదాకా దమ్మిడీ అరువెట్టద్దన్నాడు, యెల్లెల్లు?"

"యెల్తాలేగాని, అద్దంలో సూసుకో ఓమాటు. కోపంగా వున్నప్పుడెలాగుంటావో తెలుస్తాది. అచ్చు సినేమాలో "సాయిత్తిరి" లాగానే సూత్తన్నావ్"- అంటూ చిన్న చిటికేసి నవ్వేడు జోగులు.

ఈసారి కనకం మెత్తబడింది. కనకం బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కిపోయినయ్. కళ్ళల్లో అదోలాటి వింత కాంతి తళుక్కుమన్నది. క్షణంపాటు బుగ్గమీద చెయ్యిపెట్టుకుని, ఒక్కసారి ఉలిక్కిపడి సంబాళించుకొని, మళ్ళి పెంకిగా "సాలుసాల్లే, వకసెక్కేలాడమోక! ఆకరిసారిగా యిస్తున్నా, ఆఁ బాకీ అంతా జోబీలు కొట్టే తీరుత్తావో, జూదమాడె తీరుత్తావో, రెండ్రోళ్లో అంతా ఇచ్చేపొవ్వేతే కాళ్ళిరగొట్టేత్తావని సెప్పమన్నాడు మా అయ్య!-" అంటూ బీడీకట్ట నొకదాన్ని జోగులిమీదకు వయ్యారంగా విసిరింది కనకం.

తాపీగా ఓ బీడీ వెలిగించాడు జోగులు. ఓ దమ్ములాగి 'తుపుక్కు'న ఉమ్మి, బీడీని పళ్ళమధ్యనొక్కిపెట్టి, పొగవదుల్తూ "సూసేవా కనకం!" అన్నాడు దేనికో ఉపోద్ఘాతం ప్రారంభిస్తున్నట్టుగా.

"ఏటి సూసేది, నీ దొంగ మొహం!-" ఈసడించింది కనకం. అదేం పట్టించుకోలేదు జోగులు,

"సూడు, ముందొచ్చి బీడీ కట్టిమ్మంటే "ఛీపో"మ్మన్నావ్, సరే, నీ మనసుకి కాసేపు సంతోషం కలిస్తే వొక్క బీడీకట్టేటి, పదైనా అనువిచ్చేస్తావని నాకు తెల్సు. అంచేతనే నువ్వు సినేమాలో 'సాయిత్తిరి' లాగున్నావన్నాను. నీ మనసుకానందమైంది, నే నడిగిందిచ్చేసేవ్. ఔనా? అంటేయేటన మాటా, నీసేతపన్జెయ్యించుకుందికి వున్న సంతోష పెట్టాల్సొచ్చిందన్నమాట! నువ్వు కుర్రముండవి. నోకమంటే యేటో తెల్దు. యెంతసేపూ యెన్టీవోడు, సాయిత్తిరి, జమునా- యీళ్ళు తప్ప నీకు బైటపెపంచకం తెల్దు. అంచేత సిన్నమాటతోనే సంబరపడిపోయి నాక్కావల్సిన పన్జేసిపెట్టేవ్. అవునా? మరి నోకంలో అందరూ నీలాటి యెర్రిబాగులోళ్ళే? ఆడితల యీడికీ, యీడితల ఆడికీ సెకసెకా నువ్వు కోకలు మార్చినట్టు మార్చిగల్రు. ఆడి జుట్టుముడి ఈడిక్కి, ఈడి జుట్టు ముడి

ఆడికీ యేసి, యిద్దర్నీ, సైదులుగాడు తోలుబొమ్మ లాడించినట్టు- ఆడించి గల గొప్పగొప్పోరుంటారు కనకాలూ ఈ భూపెపంచకంలో! అందరి మనసులూ ఆనందపెట్టి పనుల్జేయించుకోవాలంటే సిన్నసిన్నమాటల్జాలయ్యేనుకున్నావేటి? పెద్దపెద్ద మాటల్తేవాల! మాటల్దెస్తే, మిద్దిమీదున్న మినిస్టేర్నైనా సరే, కారుల్లో తిరిగే కలట్టేర్లన్నసరే, నీక్కబురంపి మకీ పన్జేసి పెడ్తారు. ఆళ్ళూసి సెప్తే నీకేటి తెలుస్తదిగాని, సూడు, నీ దుకానాన్కి రుసుం సెల్లించడం ఆలిసమైందనుకో, మున్సిపాల్టీ వాడొస్తాడు, ఆడికో బర్కలీ సిగరెట్టూ, ఐసులో యేసిన కలరుకాయా యిస్తాడు మీ అయ్య. అదిచ్చుకుని మళ్ళీ మీ దుకానం కేసి, మీ అయ్య కబురెట్టే దాకా రానేరాడు మున్సిపాల్టీవోడు. అవునా? సీకట్లో లైట్లేకండా సైకిలేసుకొస్తుంటాడు మీ అయ్య. బీటు పోలీసు పట్టుకుంటాడు. కేసు బనాయిస్తానంటాడు. కోర్టు సుట్టూ తిప్పుతానంటాడు. మీ అయ్యేటిసేస్తాడు? వొకటో, రెండో అందిచ్చి దణ్ణం పెట్టొస్తాడు అంతేనా? మొన్న మీమేనత్తనీల్లాడినపుడు మీ మావేటి సేసేడు? గేటులోపలికి ఆడమనిషున్న రిక్షా నొగ్గడానికి ధర్మాసుపత్రి గేటుకాడోడికి కాఫీ డబ్బుల్నించి, కడుపులోంచి పిండాన్ని బైటికి లాగిన డాకేటరు జాబుగోరి ముడిపిదాకా మూడు నాలు గొందలు పోసేడానేదా? ధర్మాసుపత్రి కదాఅది సబువేమరి? అది నాయమే? ధర్మఁవే? సూడు కనకాలూ, న్యాయానికీ, ధర్మానికీ సూకల్లేవీ భూమ్మీద. మాయా, మతలబూ, ఘరానా, మోసం- వొ- ఇయ్యుంటేనే మేడలుకట్టీగలవ్, వూళ్ళో గొప్పోడి పక్కన సోగ్గా కూసుండగలవ్, ఆనక నీ సుట్టూతలా సేర్మెన్లూ, కలకటేర్లూ, యినస్పెక్టర్లూ, మినిస్టేర్లూ కార్లేసుకు తిరిగేస్తారు. అప్పుడే, కాలుమీద కాలేసుక్కుని "రాజుని తాతా" అని పిల్చిగలవ్. అంచేత, మోసం సెయ్యాల, లంచాలెట్టాల, పనులు సెయ్యించుకోవాల, నేపోతే బతకలేవ్ కనకాలూ, బతకలేవ్! తెల్సిందా?"

బీడి కాలుస్తూ, ఏదో ఆలోచిస్తూ చెప్తున్న జోగులివైపు చిత్రంగా చూస్తూ కూర్చుండిపోయింది- కనకాలు. ఏఁవీ తెలియని కనకాలుకి జోగులి మాటల్లో ఎన్నో నిజాలున్నట్టనిపించింది. అన్నీవిని, ఎన్నో కొత్త విషయాలను తెల్సికొన్న సంతృప్తితో, "ఇంతలేసి నీతులూ, పువన్నేసాలూ సెప్తావ్, ఆ ముందా దొంగతనం మానీసి, హాయిగాబతకలేవ్ జోగులూ? ఇన్ని నీతులు సెప్పే నీకు దొంగపన్జెయ్యటం తప్పని తెలవదా? అంటూ ఎదురు ప్రశ్నవేసింది కనకాలు.

"నిజఁవే కనకాలూ నిజివే. దొంగపన్జెయ్యడం తప్పు కాదనేవలన్నారు? కొందోకళాసు పుస్తకంలోనూ అదే

జ్యోతి చైత్రమాసం సినిమా

పాటలపోటీ బహుమంతి గ్రహీతలు

1. ఎమ్. రామచంద్రరావు ఇం. నెం. 9-2-627 రెజిమెంటల్ బజారు, సికింద్రాబాదు.

2. గునుపాటి కస్తూరి పిళ్ళై. పోస్టాఫీస్‌రోడ్; కోట (పో) నెల్లూరు జిల్లా.

3. కె. యస్. రాఘవేంద్రరావు. ఇం. నెం. 2-185 కుంతాలమ్మ కాంపౌండ్, న్యూ టౌన్, 2 వ రోడ్, అనంతపూర్.

4. జి. ప్రసాదరావు, కాపు వీధి "ఆపోజిట్ టు" ఆనంవారి హౌస్; నెల్లూరు.

5. కుమారి ఎ. సి. నీరజ. కేరాఫ్ ఎన్. రామయ్య, చింతమవారి వీధి, కావలి (నెల్లూరు జిల్లా)

6. జి. బి. శాస్త్రి 45-38-10 జగన్నాధపురం, విశాఖపట్నం-4

7. ఆర్. బి. శాస్త్రి. పి. హెచ్. యస్. డిపార్టమెంట్, ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా, డివిజినల్ ఆఫీస్, హైదరాబాదు-4.

8. కుమారి కె. సంధ్యారాణి. కెరాఫ్ డా. కె. రామచందర్, ఎమ్. బి. బి. యస్. అఫీషియల్ కాలనీ, మహారాణీపేట, విశాఖపట్నం-2

పాఠం నేర్పిస్తారు, పోలీసుబాబూ అదే మాటంతాడు. కోరట్‌లో జడిజీగోరూ ఆ వూసే సెప్తాడు. యిప్పటికీ నానూ తప్పేనంటా. కాని అది సెయ్యటం యెవరు మానన్నారు ? నా బోటోడు సేస్తే యెంటనే దొరికిపోతారు గనక అది దొంగతన వన్సెప్పి జెయిల్లో యెడ్తున్నారు. హై క్లా సో ళ్ళు, పెద్ద పెద్ద ఆ ఫీ స రు బాబులూ సేసేదే తెలుసుకున్నావ్ ? ఆరు, ఆ మారాజులు దొంగతనాన్ని దొం గ త నం లా సెయ్యరు. హై క్లా సో రు గ న క హై క్లా సు గా నే సేస్తారు. ఆరు ఓ లెక్క దొరికేట్టుగా పెయ్యరీపన్లు. ముందు ఆరికింద పంజేసే వుజ్జోగుల్ని అడ్డెడుకు సేస్తారు. ఒకేల దొరికిపోతే సిన్నవుజ్జోగాలోళ్ళ పీకలు పోతయ్. పెద్ద బాబులు యింకా దొరల్లాగానే సోకు సేస్తారు. నా బోటోడు దొంగతనంసేస్తే పక్కోడికి తెలిసే తెలీను. ఆడికి బాదే అంటదు. సాఫీగా, సడీ సప్పుడూ లేకండా జరిగిపోద్ది. పెద్దోరుసేస్తే, అబ్బ అలాక్కాదు. మనిషిని పట్టుకు పిండ్రించేస్తారు; ఆణ్ణి రాసి రంపానెట్టి ఆడిసేత డబ్బు కక్కిస్తారు. ఆణ్ణి సిత్రవాధసేసి, నరకం సూపించి, ఆడి తిప్పలాడికెట్టి, ఆడి సొమ్ముకాజేసి, "యిం కె ప్పు డూ యిలాటి పనెయ్యమోక" అన్జెప్పి ఒగ్గిస్తారు. ఈటన్నిటినీ దొంగతనాలన్రు. "లంచం తినడ"వని అం దం గా అంటారు. అంటే "దోపిడీ" అన్న మాట. యెంతపెద్ద హోదా, వుజ్జోగం అయితే అంత బాగా దోపిడీ చేస్తారన్నమాట। అంత తెలివిలో, అంత చలాగ్గా మసుల్తారన్నమాట। అయితే కనకాలూ, ఈ దొం గ త నా లూ, లంచాలూ, దోపిడీలూ ఏదోవో రోజున తెలిసిపోతయ్‌గదా। మన సర్కారోళ్లు యీళ్ళతో పనులు సె య్యి స్తూ, యీళ్ళమీదే వో కన్నేసి పుంటారన్న మాట. యెలాగైనా సర్కారు సర్కారే గదా ? యెన్ని తెలివి తేటలూ, అనుభవాలూ లేకపోతే సర్కారోళ్ళు ఆ పొజిషను కెళ్ళగల్రు? అలాగ, సర్కా

టీచర్ : చంద్రుడు, చైనా- యీ రెంటిలో మిక్కిలి దూరంగా నున్నది ఏది ?

విద్యార్థి : "చైనా"

టీచర్ : అట్లని ఎందుకనుకున్నావ్ ?

విద్యార్థి : ఎంత రాత్రియైనా మనం చంద్రుణ్ణి చూడగలం గానీ "చైనా" ను చూడలేం.

రోళ్ళు పెద్దపెద్ద ఆఫీసరు బాబులమీద. అంటే యెవరనుకున్నావ్, మన యినస్పిట్టర్లూ, యస్సయ్య బాబులూ, సూపణ్టెంటు బాబూలూ, ఆళ్ళకంటె యింకా పెద్ద పెద్ద ఆఫీసరు బాబు గోర్లన్నమాట -నిగా యేసుంచి, పైమొచ్చీతలికి కిసుక్కున్నాక్కసి, వుజ్జోగాల్లోంచి పీకిపారే సరన్నమాట! సదూరాని దానివి, ఈ వూసులన్నీ నీకేటి తెలుస్తయ్‌లే, పేపరు సదం గలిగితే యిలాటి యెన్నో! అంచేత, పేదోడూ సేస్తాడు దొంగతనం, గొప్పోడూ సేస్తాడు. అది తప్పని తెలిసినాసరే అది జరుగుతానే వుంటది. తప్పుపడతానే వుంటది, నాకు తెలీ కడుగుతాను కనకాలూ, మీ అయ్య ఈ కొట్టెట్టినా, నేను జోబీలు కొట్టినా, కష్టంపోగపోదు అడుక్కున్నా, ఆఫీసరు బాబులు వుజ్జోగం సేస్తూ లంచాలు తిన్నా, సక్కని ఆడగుంట వొల్లమ్ము కున్నా, అంతా యెందుకు? కడుపు కక్కురితికేగదా? ఆ కగుపుకోసం ఎవుడికి సేతనైనవి ఆడు సేస్తా వుంటాడు. అందులో తప్పేటి?" అంటూ మరో బీడీ వెలిగించాడు జోగులు.

"మా గొప్ప వుపన్నేసం యిచ్చేవు గాని, యింకసాల్లే, యెల్లు, కాలేజీ వొగ్గే యేళైంది. యిస్టూడెంటు కుర్రోళ్ళ సిగరెట్ల బేరాలొస్తయ్. యెల్లెల్లు"-అన్నది కనకాలు, జోగులి తెలివితేటలకు లోపల్లోపలే మెచ్చు కుంటూ.

"యెడతా, యెడతా; అదిగో, నాకూ బేరం తగిల్నట్టున్నాది. ఆ యెఱ్ఱకారు సూడు"-అంటూ ఆ జంక్షన్‌లో అప్పుడె ఆగిన పొడుగాటి ఎఱ్ఱకారునూ, దాన్లోంచి వయ్యారంగా దిగి, రోడ్డు మీదున్న పాతికేళ్ళ "అబ్బాయిగోరి" దగ్గరికి ఎంతో ఆనందంగా నవ్వుతూ వెళ్తున్న ఓ "గొప్పింటి అమ్మాయి గోరి"ని సమీపించాడు జోగులు.

"వోహో! ఆ బాబుగారి పేరు గోపాలం బాబన్న మాట! ఈయమ్మా యిగోరిపేరు వుషమ్మగోరన్నమాట! వొకర్నొకరు రోడ్డుమీదన్నూసుకొనేసరికి వొాలు మర్చిపోయి, యింగిలీసులో పేల్లెట్టి, కేకేసుకుని, సుట్టుపక్కలేటి జరుగుతుండాదో కూడా నూస్కోకుండా, వుసారుగా వూసులాడేసుకుంటున్నారు రోడ్డుమీద. కారు తోలడ మొచ్చిన ఆడపిల్లలంతా సినేమాల్లోలాగా రోడ్ల మీదే అబ్బాయిగోర్లతో ముచ్చట్లాడ్తా రన్నమాట! ఆడుకోండమ్మా ఆడు కోండి. తటలాటో ంచేాని మాకు కడుపుల్నిండవ్" మనసులో నే సుచ్చట పడ్తూ కారు ప్రక్కనే నిల్చుని అటూ ఇటూ చూసి, మెల్లగా "డ్రైవింగుసీటు"లో ఉన్న "హేండ్ బ్యాగ్" మీదకు చెయ్యి పోనిచ్చి, మరు క్షణం ప్రక్క సందులోకి మాయమై పోయాడు జోగులు.

"మూడొందల యాభై అయిదు న్నర, వొక పెవాల రంగు కణికి, వో పువ్వుల జోలురుమాలూ-వావుంది, లేసి నేళ గొప్పది. ఈ దెబ్బతో సిల్లర బాకీలన్నీ తీర్సిసారేయాల!"-"హేండ్ బ్యాగ్" లో సరుకు చూసుకుని మురిసి పోతూ హూషారుగా ఈలేసుకుంటూ. ఏదో జ్ఞాపక మొచ్చినట్టుగా "ఆఁ!" అనుకొన్నాడు జోగులు. రెండుమూడు సందులు తిరిగి, ఓ పెద్దసెజు పాక దగ్గరి కెళ్ళి" సింహాచలం మావోయ్!" అన్నాడు ఊపుగా.

"రారా జోగులూ రా, సందేలడా బేరం లావవ్వనేదు. యిది గో, ఈ పంతులుగోరు వో పావలా సిల్లర డబ్బు లేసుకొచ్చి గళాసు కావాలన్నాడు. కాసేపుంటే ఆళ్ళ గుంట ట్టొచ్చి మిగిలిన సిల్లర యిస్తాదంట; పోన్లే బతికి పెడ్డోళ్ళగున్నాడు. యే కష్టఁ రొచ్చిందో యేటో లెమ్మని ఓ గళాసందిచ్చే. నాలుగ్గుటకలు మింగి అలా తొంగుండి పొయ్యేడు యెళ్ళ మంటే పెళ్ళడు. యెక్కడో బళ్ళో మేష్ట పని సేస్తేట్ట! మజ్జలో వుజ్జో గంలోఁచి తీసేసి పొమ్మన్నార్ట సర్కారోళ్ళు యేదో గోడు సెప్పుకుని నా ప్రాణం తోడేసీసిడంటే నమ్ము జోగులూ! మనం మాత్తర వేటి సెయ్యగలం? వుజ్జోగంలోంచి సర్కారోళ్ళు పీకేస్తే, యీ ముసిలోడు మన ప్రాణానికి మేకై కూసునేట్టున్నాడు. యీయేళ వో పావలా సిల్లరిచ్చి అర గళా సిమ్మన్నాడు. రేపటేల వొట్టి సేతుల్తో వొచ్చి రొండు గళాసు లిమ్మంటాడు. అప్పుడేటి సెయ్య గలం? వోరి జోగులూ, యేటి ముసిలోణ్ణి అలా మొగాదిగా సూస్తన్నావ్? మేస్టరుగోరు నీ కెరుకేటి?" - మాట లాపుజేసి జోగులివైపు ప్రశ్నార్థకంగా చూసేడు. "కల్లుపాక ప్రొప్రయిటరు సింహాచలం!"

"సింహాచలం" మాటలను పట్టించుకోకుండా ముసిలాయన వైపు తిరిగి "బాబూ, తమరు లెక్కల మేష్టారు గోరేటి?" అన్నాడు జోగులు వినయంగా.

మైనం రాసినట్టున్న వంచెతో, నల్లటి చిరుగుల కమీజుతో, లోతుకు పోయిన ఎఱ్ఱటి కళ్ళతో, పీక్కుపోయిన దవడలతో, అట్టలు కట్టేసిన జుట్టుతో, చిందర వందరగా అన హ్యాంగా పెరిగిపోయిన గెడ్డంతో, అప్పుడే తాగిన కల్లు కంపుతో, సగం కాలిపోయి బతికొచ్చిన శవంలాగున్న "ముసిలాయన" అంత మైకంలోనూ జోగులివైపు "ఔ" నన్నట్టు దీనంగా చూసేడు.

చలించిపోయేడు జోగులు. అక్కడే వున్న బల్లచెక్కమీద కూలబడిపోయి "రామ రామ!" అనుకొన్నాడు. "భగవంతుడా! యెంతెంతోళ్ళని యెలాసేసి పాడేసావయ్యా! నీకు నిజంగా న్యాయమంటే యేటో, ధరమ

చంటే యేటో తెలు. నిన్ను నమ్ముకునోన్డికి నూకల్లేవ్. నీకు సెయ్యెత్తి దండమెట్టేవోడికి గుక్కెడు గెంజి నీళ్ళన్నా పొయ్యవ్ ! రామచెంద్రా-"

"యేటిరా నీ సొద ? యెవరీ ముసిలాయన ? యేటి, యెప్పుళ్ళేంది నువ్వేటిలా అయిపోతన్నావ్ ?" విస్తుబోతూ అడిగాడు 'సింవాచలం'.

"యేట సెప్పేది సింవాచలం ? యీ బాబుగోరు, ఈ మేష్టరుబాబుగోరు నాకు సిన్నప్పుడు సదువు సెప్పినాయన, నాకేటి యెంతమంది గొప్పింటోరికీ యెంతమంది గొప్ప గొపోళ్ళరికో, సెవి మెలేసి సదువు సెప్పేవోరు. ఈరికాడ సదుంకునోళ్ళు యిప్పుడు పెద్ద పెద్ద కలకటేర్లూ, యినస్పిటర్లూ సేస్తన్నారు. 'నా దగ్గర సదూకునోళ్ళంతా గొప్ప గొపోళ్ళరై పోతార్రా. అప్పుడ్నె నెవరో మీ మొఖాలకి గురుంతడు. నాకు మాత్రం ఫలానావోడు నా దగ్గర సదూకున్నాడన్న సంతోసం యెప్పుడూ వుండిపోద్ది' - అనేవోరు సింవాచలం ఈ మేష్టరుగోరు. అయితే నా బోటోడున్నాడనుకో, యిలా సెడిపోయినోడు పాటాలు సెప్పేయేళ యినేవోణ్ణేటి ? యెప్పుడు పంతులుగారు 'బోరుడు' కేసి తిరుగుతారా, యెప్పుడు బైటికి ఉగేద్దామా-అనే శూసేవోణ్ణి. అందుకే యిలా తగలడిపోయేను సింవాచలం మావా ! అయితే యీ బాబుగోరి కేటి యీ అన్నేయం ?


"మనవెటి సెయ్యగలం సోగులు ? వొకణ్ణి బాగు సెయ్యాలన్నా వొకణ్ణి మాసెయ్యాలన్నా అంతా ఆ భగవంతుడిష్టం. నువ్వూ నేనూ యేటి సెయ్యగలం ? యింద యీ గళాసిచ్చుకో-"

సింవాచలం అందించిన గ్లాసును రెండు గుక్కల్లో ఖాళీ చేసి ప్రక్కన పెట్టేడు సోగులు.

"అన్నట్టె మేష్టరు బాబుగారూ. తవరికి ఓ గుంటడుండేవోడు, అ.. ఆడిపేరు రావుడు, రావుడేం సేస్తన్నాడు బాబు ?"

రాముడి పేరు విని మరోసారి తలెత్తి సోగులివైపు చూసేడు మాస్టరుగారు.

"సింవాచలం మావా ! మేష్టరుగోరికి అప్పుడో పదేళ్ళ గుంటడుండేవోడు. ఆ గుంటడు లెక్కలు సేసేవోడు, ఓయబ్బో వొందకొండి ! యిస్కూలంతా ఆ గుంటడి గురించి యిసిత్రంగా సెప్పుకునేవోరు, పెద్దోడై నాక యింజనీరు బాబై పోయి, తెల్లదొర్లు కట్టిన 'గోదారి బిడ్జి' పడిపోతే ఈ వాడే అంత 'స్టాంగు' గానూ కట్టెసడని మేష్టరుగోర్లంతా అనుకునేవోరు. ఆ బాబు యేటి సేస్తన్నాడో యేటో ! మన మేష్టరుగోరికి 'వొళ్ళష్మి' అని సూడ ముచ్చటగుండే ఓ అమ్మాయుండేది. అచ్చు సినేమాలో హెరోయినే అనుకో ? ఆ యిమ్మ యెంత సూరు కనుకున్నావ్ ? విద్యేలు పదివినోడితో కూడా తడుంకోకండా యింగిలీసులో మాట్లాడీసేది. అందరూ యింగిలీషు



ముక్క నోట్లో తిరక్క ఆయమ్మాయి కేసి విచిత్రంగా సూసీవోరు. ఆయమ్మ యింగిలీసులో కాలేజీ మేష్టరమ్మ అయిపోద్దని అందరూ సెప్పుకునే వోరు. మరాయమ్మ ఏటి సేస్తందో ఏటో ?"

"యేం సేస్తది, మేష్టరుబాబు పెళ్ళి సేసుంటాడు. పిలా జల్లాతో కాపురం సేస్తుంట దెక్కడో" – తన పని చేసుకుంటూనే సమాధాన మిచ్చేడు సింహాచలం.

"ఆయమ్మన్నా యీ బాబుని కూసింత దగ్గిరెట్టుకోవద్దా ? యెంతైనా కన్న తండ్రిగదా ! కష్టాల్లో వున్నేడు కదా ! యేనూలే, ఆ అల్లుడెవాడోడో ? ఏదో చెప్తున్న జోగులు గుమ్మంలోంచి లోపలికి తొంగి చూస్తున్న ఓ 'బస్ స్టాండ్ల [illegible]ణ్ణి' "పోరా పో పండా

అడ్డాక యెవరికొక్కానలి నీబాస్రూట్లు!" అంటూ మందలించాడు. కుర్రాడవేమీ విన్పించుకోలేదు. పెట్టె బైట పెట్టి ఒక చేత్తో మాసికల నిక్కరును పైకి లాక్కుంటూ, కళ్ళమీద పడుతున్న జుల పాలను వెనక్కు విసురుకొంటూ లోపలి కొచ్చి ముసిలాయన దగ్గిర ఆగి, తట్టి లేపి ఆయన చేతిలో కొంత చిల్లర పెడుతూ "ముప్పై అయిదు పైసలు నాన్నా!" అన్నాడు ముదిరి పోయిన కంఠంతో.

అదిరిపడ్డాడు జోగులు! ఒక్క సారి లేచి నిల్చున్నాడు. శపించబడ్డ మనిషిలా, నల్లగా, పొట్టిగా ఎండి పోయి ఎముకలు బైటికొచ్చి ముదిరి పోయి వున్న ఆ కుర్రాడికేసి భయంగా చూస్తూ "నీ పేరు, నీ పేరు ..రాంపు డేటి బాబూ?" అన్నాడు చలించి పోతూ.

"అవును!" నిర్లక్ష్యంగా జవా బిచ్చి 'బూసు పెట్టె' తీసు కుని విసురుగా వెళ్ళిపోతున్న రాముడి వైపు గుడ్లప్పగించి చూస్తూ నిల్చుండి పోయాడు.

ఘోరం మావా! పరమఘోరం! యింత దుర్మార్గం యెక్కడా వుండదు. నే సెప్పేను సూడు. రాంపుడని, ఇంటి నీరు బైట పోతాడనీసు ఆ గుంటడే యీడు! రాంప, రాంప!!" జోగులి కళ్ళల్లో నీళ్ళు తిరిగినయ్.

"ప్చ!" అంటూ దీపాలు వెలి గించేడు 'సింహాచలం'. చేతిలో శ్రీకారం చుట్టుకొని,కళ్ళకద్దుకున్నాడు. ప్రక్కనే గూట్లోవున్న దేవుడి బొమ్మ కేసి తిరిగి దణ్ణం పెట్టి లెంపలేసు కొన్నాడు.

ముసిలాయన కళ్ళల్లోంచి రెండు నీటిబొట్లు 'టప్'మంటూ నేలమీద బడ్డయ్.

సింహాచలం అగరొత్తులంటించి దేవుడి పటం చుట్టూ తిప్పేడు. ఒళ్లు మండుకొచ్చింది జోగులికి. ఒక్క ఊపులో వెళ్ళి ఆ పటాన్ని నేలకేసి కొట్టేసే ప్రయత్నంలోవున్న జోగులు 'అయ్యబాబోయ్!' అన్న ఆడమనిషి కంఠం విని అదిరిపడి ఆగిపోయాడు.

"అయ్యబాబో! నా దరిద్రానికి తోడు ఇదొకటా? నేనేం చెయ్యను? నన్నూ, రావణ్ణీ ఏ గొంతో పిసికి చంపి నువ్వీ పాడుపన్చెయ్. మరకున్న కష్టాల్తోపాటు ఈ తాగుడుకూడానా, నాన్నా! నడునాన్నా-యింటికి నడు!" జోగులుమీద పిడుగు పడినట్లయింది.

ఎముకల పోగుకి మాసిన చీర, మాసికల రవిక తొడిగితే కనబడే ఆకార మొకటి ఒగురుస్తూ ముసిలాయనను బల్లచెక్కమీదనుండి లేపే ప్రయత్నం చేస్తున్నది. అదు గులో అడుగు వేసికొంటూ దగ్గరగా వచ్చి ఆ ఆకారంవైపు పరీక్షగా చూసేడు జోగులు.

"అమ్మ! సౌరమ్మే!" అనుకో కుండా బైటకనేసాడు. విస్తుపోతూ

జోగులివైపు చూసింది వర్లష్మి."

బాబూ, మీకు చెయ్యెత్తి దణ్ణమెడతాను, ఈ ముసిలాయనకి మాత్రం తాగుడు అలవాటు చేయకండి బాబూ! కష్టాలు మర్చిపోదామని వచ్చి ఉంటాడు. అంతే, మరేంలేదు. మీకు పుణ్యాముంటుంది, ఆ సారాయో, కల్లో ఈయనకి మాత్రం పొయ్యబోకండి." అంటూ ముసిలాయన్ని నిల్చోబెట్టింది 'వర్లష్మి'.

ఒక చేతిలో ఏదోమూటను పట్టుకొని, మరో చేత్తో 'ముసలాయన్ని పట్టుకొని ముందుకు నడిపిస్తూ తీసుకుపోతున్న 'వర్లష్మి' వైపు చూస్తూ బొటబొట కన్నీరు కార్చేడు జోగులు.

"ఏటి జోగులూ, ఈ యేడుపులూ పెడబొబ్బలూను, దీపాలెట్టిన యేళకి! అంత జాలేసుకొస్తే, యెల్లి యేదో సాయంసేసిపెట్టు!" కసురుకుంటున్న సింవాచలాన్ని లెక్కచేయకుండా బైటకు పరుగెట్టాడు జోగులు.

• • •

"తల్లీ వార్లష్మమ్మా! నువ్వు నా సెల్లెమ్మలాటిదానివి, మేష్టరుబాబు నా కన్నసంద్రిలాటోరు. యినమ్మా, సెల్లెమ్మా, యింద ఈ డబ్బు దగ్గిరుంచు. ఇంట్లో గెంజికాయి; దీపమెట్టు నాన్న గోర్కి సుబ్బరమైన పంచీ, కమీజూ కొను, రా(పుడికి రెండు పంట్లాంలు కుట్టించు. నువ్వు తల్లీ, వొంటినిండా గుడ్డ కప్పుకో, ఇందులో మరే సెడ్డ వుద్దేశం లేదమ్మా నాకు. నా మాటను తల్లీ! మేష్టరుగోరు బతికి సెడినోరు! ఆరూ, ఆరి పిల్లలూ ఇలా కనాకష్టంగా బతుకుతుంటే సూడ్లేనమ్మా! నా బోటోడు గాలికి బతికిగలు! అడుక్కుతిని బతికీగలు! కాని మేష్టరుబాబు అలా సెయ్యలేరమ్మా! ఆరి దారేరు. తిండికి లేపోయినా అభిమానాన్కి ప్రాణం యెత్తారమ్మా. అలాటోరికి దేవుడన్నాయం సెయ్యడమ్మా. యెప్పటికైనా 'లష్మి' నీ సేతికొస్తదమ్మ, నువ్వు నాలుక్కాలాల పాటు సల్లగున్నప్పుడు నా సొమ్ము నాకిచ్చేద్దూగానమ్మా, యింద, కాదనమాక, నీ అన్నలాటోణ్ణి నీవ్వెప్పుడో నవ్వుతూఉండాలని దేవుణ్ణి కోరుకుంటానమ్మా: యేదీ, నవ్వుతల్లీ, వార్లష్మి తల్లి! నీకీ వాయసులో యింతలేసి కష్టాలామ్మా? లేదమ్మా లేదు, సంవత్సరం, కళ్లు తుడుచుకోమ్మా, కష్టపడు, నువ్వు సెలాకీగావుండు. సురుగ్గా తిరుగు. నాన్నని కనిపెట్టుకుండు, తమ్ముణ్ణి ఆ పని మాన్పించి. యిస్కూల్లో జేర్పు. గొప్పోడవుతాడు. నువ్వూ వాకింటి దానివవ్వాలావ్, ఇంకేటికావాల నాన్న గోర్కి?"

అప్పిపంజరాన్కి అతికష్టంగా చర్మం బిగించినట్టున్న 'వర్లష్మి' ఆకారాన్ని చూడలేక, చేత్తో బాధగా కళ్లుమూసికొని, గుండెలోని బాధనంతటినీ! వెళ్ళగక్కుతున్నాడు జోగులు.

అడుగు ముందుకు వేయలేక అలాగే నిల్చుని అయోమయంగా చూస్తూ ఉండి పోయింది వరలక్ష్మి.

"యిందమ్మా. మూడొందల యాభై అయిపున్నర! దగ్గిరుంచు. నూకల్తెప్పించు. గెంజి కాయి. నాన్నగోక్కియ్యి. ఆ కల్లు పాక దగ్గిరకెళ్ళనియ్యమాక, నీకేటి కావలస్తె అది నాతో సెప్పు. సువ్వేటీ యెనకదియ్యక. నే వున్నాను. నీకేవీ అనుమానమొద్దు. సందేహం వొద్దు. మెళ్ళొస్తానమ్మా. మళ్ళా యీలంటే రేపొస్తా, ఈ రోజునుంచీ నువ్వా పాసికని కెళ్ళడం మానీయ్. హాయిగా నాన్నని కనిపెట్టుకుంటు-" అక్కడే వున్న బల్లమీద డబ్బు పెడ్తున్న జోగులికి చెయ్యెత్తి దణ్ణం మాత్రం పెట్టగల్గింది వరలక్ష్మి.

* * *

గుండెల్నిండా సంతోషం పేరుకుపోయింది జోగులికి. హాయిగా ఈలేసుకుంటూ "సినేమాల జెంక్షను" కాడికొచ్చి "యేటిసేద్దారి?" అనుకొంటూ నిల్చున్నాడు. అటూ ఇటూ చూస్తున్న జోగులి గుండె ఒక్కసారి "ఝల్లు" మన్నది. ఎదురుగా ఎర్రకారు! వెనకాల పోలీసు జీపు!!

బలమైన చెయ్యొకటి అనుకోకుండా మెడమీద పడింది- "యెదవా, కార్లో

"బ్యేగ్" కొట్టేసేవా? యేదీ?"- రెండు బలమైన బూటు తాపులు!

నిస్సయంగా క్రిందపడిపోయేడు జోగులు. ఔననీ, లేదనీ యేదీ అనలేడు "ఫోర్‌నాట్‌వన్, కొట్లోపారేయ్ యెదవని!" - ఒక లాఠీదెబ్బ! "అబ్బ" - అని మూలగడంమాత్రం గుర్తుంది జోగులికి!

♦ ♦ ♦

"మెత్రకారులో "యాండ్‌బ్యేగు" కొట్టేసిన కేసూ, సేర్‌కొట్లో సేతి వాచీలు పోయినకేసూ. కరణంగారింట్లో కోడిపెట్టలు పోయినకేసూ, సినేమాహాల్లో సైకిలుపోయిన కేసూ, అన్నీ "యెస్సయ్యగోరు" తనమీదే బనాయించి. సేసినేరానికీ, సెయినేరానికీ శిచ్ఛగా, సర్కారోళ్ళు సేత ఏణ్ణర్థం జెయిలెయ్యించి" నందుకు జోగులు అట్టె బాధపడలేదు "జెయిలు కెళ్ళడం నాకు మామూలే! యెళ్ళే ముందర వొక మంచి పంజేసేను గనక నాకింకేటీ బాదనేదు. గొప్పోరి నోటికాడకొట్టి, పేదోరికి పెట్టడం తప్పనెవడంటాడు? మన ప్రభుత్వం ఏటి సేసింది? దేశంలో రాజుగార్లందరి భూవులూ, ఆస్తులూ సొంతం జేసుకోలేదూ? తిండికి లేనోడికి తిండెట్టాలనీ, బాగుసెయ్యాలనీ గదా దాని వుద్దేశం! అలాగే నేనూ సేసేను. బతికి సెడ్డోణ్ణి



బాగుసెయ్యాలనేకదా నా వుద్దేశం! యెన్నిపాపాలు సేసినా, సచ్చేముందు వొక్క పుణ్ణెకార్యం సేస్తే సాలంటారు. మంచి పంజేసేనన్న సంతోసం నాకుంది. అదే నాకు పదేలు! యెవరేవంటే నాకేటి? యెన్నేళ్ళు జెయిల్లో యేస్తే నాకేటి?" - తనకు తనే సర్ది చెప్పుకుంటూ, "మేష్టరుగోర్ని, ఆరి పిల్లల్ని సల్లగా సూడు భగవంతుడా!" అని ప్రార్థిస్తూ, రోజులు గడపసాగేడు జెయిల్లోని జోగులు.

♦ ♦ ♦

"యేటి కనకాలూ వుషారుగున్నావ్? మా దాదా వొళ్ళు సేసేవే? మీ అయ్య మొగుణ్ణి లేలేదేటింకా?", అన్నాడు జోగులు, దుకాణంమీది కనకాలుతో.

"ఓవరూ, జోగులా? జెయిల్లోం చెప్పుకొచ్చీసేవ్? సిగ్గునేపోతే సరి! ఛీ! ఛీ!" ఉమ్మేసి ముఖం ప్రక్కకి తిప్పుకున్నది కనకాలు.

"మేసేరు, పైపైపోనాక ఒగ్గీసిరు! ఇయేళేరా వస్నా. యేదీ. నీ సేత్తో వో బీడీకట్ట సారేయ్. యిప్పుడే వొస్తా మళ్ళీ!"

జెయిల్లోంచి వచ్చేదని జాలి పడిందో, భయపడిందో, వెంటనే బీడీ కట్టొకటి జోగులికి అందించింది కనకాలు. బీడీ వెలిగించి గబ గబా అడుగులువేస్తూ ప్రక్కసందులోకి దారితీసాడు జోగులు.

"అవును. మేష్టరు బాబుని సూడాల! ఆ బాబు వొంట్లో యెలాగుందో యేటో! కాన్నాళ్ళై పోనాదిసూసి. భగమంతుడేటి సేసేదో యేటో! యేటిసేస్తాడు, ఆ బాబుని సల్లగా సూస్తాడు. వొర్లక్ష్మమ్మ కూసింత వొళ్ళు సేసుంటాది. యింటి నిండా దీపాలెట్టి నాన్నగోరికి కాళ్ళు పిసుకుతూ వుంటాది. రావుడు సొక్కా, లాగో యేసుకుని సూడముచ్చటగా వుంటాడు. వొర్లక్ష్మి వొళ్ళుసేస్తే - అవును - జెమున్లాగుంటాది యెళ్ళ గానే మేష్టుగోరు "యినంతా నీ సలవే జోగులూ" అంటారు ఆనం

దంగా. అంతకంటె తనకేటి కావాలి? యింకా, డబ్బు కావాలేటని తనే ఆరి నడగాల! యెక్కడో సంపాయించి ఇయ్యాల!" ఓ నిముషం ఆగి, పక్కనే పేవ్‌మెంట్ మీదున్న కుర్రాణ్ణి "యేరా నర్సింవులూ, బటానీ లెత్తావేటి?" అంటూ ఓ గుప్పెడు బఠానీలు అందుకొని, ఒక్కొక్కటీ నోట్లో వేసికొంటూ, ఆలోచించుకొంటూ, మరోసందు మలుపు తిరిగాడు జోగులు.

ఎదురుగా పెద్ద పెళ్ళి పందిర. బ్యాండుమేళం వాళ్ళు "జియాబేకరార్ హై" పాట వాయిస్తున్నారు.

"యెదవ నాయాళ్ళు, తుప్పట్టేసిన పాటలు తప్ప యీళ్ళ కేటీరావు!" విసుక్కున్నాడు జోగులు.

పందిట్లోనే మరో ప్రక్క జనమంతా హుషారుగా ఈలలేస్తూ చప్పట్లు చరుస్తున్నారు. పందిరి బైటివుండే అటు తిరిగి జనం మధ్యలో జేరేడు బఠానీలు తింటున్న జోగులు "ఇదేటో సూసిపోదారి" అనుకున్న జోగులి నోట్లో బఠానీకి బదులు చిన్న బెడ్డముక్కొకటి పడింది. "ఛీ!" అని ఉమ్మేసేడు. ఎదురుగా, విలాసంగా నవ్వుతూ, మీసాలు మెలిపెట్టుకుంటున్న జరీకండువా ఆసామీ జేబుమీద పడింది జోగులిదృష్టి. "పన్లోపని, వొర్లక్ష్మమ్మ యింటికి వొట్టి సేతుల్తో యెళ్ళడం యెందుకు?" - మెల్లగా ఆ సామీ ప్రక్కనే జేరాడు.

జనాలంతా ఉషారుగా ఈలలేస్తున్నారు, చిన్నా, పెద్దా, గొప్పా, బీదా అంతా ఖుషీగా చిటికలేస్తున్నారు.

"ఎయిర సిన్నోడెయ్యిరా, ఎయిరా నీ సోకునూడ" వేశ్యమాత గాంవూసు, కిళ్ళీ బుగ్గన బిగించి. తాళంవేస్తూ, అసహ్యంగా పాడుతుంది.

"ఏ సన్నా, ఏ స్తన్నా నాయుడుగోరి జోబీమీద "సెయ్యి!" - "ఇదేమంచి సమయ"మనుకొని, అటూ ఇటూ చూస్తున్న జోగులికి, గొంతెవరో నులిమేసినట్లైయింది! నరాలన్నీ లుంగచుట్టేసినట్లైంది!! గుడ్లగాలిలో కొది లేసి అచేతనంగా నిలబడి పోయేడు!

ఎదురుగా - జెమున - కాదు "వొర్లక్ష్మి!" వేశ్యమాత పాటకి ఉషారుగా గెంతుతున్న "జెమునాటి వొర్లక్ష్మి!" - ప్రక్కనే, పళ్ళమధ్య బీడి నొకదాన్ని నొక్కిపెట్టి, 'ఇస్సిస్స' మని పొగ వదుల్తూ, చమకబారు పచ్చ రంగు సిల్కుజుబ్బాతో ట్యూబ్‌లైట్ల కాంతిలో మెరిసిపోతూ డోలుమీద దరువేస్తున్న "రాంవుడు"!!

కొయ్యబారిపోయిన జోగులు తేరుకుని, కళ్ళు నులుముకొని చూసేసరికి చుట్టూ చీకటిమాత్రం దట్టంగా అలుకునుంది. ఖాళీ అయిపోయిన బుర్రతో. అలవాటైన దారమ్మట అలవాటైన చోటకి, చీకట్లోనే అడుగు లేసికొంటూ - వెళ్ళిపోయేడు జోగులు!

...

సీరియల్



ద్వివేదుల విశాలాక్షి

(గత సంచిక తరువాయి)


71

గోమతి స్టేషన్‌కి చేరేసరికి కదలడానికి సిద్ధంగా ఒక రైలు స్టేషనులో ఉంది. అంతకి అరగంట క్రిందట ఇంకో రైలు వెళ్ళిందట, ఆ తాతగారు చెప్పినట్లు గోవింద ఇల్లు కదలడం గంటకి లోపే అయితే మొదటి రైలు అందుకొనే అవకాశంలేదు. కదలడానికి సిద్ధంగా ఉన్న ఆ రైలులో గోవింద తప్పక ఉండాలి అనుకొంది గోమతి.

ప్రయాణికుల దగ్గరినుంచి వసూలు చేసిన డబ్బులు లెక్కపెట్టుకొంటున్న కూలీలని, పళ్ళు, పువ్వులు, తినుబండారాలు అమ్ముకొంటున్న వాళ్ళని, రైలులో వెళ్ళిపోతున్న బంధువులకి వీడ్కోలు ఇస్తూ ప్లాటుఫారం మీద నిలబడిన మనుష్యుల్ని రాసుకొంటూ, పరుగు తీసింది గోమతి.

"గోవిందూ" అంటూ యుద్ధకాలంలో విమాన దాడిని హెచ్చరించే సైరనులా అరచింది.

ఆమె పరుగు, ఆమె పిలుపు చూసి, ఎవరో పిచ్చిదిఅనుకొన్నారు కొందరు. చూసేందుకు పెద్దింటి పిల్లలాగే ఉంది. ఈమె కేమయింది? ఎందుకిలా పరుగు పెడుతున్నది. ఎవరినలా పిలుస్తున్నది? ప్రశ్నార్థకంగా ముఖాలు పెట్టి చూసేరు మరికొందరు.



రైలు ఇంజను ఆవిరి వదిలి బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. రైలు పక్కనుంచే పరుగు పెడ్తున్నది. గోమతి. నాలుగు పెట్టెల ముందుగా ఒక కిటికీలోంచి ఎవరో తొంగి చూస్తున్నట్లు కన్పించింది. క్షణకాలం నిలచి ఎండకి చెయ్యి అడ్డం పెట్టుకొని చూసింది. అతడు గో విం దే.... సందేహంలేదు అనుకొంది.

ఒంటిలోని జీవనాడులన్నీ తెగిపడేలా "గోవిందూ" అంటూ పెద బొబ్బపెట్టింది. ఆమె పిలుపుని అప్పుడే కదులుతున్న రైలు ఇంజను కూత పొట్ట పెట్టుకొంది.

రైలు కదలింది. గోమతి రైలుతో పాటు పరుగుపెడుతూ ఒక కంపార్టుమెంటు తలుపుకి ముందుగా ఉన్న ఇనుప ఊచ అందుకొనేందుకు ప్రయత్నించింది.

ఆ రైలులో గోవిందు ఉన్నాడు.

అందులో తాను ప్రయాణిస్తే ముందు స్టేషనులోనైనా కలుసుకోవచ్చు. బలాన్నంతాకూడ కట్టుకొని గోమతి పరుగు తీస్తున్నది.

72

మూడవ తరగతి పెట్టెలో ఒక మూలగా బెంచీమీద కూర్చున్నాడు గోవిందు. దూరమైపోతున్న ఆ ఊరుని, అందులో తాను గడపిన జీవితాన్ని, శాశ్వతంగా వదలి వస్తున్న ఆత్మీయుల్ని తలచుకొని మనసు కలతపడగా తన కన్నీరు ఇతరులు చూడకూడదనే ఉద్దేశ్యంతో ముడుకుల్లో బుర్ర దూర్చుకొని కూర్చున్నాడు. పెదవులు బిగపట్టి ఉప్పెనలా పొంగి వస్తున్న దుఃఖాన్ని ఆపుకొన్నాడు.

ప్లాటుఫారం దాటి వందగజాలు నడిచిన రైలు అంతలోనే ఆగిపోయింది.

"ఏమయింది ? ఏమయింది ?"

కిటికీలలోంచి కొందరు తలలు బైటికిపెట్టి చూడసాగేరు. మరికొందరు క్రిందికి దిగి వార్తా సేకరణకి సమకట్టేరు. గోవిందు కూర్చున్న పెట్టెలోంచి యిద్దరు దిగి వెళ్ళేరు. పావుగంట గడిచేసరికి "పాపం" అనుకొంటూ తిరిగి వచ్చేరు. "ఏమయింది ?" పెట్టెలో ఉండిపోయిన వారు కుతూహలంగా ప్రశ్నించేరు.

"ఎవరో ఆడమనిషి రైలుకింద పడి చచ్చిపోయింది."

కదులుతున్న రైల్లో ఎక్కబోతూంటే కాలు జారింది అంటున్నారు కొందరు. కాదు. కావాలనే పడి ఆత్మహత్య చేసుకొంది అంటున్నారు కొందరు. ఎలాగైతేనేం. నిండు ప్రాణాన్ని బలిపెట్టింది."

"పాపం చిన్న వయసులో ఉంది. అందంగా ఉంది. ఏ తీరని కోర్కెలు, భరించరాని బాధలు ఆమెని యీ పనికి పురికొల్పేయో ?"

ఆ దృశ్యాన్ని చూసి వచ్చినవారు జరిగిన దానికి చిలవలు, పలవలు అల్లి చెప్తున్నారు.

గోవిందు కళ్ళలో అంతవరకు ఉబుకుతున్న నీళ్ళు ఆగిపోయేయి. మనసు ఒక్కసారిగా తేలిక పడినట్లు అయింది.

తను చాలా మంచి పని చేసేడు. తన గోమతికి ఏనాటికీ ఇటువంటి దుర్గతి పట్టదు. హాయిగా ఆనందంగా జీవిస్తుంది. బ్రతుకంతా పండుగులా జరుపు కొంటుంది. అనుకొన్నాడు.

అరగంట తరువాత రైలు కదిలింది. గోవిందు యీసారి దాటిపోతున్న ఊరు వంక ఉత్సాహంగా, తృప్తిగా చూసేడు. అక్కడ ఉండి పోయిన గోమతి శుభాన్నికాంక్షిస్తూ భగవంతుని ప్రార్థించేడు.

సమాప్తం

"గంధర్వ గుర్రం"

"హల్లో! గుడ్‌మార్నింగ్ రాము! వెరీ గుడ్‌మార్నింగ్!" బెడ్ మీది నుండి లేస్తూనే, శ్రీహరి కేకలు పెట్టాడు. చలికాలం కావడంతో కిటికీ తలుపులన్నీ మూసుకొని పండుకొన్నారేమో, వుదయం ఎనిమిది గంటలైనా గది చీకటిగా వుంది.

రాము వైపునుండి సమాధానం లేదు. వెంటనే శ్రీహరి వో కార్నర్‌కెళ్ళి లైట్‌స్విచ్ వేశాడు. ఆ వెలుతురులో తన పక్క బెడ్ ఖాళీగా కనుపించింది.

"ఛీ! పూర్ ఫెలో! యెప్పుడూ యింతే! టైమ్‌కి వుండడు." అంటూ తన బెడ్‌ని చుట్టి వో మూల పడేసి గబగబా బయటికి పరుగు పెట్టాడు

తోటి విద్యార్థులంతా డైనింగ్ హాల్ వేపు వెళుతూన్నారు. శ్రీహరికి నిరాశ కల్గింది. వోసారి రిస్ట్‌వాచ్ వంక చూశాడు. సరిగ్గా యెనిమిది దాటి పక్కు నిమిషమైంది. అంటే తనకు విషయం తెలిసి యిప్పటికి నాలుగు గంటలన్న మాట! ఫోర్! లక్కీ స్టార్: లక్కీ నంబర్ ఫోర్! ఈరోజుతో పూర్ నెస్‌కి బై-బై. "పూర్ ఫెలోస్! సమయానికి వక్కడులేడు. ఈ రాము గాడైనా రూమ్‌లో యేడ్వగూడదూ! వాడొక దరిద్రుడు. కోడి కూసినప్పుడే లేస్తాడు. అన్నీ లేబర్ అలవాట్లు. నాలా యించక్కా రాయల్‌గా యెనిమిది గంటల వరకూ నిద్రపోకూడదూ! పోనియ్యి! వాడి కర్మ కెవరేం చేస్తాం?" విచారంగా అనుకుంటూ హాస్టలులోని ఒక్కో రూమ్ చూస్తూ ముందుకు సాగాడు.

అన్ని గదులు తాళాలు వేయబడి వున్నాయి. "ఛీ-ఛీ! అంతా లేబర్ గాళ్ళయ్యారు. రాయల్‌గా వుండే వాడొక్కడూ లేడు. వీళ్ళేం డాక్టర్లవుతారు రేపు?" స్వగతంగా అనుకుంటూనే ముందుకు వెళ్తూన్నాడు.

"హల్లో! గుడ్‌మార్నింగ్ టూ యూ శ్రీహరి?" యెదురుగా వున్న రూం కిటికీ నుండి అప్పుడే నిద్ర లేచిన రాజన్ స్వరం విన్పించింది. శ్రీహరి ఆనందంగా చూచాడు. ఒక్క పరుగున లోపలికి దూరాడు రాజన్ చేతిని తన చేతుల్లోకి తీసుకుని గట్టిగా నొక్కుతూ "వెరీ-వెరీ గుడ్‌మార్నింగ్ టూ యూ!

ప్రణవి, యస్.

ఇంతకీ నీవు నిద్ర లేవగానే యెవరి మొహం చూశావు?" ఆత్రంగా అడిగాడు.

"నీ ముఖమే? శ్రీహరి ముఖం!"

"ఆహా? ధన్యుడవోయ్. నీ అంత అదృష్టవంతుడు యీ హాస్టల్లో యెవరున్నారు? అదృష్టం వెతుక్కుంటూ నీ దగ్గర కొచ్చింది. ఇంకా మనకి మరో యిద్దరు అదృష్టవంతులు కావాలి! కమాన్-కమాన్. త్వరగారా!" వున్న పళంగా బయటికి లాగాడు.

రాజన్ కేమీ అర్థంకాలేదు. అలాగే బయటికి వచ్చాడు. లుంగీ సరిచేసుకుంటూ "యేమిటి బ్రదర్! సంగతేమిటి?" అడిగాడు.

"అదుగో అదే వద్దన్నా. అంతా లేబర్ బుద్ధులేమయ్యా మీవి? అంత యాంగ్జైటీ పనికిరాదు మిత్రమా! రాయల్గా వుండండి. ఇంకొంచెం సేపట్లో అంతా చెప్పనూ? కమాన్? ముందు యిద్దర్ని పోగుచెయ్యాలి!"

ఆ మాటలతో రాజన్కికూడా ఉత్సాహమొచ్చింది హాస్టల్లోని మిగిలిన రూమ్లన్నీ గాలించారు. మేడపైన చివరి గదిలో ఇద్దరు అదృష్టవంతులు ముసుగు పెట్టుకొని నిద్రపోతున్నారు.

"ఆహా! సాక్షాత్ రాజకుమారుల్లా వున్నారు. యేం రాయల్నెస్ వారి పడకలో!" శ్రీహరి మెచ్చుకొన్నాడు, ఇద్దరూ కలసి నిద్రపోతున్న యిద్దర్నీ కుదిపి లేపారు.

"గుడ్మార్నింగ్ టూయూ! వెరీ గుడ్మార్నింగ్! మిస్టర్ గురుపాదం, మిస్టర్ దేవదానం! కమాన్ గెటప్!" బలవంతాన యిద్దర్నీ కూర్చోబెట్టారు. కూర్చున్నారు అలాగే కళ్ళు మూసుకొనే, క్రైస్తవ సాంప్రదాయం ప్రకారం ప్రార్థన చేసుకొని కళ్ళు తెరిచి, యెదురుగా వున్న అదృష్ట దేవుళ్ళను చూశారు.

"గుడ్మార్నింగ్ టూ యూ!" అంటూ లేచి, "యేం బాబూ! యింత పొద్దున్నే యిటు వెంచేశారు?" గురుపాదం అడిగాడు.

"మేం రావడం కాదోయ్! అదృష్ట దేవతలు మీ ముందున్నారు" రాజన్ అన్నాడు.

"యేం డాక్టర్వయ్యా నువ్వు! సెక్స్కూడా మరిచిపోతున్నావు. అదృష్ట దేవత స్త్రీలింగం, నీవు కూడా?" దేవదానం అన్నాడు.

"బ్రదర్! వాదానికిది సమయం కాదు, ముందు మనం వో రహస్య సమావేశం యేర్పరచుకొందాం, నెక్స్ట 'మండే'కి మనందరం లక్షాధికారులం, తెలుసా?" శ్రీహరి చిన్నగా అన్నాడు.

"యేమిటీ? యూజిట్ ఫాక్ట్?" గురుపాదం విస్తుపోయాడు.

"నిజం గురూ! యీవేళ 'ఫ్రైడే.' యీ రోజు తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాకు అద్భుతమైన కల వచ్చింది" శ్రీహరి చెప్పసాగాడు.



"కలా? తెల్లవారుజాముసా? తెల్లవారు జాము కలలు నిజమౌతాయని మా జేజి అనేది. త్వరగా చెప్పు! మనం లక్షాధికారుల మవుతామా?" గురుపాదం అన్నాడు.

"బ్రదర్? యెవ్వరూ వినటం

లేదుకదా. మీరు శ్రద్ధగా వినండి. రాత్రి నిద్రలో అంటే తెల్లవారుజాము నాలుగు గంటలై యుంటుంది. ఆసమయాన యిద్దరు గంధర్వులు ముందు, మరో యిద్దరు వెనుకగా నిలబడి వో బంగారు పల్లకి మోసుకొచ్చి, నా ముందుంచారు. నేను లోపలికి తొంగి చూశాను. అహా! యేం అందం గురూ! లోపల యెంత షోగ్గా వుందో తెలుసా?" శ్రీహరి చెబుతున్నాడు.

"ఏమిటది? అమ్మాయేనా? మైగాడ్!" రాజన్ ఆశ్చర్యపడ్డాడు.

"నేను ఆశగా చూశాను. అందుకోబోయాను. కానీ, గంధర్వులు నన్నందుకో నివ్వలేదు. "మేమెందరం?" అన్నారు. ఏమో? గంధర్వుల నెవరు నమ్ముతారు? ఇంతలో వారే అన్నారు. "నలుగురం కదూ?" అని. అవునన్నాను. వెంటనే పల్లకీలో యింపుగా మెరిసిపోతూన్న బంగారపు "నాలుగు' సంఖ్యను తీసి నా మెళ్ళో వేశారు. అబ్బ! ఆ బరువు నేను మోయలేక పోయాను. ఆశ్చర్యపడి వారికి కృతజ్ఞతలు చెబుదామనుకొని వారివంక చూశాను. ఇంకెక్కడి గంధర్వులు? నలుగురూ నాలుగు పంచకళ్యాణులై పరుగు లంకించుకున్నారు. పల్లకీ మాత్రం నావద్దే వుంది. నేను మళ్ళీ బంగారపు నాలుగు సంఖ్యను మెల్లగా తీసి, పల్లకీలోనే వుంచాను. ఈలోగా నాకేదో ఆలోచన వచ్చింది. కళ్ళు తెరిచాను. అంతా కరిగిపోయింది." అని, నిరాశగా మిగిలిన ముగ్గురి వంకా చూశాడు.

"అయితే నలుగురూవచ్చి నాలుగు తెచ్చి నీకు అప్పించారన్నమాట!" దేవదాసం ఆశ్చర్యంగా అన్నాడు.

"అవును. దాని అర్థం మీ కెవరి కన్నా తెలిసిందా? బాగా వినండి. నాకు కల వచ్చింది నాల్గింటికి? కనిపించింది నలుగురు. అర్పించింది నాలుగు. తిరిగి వెళ్ళింది నాలుగు గుర్రాలు. కల కరగిపోయాక నాల్గ గంటలకి లేచి మీవద్ద కొచ్చాను. అంటే యేమిటి? అంతా నాలుగు మయం. మీకు గుర్తుందికదూ. ఈమధ్య వో వెటరినరీ కాలేజి స్టూడెంట్‌కి హార్స్‌రేస్‌లో యెనిమిది లక్షలొచ్చాయి. మనం మెడికల్ కాలేజ్ స్టూడెంట్సుం కనుక యీసారి ఆ అదృష్టం మనకి పట్టబోతుంది. ఇది నిజం. మనం గతంలో రెండుసార్లు ఓడిపోయాం, అవకోర్సు! అప్పుడు మీరు నా పార్ట్‌నర్స్ కాలనుకోండి. అయితే మాత్రమేం! మీరు అదృష్టవంతులు! కనుకనే యీసారి నాపార్ట్‌నర్ రాముగాడు మిస్సయ్యాడు. కాబట్టే నేడుమిమ్మలనువెతుక్కుంటూ వచ్చాను. నాకు కల వచ్చింది శుక్రవారం. దివ్యమైన రోజు. అన్నీ బాగా కుదిరాయి. ఆదివారం నాటికి యెలాగైనాసరే మనిషికి వంద

రూపాయల చొప్పునపోగుచేసి నాలుగు వందల రూపాయలు, నాలుగో నంబర్ గుర్రంమీద కట్టి, మనం లక్కీ ఛాన్స్ కొట్టాలి. ఈ విషయం ఎవ్వరికీ తెలీ కూడదు. చాల సీక్రెట్! ఏమంటారు" శ్రీహరి అడిగాడు.

వో క్షణం గదిలో నిశ్శబ్దం తాండ వించింది. మిగిలిన ముగ్గురూ ఆలో చించుతున్నారు. ఆ రోజు యిరవై నాలుగో తారీఖు, చేతిలో డబ్బులేదు. ఎవరినదయినా తీసుకోవాలి. ఎందు కంటారేమో! ఈ విషయం మాత్రం చెప్పరాతదు,

"గురూ! ఇప్పుడు డబ్బులేదుకదా! యెలా మరి?" రాజన్ అడిగాడు.

"నేనూ అదే ఆలోచిస్తున్నాను. ఎవర్ని అడిగినా, పదిరకాల ప్రశ్నలు వేస్తారు. పోనీ ఇలా చేస్తే? అందరి వద్ద వాచీలు, వుంగరాలు వున్నాయిగా? వాటిని తాకట్టుపెట్టి మనిషికో నూట పాతిక తీసుకుంటేసరి అంతా మళ్ళీ మనం పందేకి సర్దేస్తాంకదా! వాచీ యేదని ఎవరన్నా అడిగితే రిపేర్ కిచ్చామని చెప్పవచ్చు!" శ్రీహరి వుపాయం,

"వెరీగుడ్! అలాగే గురూ! మెనీ మెనీ థాంక్స్. మనం ఈ చదువు పూర్తిచేసి కట్నంగా కొంత, ప్రాక్టీ సులో కొంత సంపాయించినా లక్ష రాదు. నీ ఐడియా బెస్ట్. అలాగే 'సాటర్ డే' ఈవినింగ్‌కి కాష్ నీ చేతిలో పోస్తాం." రాజన్ అన్నాడు.

"ఓకే! కానీ సీక్రెట్ లీక్ చెయ్య కూడదు బ్రదర్!" శ్రీహరి హెచ్చరిక.

"ఓయస్! పోదాంరా!" రాజన్ బయటికి దారి తీశాడు.

"విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్, గురు పాదమ్ అండ్ దేవదానం."

"థాంక్యూ" ఇద్దరూ ఒకేసారి అన్నారు. మొదటి యిద్దరూ వెళ్ళి పోయారు.

• • •

సాయంత్రం నాలుగు కొట్టింది. ఆ రోజు శనివారం. నలుగురూ వోచోట సమావేశమయ్యారు. నాలుగు వందలు కలిపారు. "ఈ నాలుగు వందలూ నంబర్ ఫోర్ మీద, ఫోర్త్ రవుండ్‌లో కట్టాలి. యేమంటారు?" శ్రీహరి అడిగాడు.

"ఓయస్! అలాగే!" మిగిలిన ముగ్గురూ తలలూపారు,

ఆ రాత్రి నలుగురూ నిద్రపోలేక పోయారు. రేపటి రేస్‌లో తమకు రాబోయే లక్షలతో యేం చేయాలి? అందమైన బిల్డింగ్, అంతకంటే అందమైన భార్య, ముచ్చటైన కారు. ప్రాక్టీస్ యేరోజుకైనా చెయ్యడానికి వో బ్యూటిఫుల్ క్లినిక్, వూహలలో తేలిపోతున్నారు.

మొత్తానికి వో యుగం గడిచినట్లు తెల్లవారింది. నలుగురూ కాలకృత్యాలు తీర్చుకొని చర్చికి, దేవాలయానికి వెళ్ళారు. మనసారా ధ్యానించారు. మనసులోనే మొక్కుకున్నారు.

" బదర్ ! నేను డబ్బురాగానే, మన ఫ్రెండ్స్ నలుగురికి అం టే మీరు కాకుండా, దానం చేయాలను కుంటున్నాను. దానమంటే, ఆ సమ యానికి వారికేది అవసరమో, అది వారికి తెలియకుండానే తెప్పించి యివ్వడం. అలాగే మీరుకూడా చేస్తే చెయ్యండి. ఒక్కొక్కరూ నలుగురికే దానం చెయ్యండి." శ్రీహరి సలహా యిచ్చాడు.

"వెరీగుడ్ ఐడియా ? సరే. మనం ఎన్ని గంటలకు బయల్దేరాలి ? రాజన్ అడిగాడు.

"పన్నెండు గంటలు కొట్టాక, సరిగ్గా నాలుగు నిమిషాలకి మనం నలుగురం ఒకేసారి స్టెప్స్ బయటకు వెయ్యాలి! ఓకే ?"

"ఓకే !" నలుగురు లాడ్జికి బయల్దేరారు.

నలుగురూ సహపంక్తిని కూర్చుని భోజనాలు ముగించారు. వారి వారి గదులకెళ్ళి బట్టలు మార్చుకొన్నారు.

"పిక్చర్ కొస్తావా గురూ ?" రాము శ్రీహరి నడిగాడు.

"లేదు బ్రదర్ ! ఈవేళ కొంచెం పనుంది. బయటి కెళుతున్నాను. అవును గానీ, అదేవిటి నీ షూస్ అలా అయ్యాయి ? ఛఛ ! ఎలా వాడుతున్నావు వాటిని ? విసిరి అవతల పారెయ్!" శ్రీహరి అన్నాడు.

"వీటినా ? నీకేమన్నా పిచ్చా ? వీటికేం ? కాస్త పాలిష్ కొడితే నిగ నిగ లాడవూ ? అఫ్‌కోర్స్ వీటిని కొని రెండేళ్ళయ్యిందనుకో, ఇప్పుడు కొనగలిగేంత పైకంలేదు గురూ !" విచారంగా అన్నాడు.

"యుడోంట్ వర్రీ, ఐసీ ! నీకు 'మండే' నాటికి వో అంబాసిడర్ బూట్లజత ప్రజెంట్ చేస్తాను." హామీ యిచ్చాడు శ్రీహరి.

"అదేవిటి ? ఖర్మగాలి ఈవేళ యేమైనా మారేజ్ కెళుతున్నావేమిటి ?" రాము పరిహాసించాడు.

"ఛీ ఛీ ! సిల్లీ ! మనమేం దొంగలమా, మారేజ్‌లో షూస్ తేవడానికి ? సోమవారంనాడు యిదే వేళకి నిన్ను బాటా కంపెనీకి తీసుకెళ్ళి, కొత్త అంబాసిడర్ కొనిస్తాను. కావాలంటే యిదో ప్రామిస్ !" శ్రీహరి రాము చేతిలో చెయ్యేసాడు.

"భగవాన్ ! నేను నమ్మలేకపోతున్నా. ఆకాశవాణి గాబోలు ఏదో వాగ్దానం చేస్తూంది." రాము పైకి చూస్తూ, ఆశ్చర్యపడుతున్నాడు.

"ఒరేయ్ వెధవా ! ఆకాశవాణి కాదురా, శ్రీహరి పలుకులురా! నమ్మితే నమ్ము. లేకపోతే పో !" శ్రీహరి విసురుగా బయటికి సాగాడు.

దారిలో యెదురైన వారిలో మరో ముగ్గురికి "ట్రాన్సిస్టర్" "టేప్ రికార్డర్" (పోర్టబుల్), "కెమేరా"లు బర్మా బజారులో సోమవారంనాడు స్వయంగా కొనిస్తానని మాటిచ్చాడు.

అలాగే మిగిలిన ముగ్గురూ నియమం

తప్పకుండా వాగ్దానాలుచేసి, పన్నెండింటికి హాస్టల్ గేటువద్ద కలుసుకున్నారు.

కరెక్ట్ టైం వారికి తెలుసుకొనే అవకాశం లేకపోయింది. నలుగురూ అవస్థపడుతున్నారు. వాచ్‌మన్‌ని టైం అడిగారు. అతని గడియారం పన్నెండున్నర చూపుతుంది.

"హతోస్మి. యిదేమిటి? ఆదిలోనే హంసలెగ్" అనుకొని యెవరో దారే పోయేవాన్ని అడిగారు. అతను పన్నెండన్నాడు. మళ్ళీ వూపిరి పీల్చుకొని వాచ్‌మన్‌ని చివాట్లేశారు. ఇంతలో అటుగా వస్తూన్న వో డాక్టర్‌కి విష్‌చేసి టైమడిగారు. పన్నెండుం బావన్నాడాయన. మళ్ళీ దిగులు పుట్టింది. యేది సరైన టైం? ఛ ఛ ఛ! అన్నీ తప్పుడు గడియారాలే." నలుగురం కలిసి ఫౌంటెన్ టైంపీస్ వాచ్‌మన్‌కి యివ్వడం చాల అవసరం" శ్రీహరి అన్నాడు. అందుకు మిగతావారు తలలూపారు.

"హలో! టాక్సీ టాక్సీ! అరె, ఆగు!" దేవదానం గట్టిగా కేక పెట్టాడు. మిగిలినవారు విస్తుపోయారు. "మన పక్కనే స్టేషన్ వుందికదా హాయిగా ఎలక్ట్రిక్ ట్రెయిన్‌లో వెళ్ళొచ్చు"ని కోప్పడ్డారు.

"అది కాదోయ్! దద్దమ్మలారా! ఆ టాక్సీ నంబర్ చూడండి!" దేవదానం అన్నాడు

ముగ్గురి కళ్ళూ పక్కసారి మెరిశాయి. "హా! లక్కీ నంబర్! ఫోర్-ఫోర్స్! కమాన్! కమాన్!" ముందుకు పరుగు పెట్టాడు శ్రీహరి. మిగిలినవారు నలుగురూ యెక్కి కూర్చున్నారు. దేవదానం ముగ్గురి అభినందనలూ అందుకొని ఆనందంగా వెనక్కి వాలాడు.

"గిండీరేస్ కోర్సుకి పోనియ్యి డ్రైవర్!" శ్రీహరి ఆజ్ఞాపించాడు. డ్రైవర్ ఓ క్షణం విస్తుపోయాడు. తర్వాత, "గిండీకి రావడానికి మీటర్ ఛార్జీకి రెట్టింపివ్వాలి! లేకపోతే నాకు తిరిగిరావడానికి బాడుగ వుండదు!" శ్రీహరిని అడిగాడు.

ఓ క్షణం నలుగురూ ఆలోచించారు! చాల యెక్కువ డబ్బు యివ్వవలసి వస్తుంది. అయితేమాత్రం? ఇలాంటి నాలుగు-నాలుగులునంబరున్న టాక్సీ యెక్కడ దొరుకుతుంది? కేవలం భగవంతుడే పంపించాడు. నలుగురూ కళ్ళతో సంభాషించుకున్నారు.

"ఆల్‌రైట్! పోనియ్యి డ్రైవర్! తలుచుకొంటే నీ టాక్సీనికూడా కొనేస్తాం, సాయంత్రం!" శ్రీహరి ధీమాగాచెప్పాడు. డ్రైవర్ మీటర్‌ను ఆన్‌చేసి ఇంజన్ స్టార్ట్ చేశాడు.

నలభై నాలుగు నిమిషాలకి గిండీ చేరింది టాక్సీ. పదిరూపాయల నలభై పైసలయ్యింది మీటర్‌ఛార్జీ. దానికి రెట్టింపువేసి డ్రైవర్‌కిచ్చారు. శ్రీహరి రాజఠీవితో ముందుకు నడిచాడు. మిగిలినవారు అనుసరించా

నలకై నాలుగవ నంబరు కౌంటర్ కెళ్ళి, నాలుగువందల రూపాయలు నాలుగవ రేస్‌లో, నాలుగవ నంబర్ గుర్రంమీద కట్టారు. కౌంటర్ క్లార్క్ వాళ్ళ అంచనాకి ఆశ్చర్య పడి పోయాడు. ఆ గుర్రంమీద అంత వరకూ ఏ ఒక్కరూ కట్టలేదు. ఆ సంగతే పక్కనున్నవారిలో శ్రీహరికి వినిపించేలా అన్నాడు.

"థాంక్ గాడ్! మాకు అదే కావాలి! చూశారా కామ్రేడ్స్ మనం కాసిన గుర్రంమీద మరెవ్వరూ కాయ లేదు. ఈ రోజు లాట్ మనదే!" సంతోషంగా అన్నాడు శ్రీహరి. మిగతా వారికీ ఆనందం కలిగింది. తర్వాత టిక్కెట్లు కొనుక్కొని లోపలికి కెళ్ళి గాలరీలో కూర్చున్నారు.

రేస్ ప్రారంభమైంది. మొదటి రౌండు, రెండు, మూడు ముగిశాయి. నాలుగవ రేస్‌కు గుర్రాలు సిద్ధ మయ్యాయి.

"ఏం గురూ! మన నంబర్ ఫోర్ గాడిదలావుందే?" రాజన్ దిగులుగా అడిగాడు.

"అదే బ్యూటీ! అందుకే దాని నెవ్వరూ ఎక్స్‌పెక్టు చెయ్యరు. ఈ రౌండులో చూడు! అది ఫస్టొచ్చి, జాక్‌పాట్‌వాళ్ళ బొచ్చిలో బొమ్మరాయి కొడుతుంది" శ్రీహరి రహస్యంగా అన్నాడు.

గుర్రాలమీద కూర్చున్న జాకీలు హుషారుగా వున్నారు. గుర్రాలను జనా నికి పరిచయం చేశారు. పిమ్మట పందేనికి సిద్ధపడ్డారు.

తుపాకి ఆకాశంలోకి ప్రేలింది, శబ్దం వినం చెవులకు సోకేలోగా గుర్రాలు నాలుగు అంగలు ముందుకు దూకాయి. రామబాణమో, తుఫానో-ఎక్స్‌ప్రెస్సో, రష్యన్ రాకెట్టో, ఆకా శంలో మెరుపో తెలియకుండా వుంది వాటి పరుగు ప్రాభవం. దుమ్మురేచి, ఉత్తర గోగ్రహణం గుర్తుకుతెస్తోంది. గుర్రాల గిట్టల సవ్వడి వీనుల విందుగా వుంది. క్షణాలు గడిచిపోతూన్నాయి. దూరం తరిగిపోతూంది. జాకీల చేతులలో కొరడాలు చళ్-చళ్ మంటు న్నాయి, వారి నోటినుండి యేవో తమాషా శబ్దాలు మార్మ్రోగుతున్నాయి. కోలాహలంగా ద్విగుణీకృతోత్సా హంతో పరికిస్తున్న ప్రేక్షకులలో జాక్ పాట్ వాలాల రక్తం గుర్రాలకంటే వేగంగా పరిగెడుతోంది.

గుర్రాలు మొదటివంపు తిరిగాయి. లక్కీ నంబర్ ఫోర్ అన్నిటికంటే ముందుకొస్తుంది. నంబర్ ఫైవ్, టూ, త్రీ దానిని దాటాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి.

రెండోవంపు తిరిగాయి నంబర్ త్రీ ముందుకొచ్చింది. జనం గోల పెడుతూన్నారు. ఈలలేస్తూన్నారు. పక్కవాడిని లెక్కచేయడంలేదు. నోటికొచ్చినట్టు వాగుతున్నారు.

గుర్రాలు మూడో వంపు కొస్తు న్నాయి. జాకీలు యెగిరెగిరి పడు



తున్నారు. గుర్రాలు పంగల మీద అంగలు వేస్తూ గాలిని చీల్చుకు వస్తున్నాయి.

ఆడ-మగ నోటికొచ్చినట్లు జాకీలను తిడుతున్నారు. ఫేవరెట్‌లు రావడం లేదని మండిపోతున్నారు. ఇంతలో మూడో మలుపు దాటాయి. నాలుగో నంబర్ జానెడు ముందుకు పరుగెడుతోంది.

గాలరీల్లోని జనమంతా చప్పబడి పోయారు. శ్రీహరి బృందం ఆనందం మిన్నుముట్టింది. నలుగురిలో మిగిలిన ముగ్గురూ తమకళ్ళను తామే నమ్మలేక పోతూన్నారు.

వెనుకనించి యెవరో కేకలేస్తున్నారు "ఆ నాలుగో నంబర్ గాడిదని చంద్రా! అది గుర్రంకాదు. అన్నిటి

కంటే ముందుకొస్తుంది? ఆ జాకీగాడ్ని కాల్చండి!"

"నోర్ముయ్! వాడు జాకీకాదు. కృష్ణభగవానుడు. అది గాడిదకాదు, గుర్రంకాదు. మా అదృష్ట దేవత! కమాన్! కమాన్! రాముందు!" శ్రీహరి పిచ్చిగా అరుస్తూన్నాడు.

గుర్రాలు గోల్ సమీపించాయి. జనం మరోసారి లేచారు. ఆకాశం పురిమినట్లు గోలపెట్టారు. ఈలలేశారు. చప్పట్లు చరిచారు, భారతదేశంలో వున్న అన్ని భాషలలోను గుర్రాలను, జాకీలను హుషారు పరిచారు.

గుర్రాలు దమ్ము బిగపట్టాయి. తమ ప్రాణాలనే జాకీలతాపత్రయాన్ని పసిగట్టాయి. మరింత వుత్సాహంతో ముందుకురికాయి. ఒక్క క్షణంలో గోల్ దాటేశాయి. రేస్ కోర్స్ కెమేరాలు గోల్‌కి యెదురుగా గుర్రంరాగానే క్లిక్‌మన్నాయి.

జనం పిచ్చివారైపోయారు. "ఆ-వూ" లనంటి అర్థం-పర్థంలేని కేకలు, చప్పట్లు, యీలలు వేస్తూన్నారు. జాక్‌పాట్‌వాలాలు అర్థరహితంగా అరుస్తూన్నారు. డబ్బులు-విడిపందేలలో కట్టినవారు మార్చుకుంటున్నారు. లక్షలాది జనం ఆనంద సాగరంలో కొట్టు-మిట్టాడుతున్నారు.

కానీ, నలుగురుమాత్రం జనాన్ని తప్పించుకొని, బయటికి మౌనంగా నడిచిపోతూన్నారు. నెత్తురు చచ్చిన ముఖాలను వుత్సాహంతోవున్న ప్రేక్షకులు పట్టించుకోవడంలేదు.

ఐదవ నంబర్ గుర్రం ప్రథమ శ్రేణిలో, మూడు ద్వితీయ, ఒకటి తృతీయ, రెండు పంచమ శ్రేణిలో వచ్చాయి. లక్కీ నంబర్ ఫోర్! గంధర్వ గుర్రం, కృష్ణసారథ్యంలో లెక్క తప్పకుండా నాల్గవ శ్రేణిలోకి వచ్చింది. గంధర్వులు చూపిన నాల్గవ స్థానాన్ని అది దాటలేదు.

బయటికి వచ్చిననలుగురు విద్యార్థులకు, టాక్సి నంబర్ నాలుగు-నాలుగులుకూడా ఓ ప్రక్కన కనిపించింది.

హుషారుగా గంతులేస్తున్న టాక్సీ డ్రైవర్ శ్రీహరి బృందాన్ని గుర్తించాడు. "సార్! జాక్‌పాట్‌లో నావి నాలుగు నంబర్లు కలిశాయి. ఇంకొక్కటే కలవాలి! మీదేమైంది?" అడిగాడు. శ్రీహరికి ఏడుపొచ్చినంత పనైంది. "విష్ యు బెస్ట్ ఆఫ్ లక్" గాద్గదికంగా అంటూ, గిండీస్టేషన్ వైపు దారితీశాడు.

•••

నీరాజనము

— డాక్టర్ తంగిరాల

[నట సామ్రాట్, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారి చలనచిత్ర రజతోత్సవం సందర్భంగా సమర్పించిన కవితా నీరాజనము)

'తెనుగుగడ్డకు నట్టనడిబొడ్డు మాగాణి
తేరు బాసల తేనె లొలికించు పూబోణి
కృష్ణవేణీ నాట్యకేళి రంగస్థలము
కోటి గుండెల వెలుగు గుప్పునంబర తలము !

కత్తి పట్టిననాటి కాకతీయుడ వీవు
కర్షకుని గర్భాన కలిగితివి ఈనాడు
ముక్కోటి ఆంధ్రులకు మూగబాధల దెలుప
అక్కినేని ! నీవు నిక్కమగు నటుడైతి !

చీకట్ల దొంతరల చీల్చుకొని వచ్చితివి
మట్టిలో మాణిక్య మిట్టిదని చెప్పితివి

మిన్నాగు వరమందు చెన్నుడై జన్మించి
అన్న చూపినబాట నెన్ని మెట్లెక్కితవి ! !

పల్లెటూళ్ళల్లోని 'పడుచువేషము'నుండి
పల్నాటి యుద్ధాన 'బాలచంద్రుడు' పుట్టె !
కుగ్రామమునవున్న వ్యాఘ్రుహాకల వటుడు
గుండెలను కదలించు 'దేవదాసుం'డట్టె ! ।

కవిత చెప్పగలేవు – 'కాళిదాసుడ'వైతి ।
విమల భక్తియులేదు – 'విప్రనారాయణుడు'.
వంశు వెన్నెలవంటి నిండు జీవితముంది
గుండెలను పిండేటి గొప్పనటుడవు నీవు । ।

స్వస్తి । ఒ శతాధికచిత్ర భద్రనటుడ !
స్వస్తి ! ఓ నిత్యనటవా ప్రశస్త నీకు !
తెనుగు కన్నుల వే వెలుంగ । నటచక్ర
వర్తి । నీకు దీర్ఘాయురైశ్వర్యమస్తు । ।

చైత్రమాసము

చిత్ర విషయాలకు ముందు సినిమా పాటల పోటీ గురించి ఒక్కమాట. నాకూ ఆ పోటీకివున్న సంబంధం విజేతలకు పంపబడే రికార్డులను యెన్నడమే. వాటిలో ఒక శాస్త్రీయ గీతం, ఒక హిందీ రికార్డు, తెలుగు బేసిక్ రికార్డు ఒకటి, ఆ నిర్మాతే నిర్మించిన మునుపటి సినిమాలలోవి కొన్ని మొత్తం ఆరు (ముందు నాలుగు) యెంచి పంపుతున్నాను. శాస్త్రీయగీతం బేసిక్ రికార్డు నాకు నచ్చినవే పంపుతున్నా హిందీవి, తక్కిన తెలుగువి యిటు నాకు నచ్చినవీ అటు ప్రజాదరణ పొందినవీ యెన్నటానికి ప్రయత్నిస్తున్నాను. విజేతల వుత్తరాలబట్టి వారికి నా యెన్నిక నచ్చినదనే నమ్మకం కలుగుతున్నది.

గెలుపొందిన వారి పత్రాలు కొన్ని, ఈ పోటీపై వచ్చిన లేఖలు కొన్ని నేను చూశాను. పాటలపై విమర్శనాత్మకమైన దృష్టి ప్రేక్షకులలో పెంపొందినందుకు చాలసంతోషిస్తున్నాను. అయిదేళ్ళ క్రిందట పాటలపై యింతటి నిశితమైన దృక్పథం వుండేది కాదు.

కాగా ఈ పోటీలగురించి వ్రాస్తూ అనంతపురంనుంచి శెట్టిపల్లి కృష్ణమూర్తిగారు యిలా అడిగారు. "ప్రజల

వి.ఎ.కె. రంగారావు

దృష్టిలో బాగావున్న పాటలపేర్లూ, నచ్చని పాటలపేర్లూ యెందుకు యివ్వాలి? అదీ నచ్చిన వాటికి కారణాలనుగుతూ నచ్చని వాటికి యెందుకు వద్దన్నారు" ఈ పోటీ నిర్వహించటంలో ముఖ్యోద్దేశం విద్యావంతులైన ప్రేక్షకుల అభిప్రాయం నిర్మాతలకు తెలిపి, పాటల స్థాయి పెరగటానికి దోహదం చేయటం. కేవలం రికార్డుల అమ్మకం పైనే ఆధారపడితే తెలిసేది ఆంప్లిఫైయర్లవారి అభిప్రాయాలూ, ఆ పరిస్థితుల్లో రికార్డులు కొనేవారి అభిరుచులూ. దీనివలన నిర్మాత చాలా సంకుచితమైన అంచనా వేయవచ్చు ప్రజలకేది నచ్చుతుందో అన్న విషయంపై.

పోగా యీ రికార్డులను యిచ్చేది నిర్మాతలు. వారి చిత్రాలకు హాని కలిగించే విషయాలు ఈ పోటీ ద్వారా బయటపడకూడదు. అందుకనే ఒకో చిత్రానికి యెందుకు ఓట్లు వేశారో, యే పాట బాగులేదన్నారో తెలపక పోవటం. నేను ఈ సందర్భంలో గుర్తించిన మరొక శుభసూచన. ఒక చిత్రంలోనే నాలుగైదు పాటలు బాగున్నాయని వ్రాస్తూనా, బాగాలేదని మాత్రం చాలమట్టుకు ఒక పాటనే యెత్తిచూపుతున్నారు. అటువంటి లేఖలు నిర్మాతల మనసు మార్చగలిగితే ఈ పోటీ లక్ష్యాలలో ఒకటి సిద్ధించినట్లే.

• • •

పదాలలో, వరసల్లో, సంగతుల్లో, వాద్యగోష్టిలో అంతా తెలుగుదనమే వినిపించిన "బంగారు పంజరం" సంగీతం ఆంధ్ర శ్రోతల చెవికెక్కలేదు. ఇంకా సినిమాల్లో మంచిపాటలు రావేమి అంటే నిర్మాతల చెవికి ఆ మాట లెందుకెక్కాలి? పెక్కు దృశ్యాలు విపరీతంగావున్న సినిమాలు మాకొద్దు అని వుత్తరాలు వ్రాసేవారు నలుగురు. అటువంటివి చూసేది నలభైమంది. ఇలానే సంగీతం గురించి యివి కాపీ అవి కాపీ అనే వాళ్ళిద్దరు. వాటినే బ్రహ్మాండమైన పాటలనుకొని వినేవారు అసంఖ్యాకులు.

ఇటీవల విడుదలైన "భలే అబ్బాయిలు" "భలే మాష్టారు" చిత్రాల సంగీతం అనుకరణ సంగీతం అని కొందరనినా రికార్డుల అమ్మకాన్ని బట్టి తేలే విషయం అవి చాలామందికి నచ్చినవనే. ఇక నిర్మాతలూ సంగీత దర్శకులూ అనేమాట వేలకు వేలు పోసి చిత్రీకరణ హక్కులు కొన్నాక వరసలమీద మాత్రం మాకు హక్కు లేదా అని. ఇక మిగిలింది ఒకే ఒక విషయం కొన్న చిత్రంలో వరసలు కాక మరో చిత్రంలో వరసలు కాపీ చేయవచ్చా. అది. నాదరస కొన్నప్పుడు యెవరి వ్యక్తిత్వమైతేనేం పేరు భేషుగ్గా కొట్టాలని నిర్మాతల నిశ్శృంఖలాలలో చిక్కిన సంగీత దర్శకుల విలాపం.



పరువానికి పగ్గాలేసి, వాళ్ళకు బంధాలేసి. నృత్యంతో పైకెగిసింది.
విజయలలిత (టక్కరి .. చుక్క)

ఏమైతేనేం సామెతగా: సంగీతానికి కాపీరైటు భారతదేశంలో లేనంత కాలం ఈ చర్చ కేవలం చర్చగానే మిగలడంలో ఆశ్చర్యంలేదు. ...

తరానికీ తరానికీ మధ్య వుండే తారతమ్యం ఒక అగాధం వంటిది. తన పిల్లల మేలు కోరే తల్లి భావాలకూ, తమ మేలు కోరుకొనే పిల్లల భావాలకు

తేడా హస్తిమశకాంతరం. ఈ విభిన్న దృక్పథాలు కలిసే వేళ. చోటు లేనే లేవా ?

ఈ ప్రశ్నకు జవాబు కోసం శ్రీ ప్రొడక్షన్స్ "ఆస్తులు అంతస్తులు" చూడాలి. కథ తమిళ నిర్మాత-దర్శకుడు అయిన కె. ఎస్. గోపాలకృష్ణన్. సంభాషణలు ముళ్ళపూడి వెంకటరమణ. దర్శకుడు వి. రామచంద్రరావు. బి. ఏ. ఆనర్స్.

వాణిశ్రీ, కృష్ణ. సిద్ధకీ నటన తూకా చేతనవును అని ఆంధ్రదేశం అంగీకరించినది "మరపురానికథ" చూచిన తర్వాతనే. అదే నిర్మాతలకు అంటే సుందర్లాల్ నహతా - డూండీ, అదే దర్శకుడు నిర్మించిన చిత్రం గనుక, నటన విషయంలో అంటి శ్రమా తీసుకొని వుంటారని ఊహించడం సమంజసమే. గనుక ఈ చిత్రం మా ఆంధ్ర ప్రేక్షకులను అలరిస్తుందని వూహించటంలో పొరపాటు వుండకూడదు. పద్మనాభం వినోదాలతో కలిసిన మరొక జంట. లక్షణ సమస్యాత్మకమైన వేషంలో ఎస్. వరలక్ష్మి మరొక ప్రత్యేక ఆకర్షణ అని చూచినవాళ్ళు చెప్పుతుంటున్న బహిరంగ రహస్యం.

• • •

ఆడవే.... ఆడవే....
ఆడవే జలకమ్ములాడవే
కలహంసలాగ.... జలకన్యలాగ....
॥ఆడవే॥

ఆదికవి నన్నయ్య అవతరించిన వేళ
తెలుగు భారతి అందియలు పలికె
యావేళ
ఆంధ్ర సంస్కృతికి తీయని సిరివరాలై
జీవకళ లొలుకు గోదావరి తరంగాల
॥ఆడవే॥

నాగార్జునుని బోధనలు ఫలించిన చోట
బౌద్ధమత వృక్షమ్ము పల్లవించిన చోట
బుద్ధం శరణం గచ్ఛామి. ధర్మం
శరణం గచ్ఛామి, సంఘం శరణం
గచ్ఛామి ...

కృష్ణవేణీ తరంగిణీ జాలి గుండె నే
సాగరమ్మై రూపు సవరించుకొను నీట
॥ఆడవే॥

కత్తులును గంటములు కదను తొక్కిన
యచట

అంగళ్ళ రతనాలు అమ్మినారట యిచట
నాటి రాయల పేరు నేటికిని తలపోయు
తుంగభద్రా నదీ తోయమాలికలందు
॥ఆడ॥

పై పాట శ్రీ రాజ్‌ఆర్ట్సువారి "విచిత్ర కుటుంబం" లోనిది. రచన డా॥ సి. నారాయణరెడ్డి, సంగీతం టి. వి. రాజు దీని చిత్రీకరణకు యాభై వేలు ఖర్చయి వుంటుందని నిర్మాత వి. కె. పి. సుంకరవల్లి తెలియజేశారు.

• • •

శ్రీ విజయభట్ వర్గానికి ఎన్. ఎన్. భట్ నిర్మిస్తున్న చిత్రం "ఖిలేరంగడు." "తోడు - నీడ"లో నిశ్చయమైన భానుమతినే మాతృ యవ్వని



"రాజసింహ" చిత్రంలో మీనా కుమారి

జముననూ ఎన్. టి. రామారావుతో జంట కలిపి, "సుఖదుఃఖాలు"లో నాయకుడినే ప్రతి నాయకుడిగా చేసి విశిష్టమైన చిత్రాలందిచ్చిన యీ నిర్మాత :"భలే రంగడి"గా నాగేశ్వర రావును చూపబోతున్నారు. వాణిశ్రీ,

విజయలలితలలో యెవరు భలే రంగమ్మో చిత్రం చూస్తేనేకాని తెలియదు.

దర్శకుడు టి. రామారావు మాతృకలేని మొదటి చిత్రమిది. పర భాషా చిత్రాలెన్ని తెలుగులో పునర్నిర్మించినా, అవి యెంత విజయం సాధించినా స్వంత చిత్రాలంత కీర్తి ప్రతిష్టలను గడించవు. కాగా వాటిలో లోపాలుంటే మనవారివీ, గుణాలుంటే పరవారివీ విమర్శించడం తథ్యం.

ఈ విషయం తెలిసిన టి. రామారావుతో చిత్ర కథనూ (స్క్రీన్‌ప్లే) తక్కిన హంగులన్నీ సమర్థవంతంగా సమకూర్చుకొన్నాడని వార్త. సంగీతం కె. వి. మహాదేవన్. సంభాషణలు ముళ్ళపూడి వెంకటరమణ గొల్లపూడి మారుతీరావు గల్లపూడి. పాటలు దాశరథి, ఆత్రేయ, దేవులపల్లి, డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు.

• • •

దర్శకుడు కె. ప్రత్యగాత్మ నిర్మాత ఎ. వి. సుబ్బారావు నిర్మించిన మును పటి చిత్రాలు ముందు తరాలవారూ ఆసక్తితో చూడగలరు. "భార్యా భర్తలు" కృష్ణకుమారి నటజీవితంలో మొదటి మైలురాయి కాకపోయినా, ముఖ్యమైనది. కథా కథనమూ విశిష్టమైనవీ, నాయకుని పాత్ర చిత్రణా, ఆనాటికి అపురూపము. "కుల గోత్రాలు" సాధారణమైన యితి వృత్తం గలదైనా కళాదృష్ట్యా అసా ధారణమైనది. "పునర్జన్మ" తక్కిన వాటంత ప్రజాభిమానానికి నోచుకోక పోయినా యేన్నోవిధాల మెచ్చుకో దగిన చిత్రం. అలాగే "మనుషులు మమతలు" కూడా: దుర్మార్గుల దౌర్జన్యాలు కాకుండే మంచివారి సదుద్దేశాలే పతి నాయకుని బదులుగా నిలచి కథను నడిపిస్తాయి.

ఈ చిత్రాలు అన్నీ అందరికీ నచ్చి వుండకపోవచ్చు. అది వేరే విషయం. కాని అన్నిటిలోవున్న ఒక లక్ష్యశుద్ధి దీనికి తోడయిన సున్నితమైన హాస్యం, చక్కని సంగీతం చెప్పుకోదగ్గవి.

"ఆదర్శకుటుంబం" నేర్పే నీతి యిది: మనసులు వేరై కలసివుండే కంటే, దూరంగా వుండి మనసులు కలసి వుండటం మేలు. నిజంగా యీ నాటి సమాజానికి నేర్పవలసిన నీతి అది. దీంట్లో కీలకమైన పాత్ర నాగేశ్వరరావుది. నిష్ణాతులైన వీరందరూ తెరపై యీ కొత్త సూత్రాన్ని వాస్తవికతకు దగ్గరగానే రూపొందించి వుండటం ముదావహం.

• • •

చలనచిత్ర జీవిత రజతోత్సవ సందర్భంలో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుతో ఒక రేడియో యింటర్వ్యూ యీ మధ్యనే మద్రాసులో రికార్డు చేశారు. సిలాన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వారి వ్యాపార విభాగం ద్వారా ప్రసారమయే యీ

తద్దినం అవుతుందని మయసభ రంగం మొదలు పెట్టాడు ఆఫీసు ప్రాంగణంలో. మూడ్ లోవ? "మశ్యాసనుని దుర్యోధనుణ్ణి నేనే నిలువునా ... బలచెదగాక" అంటూ ఎదురుగావున్న టైపిస్టమ్మాయి చీర ఊడదెంకటం మొదలుపెట్టి, చివరకు అప్పుడే లోనికి ప్రవేశించిన మేనేజరు నెత్తినోరూ బాదుకుంటున్నా వినిపించుకోకుండా ఆయన పంచె చక్కగా ఊడదెంకాడు. ఆ వెంటనే ఉద్యోగం కూడా ఊడదెరక బడింది.

ఏ తప్పూ చేయని తనను, తన నటనా వేశాన్ని లోకం గుర్తించనందుకు చింతించాడు. ఇంట్లోనుంచి తన్ని తరిమేసేనప్పుడుకూడా మహానటుడనుకుంటానన్న ధైర్యం సడలని బుచ్చిబాబు - గొప్పనటిగా పేరున్న గీతాదేవి ఇంట్లో అంట్లుతోమే నౌకరీగా చేరి, అక్కడ పొరపాటున నటిస్తే ఆ కాస్త ఉద్యోగం కూడా ఊడుతుందేమోనని అనుకొన్న బుచ్చిబాబే- మహానటుడయేందుకు పట్టుపీడని నూటికి నూరు పైసల బుచ్చిబాబు.

"వెన్నెట్లో కూర్చుందామా?" అని కథానాయికి అడిగితే "అమ్మో! నాకు జలుబు చేస్తుంది. మల్లెపూలవాసనంటే తలనొప్పి. ప్రక్కన అమ్మాయి కూర్చుంటే ఉక్కపెడ్తది" అనిన మన పిచ్చివాడే అసలు సిసలైన నాటకాల రాయుడు బుచ్చిబాబు.

అంతేకాదు- "చెల్లీ! నువ్వు అత్తవారింటి కెళ్ళిపోతే అర్ధరాత్రి వరకు తిరిగి వచ్చిన నాకు భోజనం పెట్టేదెవరు? నిద్రరాకపోతే జోల పాడేదెవరు?" గాద్గదిక స్వరంతో మనసులో బాధను వెల్లడించి, "అత్తవారింట్లో నువ్వు సుఖంగా వుంటే అంతే చాలు" తనకోసం రేయింబవళ్లు కాచుకూర్చునే చెల్లెల్ని ఆప్యాయ



ఆనాటి ఊర్మిళ కృష్ణా" మంచి ఈనాటిదాకా గళాన యెలకోయిళ్ళను నిలుపుకొన్న శాంతకుమారి ఎస్. ఎ. టి. రామకృష్ణా కంపెన్సు వారి "తల్లా-పెళ్ళామా" చిత్రానికి మొదటి పాట పాడారు.



ఏకాంతంలో చక్కని చుక్కలున్నా
ఏమోనని చూస్తోంది శీలా
ఆకాశంలోకి తేజస్వినిలా

తతో ఆదరించ గలిగిన నిర్మల మన స్కుడు బుచ్చిబాబు - త్వరలో మన ముందుకు రానున్న నాటకాల రాయుడు.

విభిన్న మనస్తత్వాలతో నవరస భరిత హాస్యంతో మిళితమైన బుచ్చిబాబు పాత్రను ధరిస్తున్నది ఆంధ్ర నాటకరంగంలో మేటి నటుడు నాగభూషణం ఎంతో చమత్కారంగా నటిస్తున్న ఈ "నాటకాల రాయుడు" చిత్రం హరిహర ఫిలిమ్స్ వారిది.

"చిన్నదా వస్తే కాదా
అన్నెమూపున్నెమూ ఎరుగనోడా"
అని పి. సుశీల, యస్. పి. బాల సుబ్రహ్మణ్యం పాడగా రికార్డు చేయబడిన పాటను ప్రకృతి సౌందర్యానికి ఆలవాలమైన మైలేడీస్ గార్డెన్స్ రమణీయ ప్రదేశాలతో (నాగభూషణం కాంచనలతో) చిత్రీకరించారు.

ఈ చిత్రంలో మరో క్రొత్త వింతగా కనుపించి, ప్రేక్షకులను ఆహ్లాదపరిచేది "40 కి 70 కి తేడా ఎంత ?- మూడు పదుల ముప్పయ్యే అంటారు" ఘంటసాల, సుశీల, పి. బి. శ్రీనివాస్‌లు పాడిన సంక్రాంతి విరహ జాలీ, నాగభూషణం. పద్మనాభం. కాంచనలు 40 నుంచి 70 వరకు ప్రత్యేక రూపాలతో తేడాను కన్పరుస్తూ నడుపుతున్నవి. నేటి సామాజిక విలువలను బోధపరుస్తూ ఇది చిత్రంలో ఒక హైలేట్!

పూర్ణాపిక్చర్స్‌ద్వారా విడుదల.

...

ఆంధ్రదేశాని కెంతో మోసగాళ్ళొచ్చారు. త్వరలో "అందరికీ మొనగాడు" వస్తున్నాడు "మధుపిక్చర్స్" నుండి, దర్శకుడు వి. రామచంద్రరావు తయారీ తివి. • • •

సామాజికాభ్యుదయాన్ని దృష్టిలో పెట్టుకుని చక్కని యితివృత్తాలతో సాంఘికాలు నిర్మిస్తున్న రామకృష్ణ ఎన్.ఏ.టి. కంబైన్ వారి రామరావు చిత్రానికి "తల్లా - పెళ్ళామా ?" అని నామకరణం చేసి, మధుర గాయని శాంతకుమారిచే టి. వి. రాజు సంగీత సారధ్యంలో ఈమధ్యనే ఒక పాట రికార్డు చేయించారు.